Published from Ananthapuramu PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




దశల వారీగా టిడ్కో ఇళ్లను అందిస్తాం

అనంతపురము ANANTHAPURAMU

సంపుటి:03 | సంచిక:26 | గురువారం | సెప్టెంబరు 18, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.03 | Issue No.26 | Thursday | 18 September 2025 | Editor: K.Purushothamakumar | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

## విశాఖలో 'స్వస్త్ నారీ' కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు

**◆మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది◆రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా◆ప్రజారోగ్యంపై రాష్ట్రం చేస్తున్న వ్యయం రూ.20 వేల కోట్లు ◆విశాఖలో స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**




ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:

ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టిన రోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్ధవంత మైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు.

☞2వ పేజీలో



# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**◆సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు◆తొలి ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందించిన టీటీడీ ◆బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సీఎంకు వివరించిన టీటీడీ బృందం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ముఖ్య మంత్రి చంద్రబాబును తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లాంఛనంగా ఆహ్వానించింది. త్వరలో ప్రారంభం కానున్న ఈ ఉత్స వాల తొలి ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేశారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వం లోని బృందం బుధవారం నాడు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిసింది.

☞2వ పేజీలో

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం

◆అమృత్-2.0 పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాం
◆ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన నీటిని ఇస్తాం



◆ఖజానా ఖాళీ అయినా గౌరవ సీఎం అపార అనుభవంతో అభివృద్ధి వైపు పరుగులు◆ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో పనులు చేపడుతున్నాం ◆గౌరవ ముఖ్యమంత్రి స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు◆- పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ సాకారంలో ప్రజలు భాగస్వామ్యంకావాలి◆ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ

ప్రజాభూమిప్రతినిధి,ఎన్‌టీఆర్ జిల్లా

ఆంధ్రప్రదేశ్‌ను డంపింగ్ యార్డు రహితంగా మార్చేందుకు వినూత్న విధానాలను అనుసరిస్తున్నామని.. పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ సాకారంలో ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పి.నారాయణ పిలుపునిచ్చారు.

☞2వ పేజీలో



# నెల్లూరులో ఘోర ప్రమాదం.. ఏడుగురు మృతి

ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు :

నెల్లూరులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నెల్లూరు జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఓ టిప్పర్ లారీ అదుపుతప్పి కారును ఢీకొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఓ చిన్నారి కూడా మృత్యువాత పడటం అందరినీ కలచివేస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

☞2వ పేజీలో




# ఏపీలో ఉన్నది బాధ్యతాయుతమైన ప్రభుత్వం

**◆పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం ◆వచ్చే నెలలోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ◆2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం ◆సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు◆సీఐఐ నివేదికను విడుదల చేసిన సీఎం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్**

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:

పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ఎవరూ పోటీ పడలేరని సీఎం అన్నారు. విశాఖలో సీఐఐ-గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ కు కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరు లు అందుబాటులో ఉన్నాయని సీఎం అన్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందని అన్నారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారని .. దేశానికి ఆయన పెద్ద ఆస్తి అని సీఎం వ్యాఖ్యానించారు.

ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉందని అన్నారు. 2028 నాటికే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ కూడా 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటంతో పాటు ..రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆలోచనలను ప్రోత్సహిస్తామని అన్నారు. విభజన తర్వాత వారసత్వంగా వచ్చిన ఇబ్బందులను అధిగమించామని అన్నారు. 2019-24 మధ్య రాజకీయ పరిస్థితులు, పాలనా కారణాల వల్ల ఏపీ చాలా అవకాశాలను కోల్పోయిందని సీఎం వ్యాఖ్యా నించారు.

☞2వ పేజీలో

# ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలు ఇవే!: లండన్ లో నారా లోకేశ్

◆గడిచిన 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు◆చంద్రబాబు వల్లే ఇది సాధ్యమైందని వెల్లడి క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో రాష్ట్ర రూపురేఖల మార్పు ఖాయం◆ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశాలు◆పరిశ్రమల ఏర్పాటుకు అవరోధంగా ఉన్న నిబంధనల సరళీకరణ◆విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు-2025

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార నిర్వహణ వేగాన్ని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తున్నామని, దీనికి నిదర్శనంగానే గడిచిన 15 నెలల్లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు సాధించగలిగామని రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'భాగస్వామ్య సదస్సు - 2025'కు ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు లండన్‌లో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ - యూకే బిజినెస్ ఫోరం' రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది, మాకు సుస్థిరమైన, నిరూపితమైన నాయకత్వం ఉంది.

☞2వ పేజీలో



# నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

## - హైదరాబాద్ విమోచనంపై నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ:హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు.మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు.

☞2వ పేజీలో

# విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల మూసివేతకు ప్రయత్నాలు




**◆ప్రజా ప్రతినిధులు ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండానే...◆రైతన్నల నడ్డి విరిచే ప్రయత్నమే◆విద్యుత్ అధికారుల నిర్ణయంతో కూటమి ప్రభుత్వానికి షాక్**

**కృష్ణాజిల్లా (ప్రజా భూమి ప్రతినిధి)**

మచిలీపట్నం కృష్ణా సర్కిల్ పరిధిలో విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాలుమూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నారు. కమిటీ ఇచ్చిన నివేదికను ఆమోదించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తు న్నారు. వినియోగదారుల సౌకర్యార్థం గతంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాలను పొదుపు పేరుతో ఎత్తేయాలని ప్రతిపాదిస్తు న్నా రు. దీని వలన వినియోగదారులకు మరియు రైతన్నలకు తీవ్ర ఇబ్బందులు కలిగే విధంగా అర్థం లేని కమిటీ ఇష్టానుసారంగా విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల మూసివేతకు డిజిటల్ యుగంలో ఈ కార్యాలయాల అవసరం లేదని కొందరు బహి రంగంగానే వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. పెరిగిన వినియోగదారుల అవసరా లకు అనుగుణంగా కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేయకపోగా.. ఉన్నవాటిని తొలగించాలని ప్రతిపాదించడం అన్యాయమని పలువురు వాపోతున్నారు. ఇలా దగ్గర్లో వినియోగదారులకు అందు బాటులో ఉన్నటువంటి ఒక కార్యాలన్నీ తీసివేసి ఎక్కడో 50 కిలోమీ టర్ల దూరంలో ఉన్నటువంటి మరొక ఆఫీసులకు ఈ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను మార్చాలని విద్యుత్ శాఖ ఏపీ సిపిడిసిఎల్ లోని కొందరు ఉన్నతాధికారులు ప్రజల కు అనవసరపు ఇబ్బందులను తీసుకుని వస్తూ ఈ కూటమి ప్రభుత్వంకు చెడ్డ పేరు తెచ్చే విధంగా. ఈ ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని కొందరు రైతులు మరియు వినియోగదారులు బాహాటంగా నే మాట్లాడుకుంటున్నారు. అంతే కాకుండా కనీసం ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, రైతులు మరియు వినియోగదారులు అభిప్రాయ సేకరణ కూడా లేకుండా సొంత పెత్తనాల తో గత 30 సంవత్సరాల పై బడిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల ను ఈ కృష్ణా జిల్లాలో మూసి వేస్తే ఎలా. అధికారులు ప్రతిపాదనలు ఒక నియంతత్వం గా....

☞2వ పేజీలో



ప్రజాభూమి
గురువారం ,సెప్టెంబరు 18, 2025


# సంపాదకీయం

## కూటమి ప్రభుత్వంలో ఫైర్ బ్రాండ్ల కొరత!?



కూటమి ప్రభుత్వం పదిహేను నెలల పాలన పూర్తి అయింది. ప్రభుత్వం గురించి చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో అనేక వేదికల మీద చెబుతూనే ఉన్నారు. అయితే ఆయనతో పాటుగా గట్టిగా ప్రచారం చేయాల్సిన తీరులో మంత్రులు చేయడం లేదని అసంతృప్తి అయితే ఉంది. దానికి తోడు వైసీపీ చేస్తున్న ప్రచారం కానీ విమర్శలు కానీ తిప్పికొట్టే విధంగా లేదని ఒక భావన అయితే ప్రభుత్వ పెద్దలలో ఉందట. మాటకు మాట కాదు, ఒక ఫైర్ లా అవతల వారి మీద కౌంటర్లు వేస్తే ఆ కిక్కే వేరబ్బా అన్నట్లుగా ఉండాల్సి ఉంది కానీ అదే కూటమిలో తగ్గింది అని అంటున్నారు.కూటమి ప్రభుత్వంలో ఫైర్ బ్రాండ్లు అంటూ ఎవరూ పెద్దగా కనిపించడం లేదు. ఇష్యూల మీద మాట్లాడే వారు ఉన్నారు. అలాగే విపక్షాలు విమర్శలు చేస్తే కొంతవరకూ ధీటుగా బదులిచ్చే వారూ ఉన్నారు. కానీ జనాల్లోకి బలంగా తాము చెప్పేది నాటుకునేలా చేసే నిప్పు రవ్వలు కావాలని అంటున్నారు. ఇక కూటమి 2024 ఎన్నికల్లో కొత్త ముఖాలకు ఎక్కువగా చాన్స్ ఇవ్వాలని భావించి వారినే తీసుకుంది. దానితో సీనియర్లకు చోటు దక్కలేదు. అయితే ఇపుడు ఆ లోటు ఏమిటో తెలుస్తోంది అని అంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన చింతకాయల అయ్యన్నపాత్రుడు సీనియర్ నేత, ఎన్టీఆర్ చంద్రబాబుల వద్ద ఆయన అనేక దఫాలుగా మంత్రిగా పనిచేశారు. దాదాపుగా కీలకమైన శాఖలు అన్నీ చూసేశారు. 2024లో తాను చివరి సారిగా పోటీ చేస్తున్నట్లుగా ఆయన ప్రకటించారు. ఈ టెర్మ్ లో మంత్రిగా ఉంటూ తన వారసుడిని తయారు చేయాలని కూడా అనుకున్నారు.



కానీ ఆయనకు స్పీకర్ పదవి దక్కింది. దాంతో ఆయన తన నోరు కట్టేసారు అని మొదట్లో బాధపడేవారు. అయితే ఇటీవల ఆయనలో మార్పు వచ్చింది. ఇపుడు వివిధ వేదికల మీద గట్టిగానే మాట్లాడుతున్నారు. స్పీకర్ గా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూనే జగన్ ని వైసీపీని గట్టిగా విమర్శిస్తున్నారు. ఆయన చేస్తున్న విమర్శలు జనాల్లో కూడా చర్చగా మారుతున్నాయి. సోషల్ మీడియాలో సైతం వైరల్ అవుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆయన ఒక్కసారిగా గొంతు పెంచడానికి కారణం ఏమిటి అన్న చర్చ అయితే వస్తోంది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు అయిన అయ్యన్నకు మంత్రి పదవి ఖాయమని అంటున్నారు. మంత్రివర్గంలో మార్పు చేర్పులు కచ్చితంగా ఉంటాయని అవి ఎపుడు అన్నది తెలియకపోయినా జరిగితే మాత్రం అయ్యన్నకు మంత్రి పదవి ఖాయమని చర్చ అయితే బలంగా ఉంది. అయ్యన్న లాంటి వారు కొందరు ఉంటే బాగా కాసుకుంటారు అన్నది కూడా ప్రభుత్వ పెద్దలలో ఉంది అని అంటున్నారు. జనాలలో చర్చ రావడానికి అయినా ప్రభుత్వం చేసేది ఏమిటో తెలియాలి అనుకున్నా సీనియర్లను ఫైర్ బ్రాండ్లను తీసుకోవడమే బెటర్ అని అంటున్నారు. అయ్యన్న లాంటి వారు చేసే కామెంట్స్ చాలా కఠినంగా ఉంటాయి. కొన్ని సార్లు ప్రత్యర్థులు సైతం నొచ్చుకునేలా కటువుగా ఉంటాయి. అయితే అలాంటివి ఈ నేపథ్యంలో అవసరం అన్న భావన ఉందట. ఎందుకంటే ప్రభుత్వం చేసేది చెప్పుకోవడం ఒక ఎత్తు అయితే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అంటున్నారు. అలా చేయకపోతే జనాలు వాటినే నమ్మే ప్రమాదం ఉందని అంటున్నారు. మొత్తానికి చూస్తే అయ్యన్న లాంటి వారు ఉండాలి అని పార్టీలో కార్యకర్తల స్థాయి నుంచే ఒక రకమైన భావనగా ముందుకు వస్తోందట. అధినాయకత్వం కూడా దీని మీద సీరియస్ గా ఆలోచిస్తోంది అని అంటున్నారు. దాంతో అయ్యన్న రాజకీయ పదవీ విరమణ అన్నది మంత్రి పదవితోనే తప్ప స్పీకర్ గా కానే కాదు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

మొదటిపేజీ తరువాయి

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాల్టి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు ఈ కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్‌టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందని తెలిపారు. దీనిపై మాట్లాడుతూ.. "ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగో లేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటి కాలంలో వైద్య ఖర్చుల కంటే ఆస్పత్రి ఖర్చులే ఎక్కువయ్యాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజు నుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసంగా పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్‌తో ఆరోగ్య పద్దతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్ జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి". అని సీఎం అన్నారు.

మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

మహిళలకు ఓ వైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచి తంగా అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్ర యాణం కల్పించాం. డ్వాక్రా , మెప్మా సంఘాలతో మహి ళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ. 20 వేల కోట్ల పైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టని వారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షమంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇవ్వగా...ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ వాసులది మంచి మనసు. హుద్ హుద్ విపత్తు సమయంలో వారు చూపిన చొరవ , సేవను నేను మర్చిపో లేను. విశా ఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. విశాఖకు త్వరలో గూగుల్ వస్తోంది. భవిష్యత్ లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖ తయారుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

ఈ బృందంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యురాలు జానకీదేవి ఉన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం వేద పండితులు సీఎంకు వేదాశీర్వచనాలు పలికారు.ఈ భేటీ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సీఎంకు వివరించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న చర్యలు, కల్పిస్తున్న సదుపాయాలతో పాటు, ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలోని కీలక నిర్ణయాలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24న ప్రారంభమై అక్టోబర్ 2 వరకు వైభవంగా జరగనున్నాయి.

## పేరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

ఈ దుర్ఘటనపై ఆయన బుధవారం ఓ ప్రకటన ద్వారా స్పందించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు తనకు వివరించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక, కంకర రవాణా చేసే వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు."ఇసుక, కంకర తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో, రాంగ్ రూట్లలో వెళుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన సూచించారు.

## ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలు ఇవే

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు గారి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఆయన అనుభవం ఇప్పుడు నవ్యాంధ్రకు దిక్సూచిగా మారింది" అని తెలిపారు. రెండో అంశం వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యత ఇవ్వడమని, దీనికి ఉదాహరణగా ఆర్సెలర్ మిట్టల్ సంస్థ విషయాన్ని ప్రస్తావించారు. "భారత్‌లోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలర్ మిట్టల్ సంస్థ, తమకు ఎదురైన మూడు సమస్యలను మా దృష్టికి తీసుకురాగా, కేవలం 12 గంటల్లోనే వాటిని పరిష్కరించాం. అందుకే వారు నవంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు" అని వివరించారు. మూడో అంశం, తమ ప్రభుత్వంలో యువ నాయకత్వం ఎక్కువగా ఉండటమని, మంత్రుల్లో 17 మంది కొత్తవారేనని, స్టార్టప్ ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు.రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశంలో మరే రాష్ట్రం ఇంత సాహసోపేతమైన హామీ ఇవ్వలేదని లోకేశ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే కీలక ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "దక్షిణ ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రానుంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖలో డేటా సిటీ ఏర్పాటుతో రాష్ట్ర రూపురేఖలే మారి పోతాయి. ముంబై కంటే రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖకు రాను న్నాయి" అని తెలిపారు. ఐటీ విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకున్నట్టే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నా మన్నారు. దీనికోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఏఐని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తయారుచేయడానికి అక్టోబర్‌లో 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.టెక్ మహీంద్రా యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలకు చెందిన 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల మూసివేతకు ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి

మచిలీపట్నం ఎస్ఈ కార్యాలయం, పరిధి లో ఉన్నటువంటి పెడన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ పరిధిలో ఉన్న కృతివెన్ను, బంటుమిల్లి మరియు పెడన పరిధిలోని చాలా గ్రామాలను ఇబ్బందులకు గురి చేసేలా షుమారు 70 కిలోమీటర్ల పరిధిలో ఉన్నా మచిలీపట్నం లో కలపాలని ప్రతిపాదనలు చేసినారు మరియు పామర్రు విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల పరిధిలో ఉన్నా మొవ్వ, పమిడిముక్కల మరియు పామర్రు మండలాల ప్రజలకు ఇబ్బందులు కలిగేలా పామర్రులో ఉన్నా విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని షుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్నా మచిలీపట్నం లో కలపాలని భావిస్తున్నారు. దగ్గర్లో ఉన్నటువంటి ఆఫీసులను మూసి వేసి ఎక్కడో దూరంగా మచిలీపట్నం లో ఉన్నటువంటి మరొక ఈఆర్వోలో కలపాలని భావిస్తున్నారు. అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక ప్రజలకు అందుబాటులో కలిగిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయం అవనిగడ్డలో రైతులకు వినియోగదారులకు అందుబాటులో ఉండేది. ఈ కార్యాలయాన్ని కోడూరు మరియు నాగాయలంక నుండి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో కలిగిన చల్లపల్లిలో కలపాలని భావిస్తున్నారు. ఇలా సంబంధం లేని దూర ప్రాంతాల్లో కలిపి దగ్గర్లో ఉన్నటువంటి విద్యుత్ రెవిన్యూ కార్యాలయాలను శాశ్వతంగా మూసివేయుటకు ఏపీ సీపీడీసీఎల్ లోనే కొందరు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అలానే గుడివాడ రూరల్ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని కూడా గుడివాడలో ఉన్నటువంటి టౌన్ విద్యుత్ రెవిన్యూ కార్యాలయంలో కలుపాలని భావిస్తున్నారు. దగ్గరలో అందుబాటులో ఉన్నటువంటి కార్యాలయాలు తీసివేసి సుమారు 60 - 70 కిలోమీటర్ల దూరంలో ఈ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను కలపడం వలన నిత్యం బిల్లులు చెల్లింపు విషయంలో కానీ బిల్లులు సమస్యలు వచ్చిన విషయంలో కానీ మరేవిధమైనటువంటి విద్యుత్ బిల్లుల లావాదేవీలకు సంబంధించినటువంటి విషయాల పైన తెలుసుకోవాల్సి వచ్చినప్పుడు వినియోగదారులు రైతులు పని కట్టుకొని 60 - 70 కిలోమీటర్ల దూరం వెళ్ళవలసిన పరిస్థితి వస్తుంది. కావున ప్రజలు మరియు ఈ కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అయినటువంటి ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేలు అభిప్రాయాలు తీసుకుని విద్యుత్ శాఖ మేనేజ్మెంట్ వారు వినియోగదారులకు మరియు రైతులకు అందుబాటులో ఉండే విధంగా దగ్గరలో ఉన్నటువంటి ఆఫీసులలో కలపాలని అందరికీ అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు లేదా ఎప్పటినుంచో ఉన్నటువంటి ఆఫీసులను తీసివేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని భావిస్తున్నారు. ఈ కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి పైన తెలిపిన నాలుగు విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను వీలైనంత త్వరగా ఎత్తివేయాలని ఏపీ సీపీడీసీఎల్ ఉన్నతాధికారులు ఈ కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చు లాగా వినియోగదారులను మరియు రైతులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసే లాగా వ్యవహరిస్తూ ఉన్నది. కావున వీటి గురించి పునరాలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వినియోగదారులు మరియు రైతన్నలు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో ఉన్నది బాధ్యతాయుతమైన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఏపీలో ఒక రెస్పాన్సిబుల్ ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి అన్నారు. * వచ్చే ఆగస్టుకు భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం* ఏపీలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు. దీని కోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని తెలిపిన సీఎం.. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతిలోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్-అమరావతి-చెన్నైలను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని.. విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని అన్నారు. టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారనున్నాయని వివరించారు.

## డంపింగ్ యార్డు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

మంత్రివ ర్యులు పి.నారాయణ బుధవారం విజయవాడ కేపీ నగర్‌లో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా పార్కు వద్ద రహదారులను శుభ్రంచేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. స్వచ్ఛతా హీ సేవా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు పండగలా జరుగుతాయని.. స్వచ్ఛ ఉత్సవం ఇతివృత్తంతో క్లీన్, గ్రీన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ లక్ష్యాలుగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాలను, పబ్లిక్ ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల క్షేమం, సంక్షేమానికి కృషిచేయడం వంటివి చేయడం జరుగుతుం దన్నారు. ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా తొలి అడుగుగా మునిసి పల్ శాఖ ఆధ్వర్యంలో సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయ బాటిళ్లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, శాఖల కార్యాలయాల్లోనూ ఇదేవిధమైన చర్యలు తీసుకొని.. దశల వారీగా ప్రజలను కూడా ఈ మంచి ప్రయత్నానికి చేరువచేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్ర మాలను వివిధ ఇతివృత్తాలతో నిర్వహించడం జరుగుతోందని.. గౌరవ ముఖ్యమంత్రి సైతం ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను స్వచ్ఛతపై చైతన్యవంతులను చేస్తున్నారన్నారు.

అమృత్-2.0 పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాం:

నిర్లక్ష్యానికి గురైన అమృత్ కార్యక్రమానికి జీవం పోస్తూ త్వరలోనే పనులకు టెండర్లు పిలుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించ నున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని.. అయినా గౌరవ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని.. ఒకవైపు అప్పులు తీరుస్తూనే మరోవైపు ప్రజలకిచ్చిన హామీల మేరకు సూపర్ 6 పథకాలను అమలుచేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసి 85 లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని.. ఈ చెత్తను ఏడాదిలోగా తొలగించాలని గత అక్టోబర్ 2న గౌరవ ముఖ్య మంత్రి సూచించారని.. ఇప్పటివరకు 83 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగించామన్నారు. మరో అయిదు రోజుల్లో మిగిలిన చెత్తనూ తొలగిస్తామన్నారు. ఇందుకు కృషిచేసిన స్వచ్ఛ భారత్ కార్పొరేషన్, మునిసిపల్ శాఖ ఇంజనీర్లు, కమిషనర్లు ఇలా ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జపాన్, సింగపూర్ తదితర దేశాల్లోని రహదారులపై చెత్త మచ్చుకైనా కనిపించదని... ఇదేవిధమైన స్వచ్ఛత దిశగా సమష్టిగా ముందుకు కదలాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, చక్కని రహదారులు, వాన నీరు నిలవని పరిస్థితులు వంటివి పట్టణ ప్రాంతాల ప్రజలుకోరు కుంటారని.. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం వీటికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో కొత్తగా ఆరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మిశ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి బి. అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం, మెప్మా ఎండి తేజ్ భరత్, 1 0వ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ, వీఎంసి అధికారులు పాల్గొన్నారు.

## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

మొదటిపేజీ తరువాయి

"ఈ రోజు, సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది" అని ఆయన గుర్తు చేశారు.హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. "భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు" అని మోదీ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు.1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

## టిడిపి నుండి వైకాపా పార్టీలోకి చేరిక
### పార్టీ కండువాలు కప్పిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల నియోజకవర్గం వేముల ఎస్సీ కాలనీ లోని టీడీపీకి చెందిన 12 కుటుంబాలు బుధవారం వైఎస్సార్సీపీ పార్టీలో చేరారు. వైఎస్సార్సీపీ మండల ఇన్చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిల ఆధ్వర్యంలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వైకాపాపార్టీ కండువాలు వేసి వైఎస్సార్సీపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చాగలేటి ప్రతాప్,అలవలపాటి గంగాధర, గుంటెన్న,రాచూరు రాఘవ, కొండూరు శ్రీనివాసులు,ఉలిమెల్లగంగాధర్, గొందిపల్లె గంగాధర్, గొందిపల్లె కరుణాకర్, చాగలేటి పుల్లయ్య, గొందిపల్లె సుమంత్, కొట్టం శ్రీరాములు, గొందిపల్లె రామాంజులతోపాటు మరికొంతమంది పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెడుతూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి బాగా జరిగిందని, రాబోయే కాలంలో ఇంకా బాగా అభి వృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చలపతి, నాగప్ప, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అంత్యక్రియలు నిర్వహించిన వివేకానంద ఫౌండేషన్ నిర్వాహకులు



**ప్రజాభూమి పోరుమామిళ్ల :**

వృద్ధురాలు మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించిన వివేకానంద ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూకొన్ని రోజుల క్రితమే నా అన్నవాళ్ళు ఎవరూ లేని నర్సమ్మ అవ్వ ఆశ్రమంలో చేరింది. వయసు దాదాపు తొంబై సంవత్సరాలు ఉంటాయి. నంద్యాల జిల్లా కానాల మండలం హైస్కూల్ కొట్టాల గ్రామానికి చెందిన అవ్వకు వృద్ధాప్యం వలన శరీరంలో పట్టు లేక మంచానికే పరిమితం అయింది. ఈ ఉదయం. పలకరిద్దామని వెళ్లి చూడగా దేహం నిర్జీవంగా పడి ఉంది. ఈరోజు వరకే అవ్వతో మాకు బంధం ఉంది అని వెంటనే అంత్య క్రియలకు కావలసిన ఏర్పాట్లు చేసాము. సంస్థ ప్రతినిధులు చెముదూరి వీరా స్వామి, సుంకె వెంకటేశ్వర్లు, చిన్ని సునీల్ కుమార్ గార్లతో కలిసి సంప్రదాయ బద్ధంగా నర్సమ్మ అవ్వకు చివరిసారి వీడ్కోలు నిర్వహించా మన్నారు.

## హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
### - నిరుద్యోగులకు..నిరుద్యోగ భృతి ఎక్కడ?
### - ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



**ప్రజాభూమి,పులివెందుల**

హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫల మైందని,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ అని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికలకు ముందుకూటమి నాయకులు చెప్పిన మాయమా టలు నమ్మి రాష్ట్ర ప్రజల మోసపోయారని, నాయ కులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ప్రజాదర్బార్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నా యని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 15నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరిం పజేశారు.

## రాష్ట్రంలో పేదలకు డిసెంబర్ నుండి జూన్ నాటికి దశల వారీగా టిడ్కో ఇళ్లను అందిస్తాం
### -రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ



**ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి**

రాష్ట్రంలో పేదలకు జూన్ నాటికి పూర్తిస్థాయిలో టిడ్కో ఇళ్ళు అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. స్థానిక పోణంగిలోని టిడ్కో గృహాల సముదాయాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు దశల వారీగా డిసెంబర్ నుండి జూన్ నాటికి టిడ్కో ఇళ్లను అందిస్తామన్నారు. రాష్ట్రంలో 160 ప్రదేశాలలో టిడ్కో గృహాల సముదాయాలను నిర్మిస్తున్నామని, వాటిలో 80 ప్రాంతాలలో పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. మిగిలిన ప్రదేశాలలో కూడా పనులు పూర్తిచేసి లబ్దిదారులకు అందిస్తామన్నారు. 430, 365 చదరపు అడుగుల విస్తీర్ణం గల టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తిచేసి అందిస్తామని, 2026 మార్చి , జూన్ నాటికి మిగిలిన ఇళ్లను పూర్తిచేసి లబ్దిదారులకు అందిస్తామన్నారు. టిడ్కో కాలనీలో రోడ్లు, డ్రైనేజి, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, స్థానిక కార్పొరేటర్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలను పరిశీలించిన పితాని వెంకట్



**పోడూరు ప్రజాభూమి ప్రతినిధి**

ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కోసం వైద్యశిబిరాలు మహిళలకు ఎంతో ఉపయోగ పడుతుంది అని శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు.బుధవారం పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన స్వస్తి నారీ స శక్త్ పరివవార్ అభియాన్ కార్యక్రమం ను పర్యవేక్షించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహిళ లు ఆరోగ్యం పై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.మహిళ లు కు ఇవి ఉపయోగకరం గా ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ శిబిరాలులో పక్షం రోజులు ప్రతి గ్రామం లో నిర్దేశించిన తేదీలు లో రక్తపోటు, మధుమేహం క్యాన్సర్ వ్యాధులు తల్లి బిడ్డ సంరక్షణ కిశోర్ బాలికలు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని,ఈ శిబిరాలు వినియోగించాలి అని తెలిపారు శిబిరం లో పిల్లలు కు వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణి స్త్రీలు కు గైనకాలజిస్ట్ తో పరీక్షలు కిశోర్ బాలికలు కు రక్తహీనత పరీక్షలు కంటి పరీక్షలు, సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు, కుటుంబ నియంత్రణ,పోషక ఆహారం ఆవశ్యకత,కళ్లి పరీక్షలు,తదితర సేవలు ను పరిశీలించి అంగన్వాడి వార్ పోషక ఆహారం ఎగ్జిబిషన్, పీహెచ్ సి పోడూరు సిబ్బంది ఐ ఈ సి మెటీరియల్ ప్రదర్శన ను తిలకించారు ఈ శిబిరాలు లో మహిళలు పూర్తిగా వినియోగించుకోవాలని,ఈ పక్షం రోజులు పోడూరు మండలం లో ఈ శిబిరాలు నిర్వహిస్తారు అని వైద్యాధికారి డా డి సుప్రజ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా వాసవి వైద్య సేవలు అందించారు 227 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ రాజు,జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వాకా ప్రసాద్, సీడీపీఓ,ఎం.ఉమ,మాజీ సర్పంచ్ రుద్రరాజు సుజాత, మండల టీడీపీ అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు,సొసైటి అధ్యక్షులు డి.పురుషోత్తం, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంతు కాశీవిశ్వనాథం,గ్రామ జనసేన అధ్యక్షులు బొక్కా గణపతి, గ్రామ బిజెపి అధ్యక్షులు గుత్తుల వెంకటేశులు తెలుగుదేశం నాయకులు రుద్రరాజు రవి రాజు ,గ్రామ ప్రముఖులు ,ఎంపీటీసి లు పాల్గొన్నారు.

## డెంగ్యూ కలకలం: ఒంటిమిట్ట గ్రామంలో యువ వివాహిత మృతి



**ప్రజా భూమి ఒంటిమిట్ట:**

విష జ్వరాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన ఓ యువ వివాహిత డెంగ్యూ వైరస్ కారణంగా మృతిచెందిన విషాద ఘటన చోటుచేసుకుంది ఒంటిమిట్ట గ్రామానికి చెందిన గోర్ల శివ లీల (వయసు 39) గత కొద్దీ రోజులుగా జ్వరంతో బాధపడుతూ కడప, తిరుపతి వంటి ప్రముఖ ఆసుపత్రుల్లో చికిత్స పొందింది. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం మంగళవారం ఏలూరుకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే తుదిశ్వాస విడిచింది శివ లీల గతంలో వాలంటరీగా సేవలందిస్తూ గ్రామంలో క్రియాశీలంగా పనిచేసింది. భర్త శబరి నాథ్, ఆదరణ లేకపోవడంతో తల్లితో కలిసి జీవిస్తూ, 11 సంవత్సరాల ఒక కుమారుడికి తల్లి గా జీవితం కొనసాగిస్తోంది. ఆమె మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి ఈ ఘటనపై స్థానిక డాక్టర్ భావన రెడ్డి నీ వివరణ కోరగా శివ లీల గుండె సంబంధిత రుగ్మతతో బాధపడుతూ కడపలోని ప్రముఖ హాస్పిటల్ లో వైద్యం చేయించుకునేది అని జ్వరం వచ్చినప్పటికీ ఆమె మృతి డెంగ్యూ జ్వరం కాదని డాక్టర్ తెలిపారు ఏది ఏమైనా మలేరియా డెంగు జ్వరాల బారిన పడుతున్న గ్రామస్తులు ఇటీవలి కాలంలో అధికం అయ్యాయని విష జ్వరాలు భయంకరంగా విజృంభిస్తున్నాయి. అనేక గ్రామాల్లో ప్రజలు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో తీవ్రంగా బాధపడుతున్నారు.ముఖ్యంగా పందుల వల్ల కుంటలు ఏర్పడి చుట్టుపక్కల దోమల బెడద అధికమై. దీనివల్ల చిన్నారులు, వృద్ధులు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు ప్రజల విజ్ఞప్తి: అధికారులు స్పందించాలి ఇప్పటికైనా వైద్యాధికారులు, పంచాయతీ అధికారులు, పోలీసు విభాగం, మునిసిపల్ శాఖలు చురుగ్గా స్పందించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, పందుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. డిఎంహెచ్వో స్థాయి అధికారులు గ్రామాల్లో విస్తృతంగా శుభ్రతా చర్యలు చేపట్టి, మత్స్య నందించే ప్రాంతాల్లో స్ప్రే కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందించి స్థానిక వైద్యాధికారి పంచాయతీ అధికార యంత్రాంగం అప్రమత్తమై సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

## స్వస్థ్ నారి ససక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నిమ్మల



**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**

రాష్ట్ర వ్యాప్తంగా స్వస్థ్ నారి ససక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో భారీ జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల. రామానాయుడు బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యర్రా మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ రాష్ట్ర నాయకులు పెచ్చెట్టి బాబు , గండేటి వెంకటేశ్వరరావు, చిన్నమిల్లి గణపతిరావు , బీజేపీ నాయకులు ఉన్నమట్ల కాపర్థి , అల్లూరి పద్మ వర్మ , కొల్లి ప్రసాద్ . ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
### ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్
### ప్రజాదర్బార్ లో బీటెక్ రవి

**ప్రజాభూమి, పులివెందుల**

ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వామని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. బుధవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం



ఎల్లప్పుడూ కృషి చేస్తా అన్నారు. పులివెందు ల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుంద న్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జెడ్పిటిసి ఎన్నికలలో రైతుల కు ఇచ్చిన హామీ మేరకు కృష్ణా జలాలను ఎర్రబల్లె చెరువుకు తెప్పించడం కూడా జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.

## యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం




**ప్రజాభూమి మార్కాపురం**

మార్కాపురం పట్టణం లోని డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలోని విద్యా ర్థులకు యాంటీ ర్యాగింగ్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో మార్కా పురం సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ యు. నాగరాజు, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి .సుబ్బారావు సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఎం. రాజా మోహన్ రావు, పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్ చట్టాల పైన అవగాహన కల్పించి, విద్యార్థులు ర్యాగింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలు తెలియజేసి, అందరూ సామరస్యంగా కలిసిమెలిసి ముందుకెళ్లాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు
### బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



**ప్రజాభూమి మార్కాపురం**

.రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకల సందర్భరా వృద్ధులకు. ఉచితంగా మందులు పంపిణిచేసిన బీజేపీ.నేతడాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ75వజన్మదినోత్సవాన్నిపురష్కరించుకుని ప్రముఖ ఔషధ6 తయారీ సంస్థ 'లీ ఫార్మా' వారి సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ లో గల రాజేశ్వరి వృద్ధాశ్రమంలో మోదీ జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వృద్ధులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐస్క్రీం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి నాంది



**ప్రజాభూమి మార్కాపురం.**

మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గజ్జలకొండ పరిధిలోని రాయవరం అంగన్వాడి సెంటర్ నందు ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం 17 -9- 25 నుంచి 16 10 25 వరకు జరుగుతుందని ఏఎన్ఎం శివలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే పోషకాహారాలు గర్భిణీలు బాలింతలు అధికంగా తీసుకోవాలని తెలిపారు.. ఈ పోషక మాసంలో గర్భిణీలు బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్త విజయ కుమారి, బాలమణి గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## శామ్యూల్ జార్జి 19 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**ప్రజాభూమి మార్కాపురం**



స్వర్గీయ డాక్టర్ సామ్యూల్ జార్జి 19 వ వర్ధంతి ,జార్జి స్మృతి- 2025 ని పురస్కరించుకొని మార్కాపురం లోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీ లోనీ జార్జి సమాధి వద్ద సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. తీవ్ర అస్వస్థతతో హైదరాబాదులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రిఆదిమూలపు సురేష్ ఎస్ జి ఐ టి చైర్మన్ జ్యోతి బాయ్ జార్జి కి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు తమ టెలిఫోనిక్ సందేశంలో మాట్లాడుతూ అనారోగ్య కారణాన్ని బట్టి వ్యక్తిగతంగా జార్జి స్మృతి లో పాల్గొనలేక పోతున్నానని వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి విద్యను చేరువ చేసిన గొప్ప విద్యా ప్రదాత శామ్యూల్ జార్జి అని,జార్జి ఆశయ సాధనలో వెనక్కి తగ్గ మనీ,జార్జి విద్యాసంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అన్నారు.జార్జి విద్యాసంస్థల పై ఈ ప్రాంత ప్రజలు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజున విద్యార్థులకు ఉపయుక్తమైన జార్జి స్మారక ఉపన్యాసాన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాసం వ్యక్తులు డాక్టర్ కాళహస్తి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. . ఈ సందర్భంగా కళాశాల లోనీ శామ్యూల్ జార్జి కాంస్య విగ్రహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కాళహస్తి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జార్జి స్మారకోపన్యాసం లో వారు మాట్లాడుతూ మిమ్మల్ని మీరు ఏ విధంగా తీర్చిదిద్దు కోవాలను కుంటున్నారో ఆ విధంగానే ఎదుగుతారని, బలహీనులుగా భావిస్తే బలహీనులుగానే మిగులుతారు అని బలవంతులని భావించుకుంటే బలవంతులే అవుతారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు ఈశ్వరరావు, డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ డేనియల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ప్రసన్నకుమార్, వివిధ విభాగాధిపతులు, జార్జి విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్యావరణ పురస్కారం అందుకున్న ఎమ్ ఈ ఓ గుమ్మళ్ళ..ఉపాధ్యా యుడు రాయపూడి...

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**





పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ స్కూల్ నందు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పనిచేస్తున్న రాయపూడి భవాని ప్రసాద్ కు. మండల విద్యాశాఖ అధికారి గుమ్మళ్ళ వీరస్వామి కి పారాచు ట్ వరల్డ్ రికార్డు వారు అంతర్జాతీయ పర్యావరణ పురస్కారం 2025 ఆన్లైన్ ద్వారా పంపించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుట. మట్టి విగ్రహాలు తయారు కు విద్యార్థులను ప్రోత్సహించుట. ప్లాస్టిక్ వంటి అంశాలలో విశేష కృషి చేసినందుకు గాను ఈ అవార్డు ఆ సంస్థ చీఫ్ దాసరి స్వప్న మెయిల్ ద్వారా అందజేశారనీ ఎంఈఓ గుమ్మళ్ళ వీరస్వామి. భవాని ప్రసాద్ రాయపూడి తెలిపారు. ఈ సందర్భంగా భారీ జల నీటి వనరుల శాఖామాత్యులు డాక్టర్ రామానాయుడు. పలు స్వచ్ఛంద సేవా సంస్థలు . పట్టణ ప్రముఖులు అభినందించారు.

## కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ ను క్రమబద్ధీకరించాలి - సిఆర్ టి అసోసియేషన్ డిమాండ్



ప్రజాభూమి, బుట్టాయగూడెం

కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయు (సి ఆ ర్ టి )లను క్రమబద్ధీకరించాలని సిఆర్ టి అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సి ఆర్ టి) అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కలుము వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సి ఆర్ టి)గా గత 13 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని, సిఆర్ టి సర్వీసును ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కోరారు. అదేవిధంగా మెగా డీఎస్సీ 2025 నుండి సిఆర్ టి పోస్టులను మినహాయించాలని అన్నారు. సి ఆర్ టి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సీఆర్ టి ల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ సి ఆర్ టి ల యొక్క సమస్యలను పరిష్కరించేదిగా కృషి చేస్తానని, ప్రభుత్వానికి కూడా తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్టి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంగాల గోపాలకృష్ణ, అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తెల్లం రమేష్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజా వెంకటేశ్వరరావు, తదితర ఉపాధ్యాయులు, హాజరయ్యారు.

## సేవ పక్షోత్సవాల ఏర్పాట్లపై జీలుగుమిల్లిలో వర్క్ షాపు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సేవ పక్షోత్సవాల ఏర్పాట్లు పైన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్ ఇంటి వద్ద వర్క్ షాప్ నిర్వహించారు. ఈనెల 17వ తేదీ నుండి వచ్చేనెల రెండవ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించ బడతాయని బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు చెప్పారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతీ కార్యకర్త ఆయా గ్రామాల్లో నిర్వహించాలని సూచించారు. ఏ కార్యక్రమం నిర్వహించిన సరళ యాప్ లో నివేదించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలోబిజెపి జిల్లా మాజీ కార్యదర్శి చాట్రాత్ ప్రసాద్ మాట్లాడుతూ సేవా వారోత్సవాలు విజయవంతం చేయడం కోసం సమన్వయంతో కృషి చేయాలని అనుకోరారు. ప్రస్తుత జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నిర్మించే కార్యక్రమానికి మండలం నుండి కార్యవర్గ సభ్యులు కూడా పాల్గొంటారని సూచించారు.బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్ బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పి వి సుబ్బారెడ్డి,ఎన్ లక్ష్మణ్ , గుజ్జు ప్రసాద్, జీలుగుమిల్లి సోషల్ మీడియా కన్వీనర్ బి. శివరామకృష్ణ,కే .నెహ్రూ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోటిరెడ్డి,యూ .సూర్య చంద్రం,ర్ .గోపాలరావు, కే .మురళి, దార మధు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని రోగులకు పళ్ళు అందజేశారు.

## విశ్వబ్రాహ్మణ కులస్తులు నిలదొక్కుకునేందుకు ఆర్థిక భరోసా కల్పించాలి

### ఏలూరు నగర విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింహాద్రి బృంగాచార్యులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



కులస్తులు ఆర్థికంగా నిల దొక్కుకునేందుకు ఆర్థిక భరోసా పాలకులు కల్పించాల్సిన అవసరం ఉందని ఏలూరు నగర విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు సింహాద్రి బృంగాచార్యులు , గౌరవాధ్యక్షులు వేముల దుర్గాప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శి మానేపల్లి నాగేశ్వరరావు కోశాధికారి నాగమల్లి దుర్గా సురేష్ లు విజ్ఞప్తి చేశారు. ఏలూరు నగరంలో ఈరోజు విశ్వకర్మ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుని పతకావిష్కరణ ప్రముఖ న్యాయవాది సున్నం బ్రహ్మం ఆవిష్కరించారు. అనంతరం వేద పండితులచే హోమం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు కూర్చున్నారు.. ఈ సందర్భంగా బృంగాచార్యులు, మానేపల్లి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఏలూరు నగరంలో విశ్వకర్మ జయంతి నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా స్వామివారికి నూతన రథాన్ని ఏర్పాటు చేశామని సాయంత్రం నాలుగు గంటలకు విశ్వకర్మ రథోత్సవం ఊరేగింపు వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన వితరణ నిర్వహించారు.

## మహిళల ఆరోగ్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భరోసా

### మాజీ ఏ ఏం సి చైర్మన్ గాంధీ భగవాన్ రాజు

ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు



పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద సెంట్రల్ గవర్న మెంట్ ప్రోగ్రాం ఈ రోజు భారత ప్రధానమంత్ర నరేంద్ర మోడీ గారు మధ్య ప్రదేశ్ లో ధర్ అనే గ్రామం లో స్వస్థ నారి సశక్త పరివర్ అభియాన్ కార్య క్రమం (మహిళలు మాత్రమే)స్టార్ట్ చేశారు ప్రోగ్రాం ఉద్దేశం క్యాన్సర్ పరీక్షలు మరియు ఇతర అన్ని పరీక్షలు చేస్తారు ఈ ప్రోగ్రామ్ 17- 9-2025 నుండి 2-10-2025 వరకు అన్ని గ్రామ పంచాయితి లో జరుగుతుంది%ఎ% బుధవారం మొదటిగా పూలపల్లి లో స్టార్ట్ చేశారు మెడికల్ క్యాంప్ శ్రీ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు రిబ్బన్ కట్ చేసి స్టార్ట్ చేశారు ప్రోగ్రాం డాక్టర్ సత్య సౌజన్య డాక్టర్ నవ్య జీవన్ గారు పరీక్షలు చేస్తారు ఈ కార్య క్రమంలోపంచాయితి సెక్రటర్ పాలా శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వి వి శ్రీహరి రాజు,గుబ్బల ప్రసాద్ చాంద్ రాజు గోనేది రామకృష్ణ మెడికల్ ఆఫీసర్ గుడాల హరిబాబు ఇదా స్రవంతి, ఆదిలక్ష్మి ఆశ వర్కర్ లు అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి...

### విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి...




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మకృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని,పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు, దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశారన్నారు. గ్రామీణ వ్యవస్థలో కుల వృత్తులు ఎంతో కీలకమైనవన్నారు. సంప్రదాయ కళా వైపుణ్యాలను కలిగిన వారికి ప్రయోజనం కలిగించే విధంగా విశ్వకర్మ యోజన ద్వారా ప్రభుత్వం సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తుందన్నారు. విశ్వబ్రాహ్మణ నాయకులు తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, సూచనలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, సెట్వెల్ సీఈఓ ప్రభాకర్, డిఎంహెచ్ ఓ డా. పి .జె. అమృతం, ఐసిడి ఎస్ పి డీ శారద, డీఈఓ వెంకట లక్ష్మమ్మ, ఎన్టీఆర్ ట్రస్ట్ జిల్లా అధికారి డా. రాజీవ్, విశ్వ బ్రాహ్మణ ప్రముఖులు పొట్నూరి శివరాం, ఎలబాక కృష్ణ, కేళ్ల దుర్గాప్రసాద్, కె.వి. బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.విశ్వబ్రాహ్మణ ప్రముఖులు యాలబాక కృష్ణ, పొట్నూరి శివరావు, బొద్దూరి నాగభూషణం, అనుపోజు త్రినాథ్,కెల్లా దుర్గా ప్రసాద్, లక్కోజు వెంకటేశ్వరరావు . అద్దంకి బ్రహ్మం, పట్నాల సత్యనారాయణ, ముదునూరి వెంకట సత్యనారాయణ,.. ముదిన రాంబాబు. కేవీ బ్రహ్మం పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం




భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుట్టాయిగూడెం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముందుగా కుమ్మరి గట్టు విజయగణపతి ఆలయము, ఉమా సహిత ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రధానమంత్రి మోదీ పేరు మీద ఏకవార రుద్రాభిషేకం జరిపించారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడా వద్దగల భారతీయ జనతా పార్టీ స్థూపం వద్ద బిజెపి పతాకావిష్కరణ, జన్మదిన వేడుకలను నిర్వహించి కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోసూరి నరేష్ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి సీనియర్ నేత కొండపల్లి వీర్రాజు మాట్లాడుతూ భారత ప్రధాని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ప్రధాని మోదీ పాలనను స్వాగతిస్తున్నారని అన్నారు. పోలవరం నియోజకవర్గం కన్వీనర్, ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కారణజన్ముడని, భారత ప్రధాని శాంతమూర్తి శ్రీరామచంద్రుడు, గరళ కంఠుడు పరమేశ్వరుడు, రుద్రమూర్తి పరశురాముడు అంశలు కలిగిన కారణజన్ముడని కొనియాడారు. 140 కోట్ల భారతీయులే తన కుటుంబమని, వారందరి క్షేమమే తన జీవిత ధ్యేయమని పరిపాలన సాగిస్తున్న ప్రధాని మోదీ దేశానికి వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు దొమ్మేటి లక్ష్మీ జనార్ధన్ రావు, ముప్పినవారిగూడెం సొసైటీ అధ్యక్షుడు, జనసేన నాయకుడు కరాటం ఉమామహేశ్వరరావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల సీతారామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి ఒమ్మిడి వరపు నాగరాజు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబాలు వెలుగుతాయి - శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రతి కుటుంబంలోనూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబాలు దే దీపమానంగా వెలుగుతా యని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 'స్వస్థ్ నారి - సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.తరువాత సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబానికి పునాది అని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శ్రేయస్సు కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ శిబిరాల ద్వారా గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, బీజేపీ మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, బీజేపీ జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటా : ఎమ్మెల్యేబాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు పావురాల మహేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దురదృష్టవశాత్తు మృతి చెందాడు. మహేష్ స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే కుటుంబానికి ధైర్యం చెబుతూ, "మహేష్ కుటుంబానికి జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు బండారు అనిల్ కుమార్, టిడిపి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, గుడేల్లి లక్ష్మణరావు, పానుగంటి శ్రీనివాసరావుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వ శక్తి నారి స్వ శక్తి పరివార్ అభియాన్ సద్వినియోగం చేసుకోవాలి

### మెడికల్ ఆఫీసర్ బీబీ జాన్

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం కళ్ళచెరువు గ్రామంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్ నెస్ సెంటర్ వైయస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద స్వశక్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరాలు మెడికల్ ఆఫీసర్ బీబీ జాన్ అన్నారు. కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తారీకు వరకు జిల్లాలో గల అన్ని ఆరోగ్య ఉపకేంద్రముల యందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల యందు సామాజిక ఆరోగ్య కేంద్రముల యందు జిల్లా ఆసుపత్రి నందు స్వసిద్ నారి స్వసక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ రక్త పోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ పోషణ అభియాన్ తల్లి బిడ్డ సేవలు వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు మానసిక వైద్య సేవలు క్షయ వ్యాధి స్క్నింగ్ కిషోర బాలికల ఆరోగ్య పరీక్షలు ఆయుషేవేలు అన్నీ కూడా ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తడికలపూడి హోమియోపతి హాస్పటల్ డాక్టర్ రఫియా పర్వీన్ షేక్ మాట్లాడుతూ అందరూ కూడా హోమియోపతి వైద్య సేవలు వినియోగించుకోవాలని హోమియోపతి మందులు వాడటం వల్ల ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతున్నాయని వచ్చిన పేషెంట్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి బి జాన్ డాక్టర్ చెరుకోటి వెంకట శ్రీ సుమ డాక్టర్ రఫీ యా డాక్టర్ అరుణ సిహెచ్ఓ కె శివలక్ష్మి ఎంపీహెచ్వో సూపర్వైజర్ స్టాఫ్ చెక్క శ్రీనివాస్ సిహెచ్ఓ ఆర్ రాము సూపర్వైజర్ జయలక్ష్మి కాంతం ఏఎన్ఎం పి జ్యోతి ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి



ప్రజాభూమి, కామవరపుకోట

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణమునందున ఈరోజు విశ్వకర్మ జయంతి దేశ వ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా తడికలపూడి విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో విశ్వకర్మ వత్సవాలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులందరికీ కూడా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఋగడ సూర్య ప్రకాష్ రావు కుందుర్తి ఆచార్యులు యర్రోజు శ్రీనివాసచార్యులు తంగేళ్లపల్లి నాగాచార్యులు బత్తుల సత్య నారాయణ తంగేళ్లపల్లి సుధాకర్ తాతోలు సాంబశివరావు తంగళ్ళపల్లి సురేష్ ఉప్పల ధర్మ ఆధర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## ఏజెన్సీ సొసైటీ రైతులను ఆదుకుంటాం - చైర్మన్ రాఘవయ్య



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతపు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన గంగిరెడ్డి రాఘవయ్య అన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలు చైర్మన్గా నిర్వహించానని ఆ అనుభవంతో సొసైటీని ముందుకు తీసుకువెళతానని హామీ ఇచ్చారు. తన సహచరులు పిన్నమనేని శ్రీనివాసరావు, ఆకిరెడ్డి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సొసైటీని అభివృద్ధి పథంలో తీసుకెళతామని హామీ ఇచ్చారు. కుటమి ప్రభుత్వం తనమీద మించిన బాధ్యతలను నిర్వీర్యముగా కొనసాగిస్తానని అన్నారు. ములుగులంపల్లి సొసైటీ జిల్లాలో ముందు ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు జిల్లా ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం, మాజీ సొసైటీ అధ్యక్షులు బిక్కిన వెంకటేశ్వరరావు, పేరా బత్తుల సుబ్బరాజు, మాజీ పంచాయతీ సర్పంచ్ బేతని దుర్గయ్య, సొసైటీ కార్యదర్శి మధు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి పీఠంలో దేవిశరన్నవరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ




ప్రజాభూమి, బుట్టాయగూడెం.

స్థానిక త్రిశక్తి పీఠంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు అంకురార్పణగా విఘ్నేశ్వర పూజ, రాట ఉత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం దసరా మహోత్సవాల కార్యక్రమ నిర్వహణకు ప్రారంభ సూచకంగా భక్తులచే శ్రీ విఘ్నేశ్వర పూజ, అనంతరము పందిరి రాట మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమం అనంతరం ఉత్సవాలకు అవసరమైన పనులను వేగవంతం చేస్తామని ఆలయ కమిటీ తెలిపారు. ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రశక్తి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరాటం రాజగోపాల్, జనగం భాస్కరరావు, బేతా సతీష్, నూకల కాంతినాథ్, పండు, తేజ, కరాటం గీత, బేతా పద్మ, నూకల పద్మజ్యోతి, ఉడతా సత్యవతి, సర్ప వేణి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి గణపవరం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా గన్నిన సూర్యచంద్రరావు పదవి బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

మండలంలోని రెడ్డి గణపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్ గా గన్నిన సూర్యచంద్రరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. రెడ్డి గణపవరం సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గన్నిన సూర్యచంద్రరావు బుధవారం ఉదయం త్రిసభ్య కమిటీ సభ్యులు కణితి జయ, చెన్ను దుర్గారావు, పలువురు అభిమానులతో కలిసి ర్యాలీగా సొసైటీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం సొసైటీ అధికారులు త్రిసభ్య కమిటీ చైర్మన్ కు, సభ్యులకు పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా త్రిసభ్య కమిటీ చైర్మన్ గన్నిన సూర్యచంద్రరావు మాట్లాడుతూ రైతుల సర్వతోముఖాభివృద్ధికి తమ కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. రైతులకు కావలసిన పంట రుణాలు, ఎరువులను సకాలంలో అందించి ఈ ప్రాంతంలోని వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతామని చెప్పారు. సొసైటీ కార్యకలాపాలను అభివృద్ధి చేసి సొసైటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా త్రి సభ్య కమిటీ చైర్మన్ సభ్యులను పలువురు రైతులు, గ్రామస్తులు, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు అభినందించారు.



## మానవత్వం చాటుకున్న ముదునూరి మురళీ కృష్ణంరాజు

### వెంకటనగరంలో మట్టల వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటున్న వైసీపీ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు బుధవారం మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామంలో దళిత యువకుడు మట్టల జానురాజు ఇటీవల అకాలంగా మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న వైసీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ దళిత నిరుపేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ముప్పిడి నూకరాజు,రేస్ ప్రకాష్ ,మట్టల వారి కుటుంబ సభ్యులు,కోలా తాతబాబు,తిమ్మిశెట్టి రాజా,అంబటి గణేష్ పాల్గొన్నారు

## జోకా అమృత ఆధ్వర్యంలో తృణధాన్యాలపై శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం ఇ గోకవరం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎన్ఎమ్) పథకంలో భాగంగా రైతులకు పోషక తృణ ధాన్యాలపై సామర్థ్యం నిర్మాణ శిక్షణ కార్యక్రమం ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం పెద్దాపురం ఏడీఏ మాలకొండయ్య మాట్లాడుతూ రాగి పంట సాగులో మెలుకువలు వాటి యొక్క ఉపయోగాలు గురుంచి రైతులకు వివరించారు.మరియు రాగి పంట వేసిన పొలాలను రైతులు, వ్యవసాయశాఖాధికారులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఏడిఏ శ్రీనివాస్,ప్రత్తిపాడు ఏవో జోకా అమృత,పెద్దాపురం డిఆర్సి ఏవో సంజీవ్ మరియు ప్రత్తిపాడు ఏఈవోలు బలరాం, అర్జున్,విహెచ్ఎ గణేష్ మరియు అధిక సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్యశిబిరాలు ప్రారంభం

### వైద్యాధికారి.డా. ఉమామహేశ్వర రెడ్డి

ప్రజా భూమి రౌతులపూడి



మహిళల రక్షణ, బలమైన కుటుంబానికి పునాది అనే లక్ష్యంతో స్వస్ట్ నారీ – స్వశక్తి పరివార్ అభియాన్ పేరిట బుధవారం నుండి అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలు నిర్వహింపబడుతున్నాయని సిహెచ్సి ప్రధాన వైద్యాధికారి ఉమామహేశ్వరరావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సిహెచ్సిలు, పీహెచ్సీలు, సబ్ సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరాల్లో ప్రత్యేక నిపుణులైన వైద్యులతో రక్త పరీక్షలు, రక్తహీనత పరీక్షలు,బి. పి, షుగర్, టిబి పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, కౌమార బాలికలకు పరీక్షలు, గిరిజన ప్రాంతాల వారికి సిక్లేసెల్ అనీమియా పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తారన్నారు. అదేవిధంగా ఐరన్, కాల్షియం మాత్రలు మాత్రలు ఇస్తారన్నారు. ఈ శిబిరాలను మహిళలు సద్వినియోగంచేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రస్తుత వర్షాకాల సీజన్లో వైరల్ జ్వరాలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ఆయన సూచించారు.

## మండల డ్వాక్రా సంఘాలపై అవగాహన సదస్సు

ప్రజా భూమి రౌతులపూడి



రౌతులపూడి మండల మహిళా సమైక్య ఏపీఎం త్రినాధమ్మ ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపులపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం త్రినాధమ్మ మాట్లాడుతూ ప్రతినెల డ్వాక్రా పేమెంట్లు ఐదో తారీకు లోగా మండలంలోని అన్ని గ్రూపుల సభ్యులు పాము తీసుకున్న రుణాలను బ్యాంకుల్లో జమ చేయాలని తెలిపారు, వారంలో ఒక్కసారైనా డ్వాక్రా సంఘాలు గ్రామాల్లో సదస్సులు నిర్వహించాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు నాగమణి, సీత, అప్పలకొండ,రత్నరాజు, మహిళ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై తనిఖీలు నిర్వహించిన విజిలెన్స్ అండ్ ఎం ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్



ప్రజాభూమి రౌతులపూడి

రౌతులపూడి మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ ఎండో డిపార్ట్మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయగా శ్రీకృష్ణ అగ్రో ఫుడ్స్ కెమికల్స్ వారి షాప్ లో తణికి చేయగా స్టాప్ సేల్స్ నాలుగు లక్షలు సేల్స్ ఇవ్వడం జరిగిందన్నారు, యూరియా నిలవలను గుర్తించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు, సి ఎ, బృందం పాల్గొన్నారు

## బాబు షూరిటీ జాబ్ గ్యారంటీ మోసం...

### ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరి పర్యటన



ప్రజాభూమి రౌతులపూడి

రౌతులపూడి మండలంలో ఆర్ వెంకటాపురం, గంగవరం గ్రామాల్లో పత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ముద్రగడ గిరి బుధవారం పర్యటన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ, జాబ్ గ్యారంటీ అనే నినాదం పచ్చి మోసమని ముద్రగడ గిరిబాబు విమర్శించారు. ప్రజలు మోసపోయే మాటలు ఈ రోజుల్లో ఎవరూ లేరని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో ప్రజలతో మమేకం అవుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ పార్టీ తరఫున ముందుకు సాగాలని గిరిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు , అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజషన్ ప్రక్రియ పునః ప్రారంభించండి

### మహిళా కాంట్రాక్టు లెక్చరర్స్ ఆవేదన దీక్షలో మాజీ పిడిఎఫ్ కె.ఎస్.లక్ష్మణరావు డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో ఆగిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునఃప్రారంభించాలని పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం విజయవాడ అలంకార్ సెంటర్,ధర్నా చౌక్ లో మహిళా కాంట్రాక్టు లెక్చరర్స్ 36 గంటలపాటు చేపట్టిన ఆవేదన దీక్షలను పూలమాలలు వేసి లక్ష్మణరావు ప్రారంభించారు.ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ ఆవేదన దీక్షలో కె.రత్న కుమారి,ఎస్.లత,కొప్పిశెట్టి లతా రాణి,ఆర్.స్వాతి,దుర్గా మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డా.వై.జాన్ బాబు,మాణిక్యం గొర్ల,బి.జె.గాంధీ,తదితరులు మాట్లాడుతూ జీ వో నెంబర్ 114 అమలు చేసి ప్రభుత్వ జూనియర్,డిగ్రీ,పాలిటెక్నిక్ పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ అందరి సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.అంతేగాకుండా మే 2024 మరియు 2025 సంవత్సరాలకి సంబందించిన జూనియర్ కాలేజీ కాంట్రాక్టు లెక్చరర్స్ పెండింగ్ వేతనాల్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ జె ఎ సి చైర్మన్ ఎ.వి నాగేశ్వరరావు,ఏ ఐ టీ యు సి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్,కె వి పి ఎస్ రాష్ట్ర నాయకులు అంద్రు మాల్యాద్రి,తెలంగాణా రెగ్యులర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి డా.కొప్పిశెట్టి సురేష్,సాహినా బేగం, తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ మద్దత్తు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాయి రాజు,ఓబయ్య,కృష్ణమూర్తి,శేషగిరి,బాలయ్య,రాష్ట్ర నలుమూలల నుండి పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



మహిళలకు మెరుగైన వైద్యసేవలు,ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్త్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ–శక్తిమంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని వైద్యాధికారులు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ వై గీతాసుధ,డాక్టర్ ఉషశ్రీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలలో సమగ్ర ఆరోగ్య ప్రచార,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించడం,తల్లీబిడ్డల ఆరోగ్యం వంటి అంశాలను వైద్య బృందం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ఉండాలని కోరారు.ఆరోగ్యకరమైన శిశువుల ద్వారానే మెరుగైన సమాజం రూపొందుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు.ఈకార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వై గీతాసుధ,డాక్టర్ ఉషశ్రీ, స్థానిక నాయకుడు బుద్ధరాజు గోపిరాజు,బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు,సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,వైద్య సిబ్బంది,కూటమి నాయకులుపాల్గొన్నారు.

## పోషణ్ మహా మహోత్సవాల్లో పాల్గొన్నఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



పోషణ్ మహా మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 16 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే బాలింతలు, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం తీసుకోవాల్సిన జగత్తులు అవగాహన కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ 6 నెలల చిన్నారుల నుండి 6 సంవత్సరాల వరకు పోషక విలువలు పెంపోదించే విధంగా తల్లులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో పద్మావతి,సూపర్ వైజర్లు వరలక్ష్మి,చక్రవేణి,టీడీపీ సీనియర్ నాయకుడు బుద్ధరాజు గోపిరాజు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,అంగన్వాడి టీచర్స్ సుబ్బలక్ష్మి,జె మంగాదేవి,సత్యవతి,సరస్వతి,వెంకటలక్ష్మి,జయలక్ష్మి ు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వమని అనడం సరైనది కాదు ( ప్రజా ప్రతినిధులు ).

### ఈనెల 21 లోగా స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఇవ్వకుంటే 22న రైతులతో మహాధర్నా చేపడతాం.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రామవరం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు, పెద్దమట్టపల్లి గ్రామపంచాయతీలోని గుర్రంపేట నూతిగూడెం, అదేవిధంగా రాజుపేట పంచాయతీ తోటపల్లి, శ్రీరామగిరి, జీడిగుప్ప గ్రామ పంచాయతీల గ్రామాల్లోని ప్రజలకు, ముంపు ప్రాంతమని చెప్పి ఈక్రాప్ చేయడం యూరియా మరియు అన్నదాత సుఖీభవ ఇవ్వమని అధికారులు చెప్పడం సరైనది కాదు అని ఈనెల 21 లోపు ఈ గ్రామాల రైతులకు భూములను ఈ క్రాప్ సర్వే చేసి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వకుంటే 22వ తేదీన మండల కేంద్రంలో మహా ధర్నా చేపడతామని విఆర్ పురం మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు పత్రికా ముఖంగా బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మండల తహసీల్దార్, ఏవో అధికారులను కొన్ని గ్రామాలకు ఈ క్రాప్ చేయమని సంక్షేమ పథకాలు యూరియా ఇవ్వమని అంటున్నారు ఏమిటి అని అడగగా అవి ముంపులో ఉన్నాయి ముంపులో ఉన్న వాటికి ఇవ్వము అని అధికారులు సమాధానం చెప్పడం జరిగిందనీ అన్నారు. దీనికి ప్రజా ప్రతినిధులు స్పందిస్తూ 2010లో ముంపులో ఉన్నట్లు చూయించి 6.30 ఎకరాల భూమి మినహాయించి నేటికీ ఆ రైతులకు భూమి కానీ నష్టపరిహారం గాని ఇవ్వలేదని ఆ భూమిని నేటికీ రైతులు సాగు చేసుకుంటున్నారని ప్రభుత్వం వారు భూమి ఇవ్వకుండా ముంపులో ఉందన్న పేరుతో ఈక్రాప్ చేయకుంటే రైతులు పంట పండించడానికి అమ్ముకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను నిలదీశారు. దీనికి తోడు పంట పండించడానికి అవసరమైన ఎరువులు కూడా ఇవ్వమనడం సరైన పద్ధతి కాదని, మీకు చేతనైతే ఆ భూమికి భూమి నిర్వాసితులకు పునరావాసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించి సత్వరమే పంపించాలని, లేదంటే నిర్వాసిత రైతులు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసి యూరియా తదితర ఎరువులు ఇవ్వాలని సభ్యులు ఆందోళన చేశారు. అయినా అధికారులు ఇవ్వడం కుదరదని సమాధానం ఇవ్వడంతో సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపీపీ కారం లక్ష్మి సర్పంచులు ఎంపీటీసీలు మీడియా ముఖంగా సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 21 లోగా స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఆయా గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున మహాధర్న కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీలు బంధం విజయలక్ష్మి, పూనెం.ప్రదీప్ కుమార్, రమాదేవిలు సర్పంచులు పులి సంతోష్ కుమార్, పిట్టా రామారావు,పూనెం.సరోజిని, సోడి.నరసమ్మ,శారద,వెట్టి లక్ష్మి, సవలం మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం గుర్తుగా మొక్కలు నాటినపాటంశెట్టి సూర్యచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.

భారతదేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసి,దేశాన్ని ప్రపంచంలోనే అగ్రశ్రేణి స్థాయికి తీసుకెళ్లడంలో విశేష కృషి చేసిన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన శుభదినాన్ని పురస్కరించుకొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన తీసుకున్న సంకల్పాలు, ఆచరణలో పెట్టిన సంస్కరణలు,సాధించిన అంతర్జాతీయ గుర్తింపు భారతీయులందరికీ గర్వకారణమని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించాలని, పేదల సంక్షేమం కోసం మరింతగా కృషి చేయాలని మోదీజీకి దైవానుగ్రహం లభించాలని ఈరోజు కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార పర్యటన కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో భారత ప్రధాని, భరతమాత ముద్దుబిడ్డ శ్రీనరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు జరిపించి, మొక్కలు నాటడం జరిగింది.ప్రజలందరూ కలిసికట్టుగా వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రజల భాగస్వామ్యం ద్వారానే ప్రధాని నరేంద్రమోదీ గారి ఆశయాలు నిజం అవుతాయని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు.

## పేరాయిచెరువు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



ఉప్పలగుప్తం ప్రజా భూమి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పల గుప్తం మండలం ఉప్పలగుప్తం పేరాయి చెరువు రోడ్డుకు ఎమ్మెల్యే మూడు కోట్ల రూపాయల తో నిర్మాణం చేపట్టబోయే పెరాయిచెరువు రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ రోడ్డు గుండా పక్క ఊర్లకు వెళ్లే వారికి గమ్యం దగ్గరవు తుందని స్థానికులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ రోడ్డుకు కూటమి ప్రభుత్వం నిర్మిస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల గుప్తం సర్పంచ్ కడిమి చిన్నవరాజు ,దేశంశెట్టి లక్ష్మీనారాయణ, కంకటల రామం, అరిగేలా నానాజీ, చిక్కం ఉమేష్, చిక్కం భీముడు, రవణం మధు పెయ్యల దుర్గారావు , మహాదశ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.


## చల్లపల్లి వాసాలతిప్ప రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనందరావు.



ఉప్పలగుప్తం ప్రజాభూమి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పల గుప్తం మండలం చల్లపల్లి వాసాలతిప్ప గ్రామంలో 2 కోట్లు రూపాయలతో నిర్మించబోయే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు. రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించి వాసాలతిప్ప గ్రామ వాసుల చిరకాల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే కి ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి గ్రామ సర్పంచ్ ఇసుకపట్ల జయమణి రఘుబాబు,అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గొలకోటి చిన్న, గ్రామకమిటీ అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, మండలం అధ్యక్షులు అరిగెల నానాజీ,దేశంశెట్టి లక్ష్మీనారాయణ,లంకె బీమరాజు, పెమ్మిరెడ్డి సత్తికొండ, దంగేటి బాబులు, పోలిశెట్టి ఉమ, పోలిశెట్టి శివాజీ, సుంకర చిన్నబ్బాయి, యరుబండి బుజ్జి,యరగర్త వెంకటేశ్వ రావు,కుంపట్ల రాజేష్, కొల్లు దాసు,మాకే విశ్వ నాదం, కొల్లు రాంబాబు, కొల్లు శ్రీను, పోలిశెట్టి కిట్టయ్య,పేసంగి రాంబాబు,కర్రి వడ్డీ కాసులు, గొలకోటి గంగాధర్, గొలకోటి వెంకన్న,రొక్కాల సందీప్, బడుగు అర్జునరావు, పోలిశెట్టి సురేష్, కుంచె అంబేద్కర్,నిమ్మకాయల రాజు,అన్నంనీడి కాసి, నంద్యాల మోహన్, పెమ్మిరెడ్డి సురేష్, ఆకుల వెంకటరమణ, దున్నాల దుర్గ , పోలిశెట్టి చిన్నా, జంగా శ్రీను, పొలమూరి సత్యనారాయణ, సాకా హరిబాబు,ఇసుకపట్ల నరేష్, గెద్దం పల్లయ్య, గెద్దాడి వెర్రబ్బాయి, చిరుకూరి సత్యనారా యణ, జంపన రవి, జంపాన సుధీర్,పలసాది వెంకటేశ్వరరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అంశాలు పై సాగిన సర్వసభ్య సమావేశం





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రేఖపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరం వద్ద బుధవారం ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన పలు అంశాల పై అధికారులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానుయేల్, తహసీల్దార్ వై సరస్వతీ, జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల లెవల్ అధికారు లందరూ పాల్గొనడం జరిగింది. మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధ్యక్షులు సమక్షంలో వివరించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సర్వసభ్య సమావేశంలో మండల లెవల్ అధికారులు అందరూ హాజరయ్యి ప్రజా సమస్యలను తెలుసుకుని అటువంటి సమస్యలను త్వరితగతిగా తీరుస్తారని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మహిళలు మరియు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించిన ప్రధాని నరేంద్ర మోడీ తన 75వ పుట్టినరోజు సందర్భంగా (సెప్టెంబర్ 17) 'స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని, జీడిగుప్ప పిహెచ్సి డాక్టర్ నిరంజన్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం జీడిగుప్ప పిహెచ్సి పరిధిలోని రాజుపేట కాలనీ గ్రామంలోని సచివాలయం వద్ద జీడిగుప్ప పిహెచ్సి డాక్టర్ నిరంజన్ కుమార్ యాదవ్ ఆద్వర్యంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంనీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, గర్భాశయ క్యాన్సర్ తదితర అంశాల పై స్తానిక ప్రజలకు అవగాహన కల్పించి, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్తానిక సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ రాము, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఛైర్మెన్ నాగేంద్రప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ సమ్మయ్య, హెచ్ వి పున్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామారావు, ఎంఎల్హెచ్పి ఉషారాణి, ఏఎన్ఎంలు రమణమ్మ, మల్లమ్మ, రామలక్షమి, జయ, దుర్గ, సీత, ముతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం , 18 సెప్టెంబర్, 2025


## మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభం



**గుంతకల్లు, ప్రజా భూమి ప్రతినిధి:**
గుంతకల్లు మండలం, నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సర్పంచ్ నాగలక్ష్మి,ముఖ్య అతిథులుగా నాగలక్ష్మి, తులసమ్మ హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో ఆడవాళ్లు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుందనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఆడవాళ్లు అందరూ ఈ కార్యక్రమంలో భాగంగా జరిపే ఆరోగ్య శిబిరాలలో అందించే సేవలనుఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచు నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం తో పాటు సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశ వర్కర్ల చే క్యాన్సర్ పరీక్షలు, సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈ సర్వే కి ప్రతి ఒక్కరూ సహకరించ వలసింది గా కోరారు. అనంతరం నాగసముద్రం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ నవీన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా నాగసముద్రం పీహెచ్సీ లో వైద్య నిపుణుల చేత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా మహిళల ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం వారు అందించే అన్ని సేవలు సంబంధించిన వివరాలు తెలియజేశామన్నారు.ఈ స్వస్థ నారి స్వస్థ పరివార అభియాన్ మెడికల్ క్యాంప్ అన్ని సచివాలయాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగసముద్రం పిహెచ్ఎస్సి వైద్యాధికారి డాక్టర్ నవీన్ బాబు, డర్మటాలజిస్ట్ డాక్టర్ సురేఖ,డాక్టర్ వీణ , సిహెచ్ఓ ఎం పి హెచ్ ఈ ఓ, సూపర్వైజర్లు ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేద్దాం
### -స్వస్థ్ నారీ - స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం



**ప్రజాభూమి హిందూపురం టౌన్**
ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం అందరూ కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, జిల్లాస్థాయి ప్రభుత్వాసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో స్వస్థ్ నారీ - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఇంటి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాన్ని కూడా ఆరోగ్యంగా చూసుకుంటుందన్నారు. అందుకోసమే ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కోసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ తదితర ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్. ఎమ్.ఓ లక్ష్మీ రామ్ నాయక్, నర్సింగ్సూపరింటెండెంట్చంద్రకళ,హెడ్నర్స్ ఓబులమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
### -సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి.శ్రీనివాసులు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



బుక్కపట్నం శ్రీ సంతోషిమాత పొదుపు సంఘంలో జరిగిన అవినీతి కార్యకలాపాల వ్యవహారంలో ప్రశ్నించిన సిపిఎం జిల్లా నాయకులపై తాను ప్రభుత్వ ఉద్యోగి అన్న స్పృహను కోల్పోయి నాయకులపై దాడికి పాల్పడిన సీసీపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం బుక్కపట్నం లో జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఈ విషయంపై బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, బుక్కపట్నంలోని శ్రీ సంతోషిమాత పొదుపు సంఘంలో అవినీతి జరిగిందని ఇటీవల పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని తెలిపారు. దీంతో సిపిఎం నాయకులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని పిడికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలోనే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంఘం సభ్యురాలు కోమల, ఆమె కుటుంబ సభ్యులు సంఘంలోని ఇతర సభ్యులపై దాడికి యత్నించారని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు ఈఎస్ వెంకటేష్ మంగళవారం వెలుగు కార్యాలయానికి వెళ్లి అక్కడ వివరాలు అడుగుతున్న సందర్భంలో సిసి లు రవీంద్ర, నాగరాజు లు నానా దుర్భాషలాడుతూ ఒక్కసారిగా ఈఎస్ వెంకటేష్ పై దాడి చేశారన్నారు. అక్కడ ఉన్న అధికారులు సిబ్బంది అడ్డుకోకపోతే గొడవ మరింత పెరిగేదన్నారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే తాము ప్రభుత్వ ఉద్యోగులం అన్న విషయాన్ని సైతం విస్మరించి అవినీతిని ప్రశ్నించిన నాయకులపై దాడి చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. దాడికి పాల్పడిన సిసి, బుక్ కీపర్ పై వెంటనే కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పాత్రికేయ నూతన కమిటీకి ఆర్యవైశ్యుల ఘన సన్మానం

**ప్రజాభూమి, ముదిగుబ్బ**
ధర్మవరం డివిజన్ స్థాయి సమావేశంలో ఇటీవల నూతనంగా ఎంపికైన ముదిగుబ్బ ఏపీడబ్ల్యూజే కమిటీని ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజాసంస్థల పరిష్కారనికి అనునిత్యం పోరాడేది పాత్రికేయులని ఆర్యవైశ్య సంగం యూత్ అధ్యక్షులు కృష్ణం మహేష్ కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రజాభూమి నాయుడు, సీనియర్ పత్రికేయులు జయప్రకాష్, శేఖర్, గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రఘు, డివిజన్ సహాయ కార్యదర్శి కుతుబుద్దిన్, కార్యవర్గ సభ్యులు దొడ్డప్ప, మల్లికార్జున సహాయ కార్యదర్శి సిద్దయ్య నరేష్ లను కృష్ణంమహేష్ తో పాటు ఆర్యవైశ్య మండల మాజీ అధ్యక్షులు సూర్యనారాయణలు దృశ్యాలు వాళ్లతో సన్మానించి అభినందించారు.



## ముదిగుబ్బలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

**ముదిగుబ్బ ప్రజా భూమి ప్రతినిధి:**



ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా బుధవారం ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డా.రాజేంద్ర, డా.శ్వేత స్వస్థ్ నారీ సశక్త పరివార్ అభియాన్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, సీఐ శివరాముడు, ఈఓఆర్డీ దివాకర్, మండల విద్యాధికారి రమణప్ప పాల్గొని మాట్లాడారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ ఆరోగ్య శిబిరాలు అక్టోబర్ 02 వరకు నిర్వహించబడుతాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలతోపాటు వివిధ రకాల రక్తపూతలు నిర్వహించడం జరుగుతుందని వైద్యులు పేర్కొన్నారు. ఇందులో మొహమాటాలకు తావు లేకుండా మహిళలు తమకున్న సమస్యలు వైద్యులు ఆరోగ్య కార్యకర్తలకు వివరించి తగు చికిత్సలు పొందాలని, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ లకు ప్రత్యేక చికిత్సలు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకుడు తుమ్మల మనోహర్ సమావేశానికి హాజరైన బాలింతలు గర్భవతులు కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోషక వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు పోషకాహారం (న్యూట్రిషన్లు) నెలనెలా 25 గ్రుడ్లు, 5 లీటర్ల పాలు, 3 కిలోల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, నూనెతోపాటు బాల సంజీవిని పేరుతో అటుకులు, రాగిపిండి, ఖర్జూరాలు, బెల్లం, బర్ఫీ లు అందిస్తున్నట్లు తెలియపరిచారు. 3-6 సంవత్సరాల మధ్య పిల్లలకు ఫ్రీ స్కూల్లో రుచికరమైన భోజనం తోపాటు పాలు, గుడ్లు అందిస్తూ ఆటపాటలు, విద్య నేర్పించడం జరుగుతుందని మనోహర్ పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీల సంరక్షణ, శిశు ఆరోగ్యం, టీకాలు, జీవనశైలి మార్పులు, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అధిక బరువు నివారణ, స్వచ్ఛంద రక్తదానం వంటి ఆరోగ్యకర జీవనశైలి తదితర అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించారు.

## వీరభద్రాలయంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం.
### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.

**ప్రజాభూమి,లేపాక్షి:**



శిల్పకళారామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. బుధవారం వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్ప, ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి, ప్రధానార్చకులు లక్ష్మీనరసింహశర్మ, మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన కన్వీనర్ బాలాజీ, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. అమ్మవారికి 11 రోజులపాటు చేసే అలంకరణ పై చర్చించారు. ఆలయ అలంకరణ పై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఒకరోజు తాను అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానని టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ జయప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్య ప్రకాష్,బిజెపి నాయకులు ఆదిమూర్తి,పురావస్తు శాఖ అధికారి రాము, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్పను ఆలయ చైర్మన్ రమానందన్ ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

## స్వస్త్ నారి సశక్తు పరివార్ అభియాన్ లో పాల్గొన్న డిఎం అండ్ హెచ్ ఓ ఈ.బీ. దేవి


**గుంతకల్లు, ప్రజాభూమి ప్రతినిధి:**




పట్టణంలోని భాగ్యనగర్ లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో బుధవారం జరిగిన స్వస్త్ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి(డి ఎం అండ్ హెచ్ ఓ) ఈ. బి దేవి పాల్గొన్నారు.మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా ఈనెల 17 వ తేదీ బుధవారం నుండి అక్టోబర్ 2, వరకు రెండు వారాలపాటు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం అనే సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమం భాగ్యనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో గుంతకల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పీపీ యూనిట్ డిడిఓ డా.గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు టీకాలు, గర్భవతులకు, బాలింతలకు వృద్ధులకు, కౌమార బాలికలకు ఆరోగ్య సేవలు అందించారు. ఇందులో హెచ్ బి, బిపి షుగర్, క్యాన్సర్ పరీక్షలు చేశారు. కుటుంబ నియంత్రణ సేవలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ సిబ్బంది అవగాహన కలిగించేందుకు పోషణ్ కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్యాధికారిణి (డి ఎం ఎన్ హెచ్ ఓ) డా.ఈ.బి.దేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకొని వైద్యులు , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్తు అని అన్నారు. ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డెమో సెక్షన్ త్యాగరాజు, వైద్యులు డాక్టర్ అరుణ ,డాక్టర్ హరిత, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ , ఎం ఓ అసిస్టెంట్ రియాజ్,సూపర్వైజర్ పద్మ , భాగ్యనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం భాగ్యనగర్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య రక్షణే దేశ బలానికి పునాది
### మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



మహిళల ఆరోగ్యం కాపాడడమే కుటుంబ సమాజ అభివృద్ధి లక్ష్యం అని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం,ధర్మవరం రూరల్ మండలంలోని నిమ్మలకుంట గ్రామ పిహెచ్సి లో (స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అనేక అభియాన్లు జరుగుతున్నాయని తెలిపారు.వాటిలో భాగంగానే మహిళల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ను మధ్యప్రదేశ్ లో ప్రారంభించారని పేర్కొన్నారు.భారతీయ సంస్కృతిలో స్త్రీమూర్తికి ఉన్న గౌరవం ప్రపంచంలో మరెక్కడా లేదని, మహిళల ఆరోగ్యం కాపాడటంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధించాలంటే క్రమం తప్పకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని, ఏ వ్యాధినైనా భయపడకుండా తొలిదశలో గుర్తిస్తేనే సమర్థవంతంగా చికిత్స చేయగలమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లా నాయకత్వంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినప్పటికీ, మహిళలు ఇంకా ముందుకు రావడంలో వెనుకంజ వేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ఎవరు కూడా భయపడకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని మహిళలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. అలాగే బయట ఆహార పదార్థాల వలన అనేక రకాల రోగాలు వస్తున్నందున, మన పాత సాంప్రదాయ ఆహార అలవాట్లను పాటించడం ద్వారా అనారోగ్యాన్ని దూరం పెట్టవచ్చని తెలిపారు.తదుపరి దర్శినమల గ్రామ పిహెచ్సి లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సందేశాన్ని వర్చువల్ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది,రూరల్ అధ్యక్షులు చంద్ర, నిమ్మలకుంట శ్రీనివాసులు,శినా, హరి యదవ్, పోతుకుంట రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కాలనీ-2 లో పర్యటించిన చైర్మన్, అధికారులు

**ప్రజాభూమి హిందూపురం టౌన్**



మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీ - 2 లో బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధికారులతో కలిసి పర్యటించారు. చైర్మన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, శ్రీనివాసరావు, బాలాజీలు కాలనీలో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మోడల్ కాలనీ-2లో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. రహదారులు, మురికి కాలువలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ.92.5 కోట్లతో వార్డులను అన్ని విధాలా సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహమత్ బీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, 11వ వార్డు ఇంచార్జీ అరుణమ్మ, టీడీపీ నాయకులు మురళీ దేశాయ్, రామాంజినేయులు, అయూబ్ ఖాన్, దస్తగిరి, లోకేష్, గంగాధర్, మజీద్ ఖాన్, మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డిఈఈ. మదన్ కుమార్, ఏ.ఈ. జనార్ధన్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ
### -రాష్టస్థాయి పోటీలకు 11 మంది ఎంపిక

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



అనంతపురం ఆర్డిటి ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో హిందూపురం ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సెలెక్షన్స్ నందు మన హిందూపురం లోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిమొదటి స్థానంలో సాధించారు . వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఎస్. రియాజ్, ఎస్. సయ్యద్, ఎస్. శోభన్, టి. నేహ, డి. గ్రీష్మిత, ఎన్. మమత, ఎన్. ధనంజయ, షేక్ యాహియా, ఎం.యు. అబ్దుల్లా ఖాన్, ఎన్. దీక్షిత్, సాహిల్, డి. శ్రీ చరణ్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికయ్యారు. అదే విధంగా యాసీన్ తాజ్, తయ్యబా తహసీన, జాన్ విక్టర్, సాజిద్ ఖాన్, హితేష్ దత్త, అభిలాష్, వరాహ శివశంకర్, తిరుమలేష్ రెండో స్థానంలో నిలవగాకార్తికేయ, నిఖిలేంద్ర, జైద్, రిషిరామ్, అనాస్, పి.ఎం.డి. జైద్, హిమవర్షిత, సుప్రియ తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థులను శిక్షకులు, తల్లితండ్రులు అభినందించారు.

## మెప్మా ఆధ్వర్యంలో 'ఉల్లాస్ అక్షర ఆంధ్ర'


**గుంతకల్లు, ప్రజాభూమి ప్రతినిధి:**




వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇచ్చి అధ్యాపకులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణానికి చెందిన 6,300 మంది నిరక్ష రాస్యులను గుర్తించారు. వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి 630 మంది వాలంటీర్లను ఎంపిక చేసి వారి ద్వారా శిక్షణ ఇప్పించి నిరక్ష్యరాస్యులతో అట్టడుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామి గా నిలిపేందుకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ సూచించారు. ఎంఈఓ మస్తాన్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మున్సిపల్ పాఠశాలలను శిక్షణ కేంద్రాలుగా వినియోగించుకోవచ్చని అనుమతి ఇచ్చారు. కార్యక్రమ నిర్వాహకులు వయోజన విద్య సూపర్వైజర్ శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఈ యజ్ఞంలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్. మాట్లాడుతూ మహిళా విద్య కుటుంబ వ్యవస్థకు ఒక నిచ్చెన లాంటిదని, వివక్షత లేని సమాజ రూప కల్పనకు విద్య ప్రాముఖ్యత వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ (టిపిఓ) జి. మోహన్, టీఎంసీ జి. కెరన్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో భారత ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.


**ప్రజా భూమి,లేపాక్షి**



మండల కేంద్రమైన లేపాక్షిలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రధానిగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ దేశాల్లో ఎగురవేశారన్నారు. ప్రధాని భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదిమూర్తి, నాగభూషణ, నరసింహమూర్తి, గోవిందరెడ్డి, ఆనందప్ప, గిరీంద్ర, గోపాల్, రవిశంకర్, రాజు లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## టిపిఓగా అబ్దుల్ సత్తార్

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిగా అబ్దుల్ సత్తార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. గుంతకల్లు పురపాలక సంఘం లో టిపిఓగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ సత్తార్ కు హిందూపురం మున్సిపాలిటీ అదనపు బాధ్యతల కింద హిందూపురం పురపాలక సంఘానికి ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకొని పట్టణాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం , 18 సెప్టెంబర్, 2025


## మొద్దు నిద్రలో ఆర్అండ్బి అధికారులు ఎవరిని లెక్క చేయని రోడ్డు కాంట్రాక్టర్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్లలో ప్రధాన రహదారి జరుగుతున్న రోడ్డు పనులు నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని మొద్దు నిద్రలో ఆర్ అండ్ బి అధికారులు ఎవరిని లెక్క చేయని కాంట్రాక్టర్ వ్యవహారం అంతా ఇంతగా లేదని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఆవేదన వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల రోడ్డు రోజురోజుకు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యము ఆర్ అండ్ బి అధికారుల నిద్రమత్తులో రోడ్డు పనులు జరుగుతున్నాయి మీడియాలో విషయం చెప్తే గానీ అధికారులకు కానీ కాంట్రాక్టర్ కానీ రోడ్డు విషయం తెలియకుండా పోతుందని రోడ్డు గురించి అందరికీ వార్త తెలిసినప్పుడు ఒక నాలుగు రోజులు కంటి తడుపు లాగా రోడ్డును హడావుడిగా చేస్తారు అన్నారు. సాయిబాబా గుడి నుండి పోలీస్ స్టేషన్ వరకు ఆ దారిలో నడవాలంటే ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది ఒకపక్క ట్రాఫిక్ ఓపక్క గుంతలు ఇలా ఏదో ఒకటి చేయడం ప్రజలను వ్యాపారస్తులను విద్యార్థులను ఉపాధ్యాయులను కాస్త ఉపశమనం కలిగించినట్లు రోడ్డు పనులు చేస్తారు. మళ్లీ యధాతదాగా నెలలు తరబడి దాన్ని రోడ్డును పట్టించుకోరు. ఎవరు దీనికి బాధ్యులు ఈ రోడ్డు ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది అని ప్రజలు వాపోతున్నారు దీనిమీద ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## అంతరిక్ష పరిశోధనలు దేశాభివృద్ధికి పునాది

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



ప్రజాభూమి, వేంపల్లె

అంతరిక్ష పరిశోధనలు దేశాభివృద్ధికి పునాది అని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతరిక్ష విప్లవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ సాంకేతిక పట్ల, అభివృద్ధి, వీటి వల్ల కలిగే ప్రయోజనాలపై యువత అవగాహన కలిగిండాలన్నారు. అలాగే భౌతికశాస్త్ర విభాగధిపతి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యభట్టు నుండి గగనయాన్ వరకు దేశ అంతరిక్ష ప్రస్థానం, ప్రాచీన జ్ఞానం నుంచి అనంతమైన అవకాశాల వరకు ఉన్న విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకుడు శ్రీకాంత్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ డి ఏ రవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

ప్రజాభూమి, పుట్లూరు.



తాడిపత్రి ఏడిఏ రవి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్మించడమైనది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ లో అమలు అవుతున్న పథకాల గురించి ఏవో కాత్యాయని రైతులకు తెలియజేశారు. ఏడిఏ రవి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ లో సాగు అవుతున్న వ్యవసాయ పంటల సాగు గురించి రైతులకు వివరించారు మరియు మేలైన యజమాని పద్ధతులను తెలియజేయడం జరిగింది. పంట నమోదు రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేయడమైనది. అలాగే పుట్లూరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తాడిపత్రి ఏ డి ఏ రవి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఎటువంటి తేడాలు చేయకుండా రైతులకి అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులకి ఎమ్మార్పీ ధరకే ఎరువుల అందించి బిల్లు కచ్చితంగా ఇవ్వాలన్నారు. దుకాణంలో భౌతిక నిలువలు స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కాత్యాయని, వ్యవసాయ విస్తరణ అధికారి చిన్న నాగిరెడ్డి, వీహెచ్ఏ రవితేజ మరియు రైతులు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరికీ చాలా అవసరం

### మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల

మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరికి చాలా అవసరమని మున్సిపల్ చైర్మన్ డా.వల్లెపు వరప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక బాకరాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యులు డాక్టర్ శాంత కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థ పరివార్ నారి స శక్త్ అభియాన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్, మున్సిపల్ కమిషనర్ రాముడు లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు ప్రజలకు కంటి,క్యాన్సర్, అనారో గ్యంగా బాధపడుతున్న స్త్రీలకు పురుషులకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు, పిల్లలు ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం అంగన్ వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషిక పదార్థాల స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి,డిప్యూటీ డిఎంహెచ్వో ఖాజా మొహిద్దీన్, డిప్యూటీ పారామెడికల్ అధికారి సుబ్బారెడ్డి, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక విద్యలో విద్యార్థులు నైపుణ్యం సాధించాలి

### - ఏపిసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



సాంకేతిక విద్య పూర్తి చేసిన యువతకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయాని కాబట్టి సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించాలని పిసిసి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్.తులసి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కందుల ఓబుళరెడ్డి చారిటీస్ ఐటిఐలో 2023 - 2025 విద్య సంవత్సరంలో చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో రాణించిన ప్రతి విద్యార్థికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు వస్తాయాని చెప్పారు. సాంకేతిక విద్యా చదివిన విద్యార్థులు పరిశ్రమలు కూడ పెట్టుకోవచ్చు అన్నారు. స్వయం ఉపాధి అనేది ద్వారా ఆదాయం పొందవచ్చు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్ది, యువతకు మెరుగైన ఉద్యోగాలు పొందడంలో సాంకేతిక నైపుణ్యాలు విద్యా డిగ్రీల మాదిరిగానే ఉంటాయాని చెప్పారు. విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడానికి పారిశ్రామిక శిక్షణా సంస్థలతో పాటు ఐటీఐలు స్థాపించినట్లు చెప్పారు. అనంతరం ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు మాట్లాడుతూ ఐటిఐలో విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇంజనీరింగ్ మరియు నాన్-ఇంజనీరింగ్ ట్రేడ్లలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం వలన ఐటిఐ కోర్సులు గ్రామీణ విద్యార్థులలో బాగా ప్రాచుర్యం పొందినట్లు చెప్పారు. అనంతరం ఆయా ట్రేడ్ లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తులసిరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఐటిఐ కళాశాల తరుపున తులసి రెడ్డి కి అధ్యాపకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ అధ్యాపకులు చంద్రశేఖర్, ఉత్తమారెడ్డి, ప్రభాకర్ నాయుడు, వెంకట రెడ్డి, మార్కయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోదండరాముని సేవలో హైకోర్ట్ సీనియర్ న్యాయవాది మోపూరి హరిశ్చంద్ర

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ప్రఖ్యాత ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయాన్ని బుధవారం ఉదయం హైకోర్ట్ సీనియర్ న్యాయవాది మోపూరి హరిశ్చంద్ర గారు సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వీణ రాఘవాచార్యులు గారు సంప్రదాయ ఆలయ మర్యాదలతో అతిథిని స్వాగతం పలికారు ఈ దర్శన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, భాకరాపేట టిడిపి నాయకులు పుత్తా ఎల్లయ్య, ప్రముఖ బిల్డర్ గుగ్గిలం శంకర్ తదితరులు పాల్గొన్నారు. వారు కోదండరాముని కృపకు న??స్తకమై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తితో నిండిన ఈ దర్శన కార్యక్రమం అత్యంత శుభకరంగా ముగిసింది.

## బీటెక్ రవి ని కలిసిన జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ని మర్యాద పూర్వకంగా కలిసినట్లు వేంపల్లె మండలం ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. బీటెక్ రవి ని కలిసి శాలువా, పూలదండలతో సత్కరించినట్లు తెలిపారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ వేంపల్లి మండలం అభివృద్ధి పైన ఆయనతో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్న కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని అన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, వాహన మిత్ర, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం తీసుకెలుతోందని పోతిరెడ్డి చలపతి తెలిపారు. బీటెక్ రవి ని కలిసిన వారిలో మారుతి, నాగ మల్లికార్జున, సూర్య నారాయణ, వెంకటేష్, బాబు, శేఖర్, మోహన్, సాయికుమార్, చంద్రమౌళి, యోగి, హరీష్, గురుసాయి, రెడ్డెయ్య తదితరులు ఉన్నారు.

## భాకరాపేట వద్ద బస్సు బోల్తా - ప్రయాణికులకు తృటిలో రక్షణ

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం భాకరాపేట, వద్దా బద్వేలు ఆర్టీసీ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు బుధవారం ఉదయం భాకరాపేట సమీపంలోని కల్వర్టు వద్ద ప్రమాదవశాత్తూ బోల్తా పడింది. వర్షం కురుస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన ప్రయత్నంలో సేఫ్టీ వార్ లేకపోవడంతో బస్సు అదుపుతప్పి కాల్వలోకి జారిపడినట్టు ప్రయాణికులు వెల్లడించారు బస్సులో ప్రయాణిస్తున్నవారికి స్వల్ప గాయాలు తగిలాయి అని అధికారులు తెలిపారు ఘటన జరిగిన వెంటనే సమీపంలో ఉన్న 11వ బటాలియన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తక్షణ చర్యలు చేపట్టారు. బస్సులో ఉన్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసి, ధైర్యం చెప్పారు గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్కి తరలించారు ఈ ప్రమాదంపై సిద్ధవటం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఈ మార్గంలో గతంలోనూ అనేక ప్రమాదాలు సంభవించినప్పటికీ సంబంధిత అధికారులు ఇంతవరకూ ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదని, కాల్వ పరిసరాల్లో భద్రత చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి


ప్రజాభూమి, పులివెందుల



రైతులు పండించే పంటలలో యూరియా వాడకుం డా తగ్గించాలి అని మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రంగాపురం గ్రామంలో పవన్ కుమార్ రెడ్డి అనే రైతు పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందు గా ప్రభుత్వం ఉచితంగా అందించిన కందులను రైతుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంది పంటలు తెగుళ్లు పురుగుల యజమాన్యపు పద్ధతుల్లో మెలకుల గురించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద రంగాపురం గ్రామంలో 75 మంది రైతులకు ఉచితంగా కందులు పంపిణి చేసినట్లు తెలిపారు. రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేపించుకోవా లని తెలిపారు.రైతులు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. అధికంగా యూరియా వాడటం వల్లకలిగే నష్టాలను వివరించారు. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రామాం జులు చీని పంటకు సత్తవ కోసం ఘనజీవామృతం తయారీ డెమోగా చేయడం జరిగింది. ఇది 6 నెలలు నిలువ ఉంటాది ఏ పంటకైనా పంట పెట్టే ముందు పెట్టిన తర్వాత మొక్కలు భూమి సారవంతం పెరిగి మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది బీటీఎం రాజారెడ్డి, రమాదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుభాన్ బి, మోడల్ మేకర్ యామిని లత, ,జయలత, ముని లక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు హాజరయ్యారు.

## కోదండరాముని సేవలో హైకోర్ట్ సీనియర్ న్యాయవాది మోపూరి హరిశ్చంద్ర

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ప్రఖ్యాత ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయాన్ని బుధవారం ఉదయం హైకోర్ట్ సీనియర్ న్యాయవాది మోపూరి హరిశ్చంద్ర సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వీణ రాఘవాచార్యులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో అతిథిని స్వాగతం పలికారు ఈ దర్శన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, భాకరాపేట టిడిపి నాయకులు పుత్తా ఎల్లయ్య, ప్రముఖ బిల్డర్ గుగ్గిలం శంకర్ తదితరులు పాల్గొన్నారు. వారు కోదండరాముని కృపకుప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తితో నిండిన ఈ దర్శన కార్యక్రమం అత్యంత శుభకరంగా ముగిసింది.

## అడ్డగోలుగా రోడ్డు నిర్మాణ పనులు ప్రజలకు ఉపయోగం లేని డ్రైనేజీ పనులు నిలిపివేయాలి సిపిఐ డిమాండ్

### రాష్ట్రంలో ఎక్కడలేని విధముగా పోరుమామిళ్ల రోడ్డు డివైడర్ పనుల కొలతలు చూపుతున్న అధికారులు సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల



ఒకపక్క రెవిన్యూ అధికారులు మరోపక్క ఆర్ అండ్ బి అధికారులు ఒకరిపై ఒకరు స్పష్టత లేని రోడ్డు డివైడర్ డ్రైనేజీ పనులు నిలిపివేయాలి సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు సిపిఐ బృందంతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని రోడ్డు పనులు అడ్డగోలుగా, రకరకాల కొలతలలో రోడ్డు ఎక్కడ నిర్మిస్తున్నారో డివైడర్ ఎక్కడ వేస్తున్నారు. డ్రైనేజీ నిర్మాణం ఎలానో అర్థం కాకుండా పోయింది. ఈ నిర్మాణంలో ఆంతర్యం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్టు ఏ ఈ ,డి ఈ లు ఆర్భాటం చేయడం తప్ప , కొలతలు వేసి మార్కింగ్ చూపించినంత వరకు రోడ్డు పనులు చేయకపోవడం దారుణంగా మారిన ఆర్ అండ్ బి రోడ్డు అధికారులు ఉన్నారు

రోడ్డు వెడల్పు యంతో పార్కింగ్ ప్రదేశం ఎంతో అర్థం కావడం లేదు. డ్రైనేజీ పార్కింగ్కు రోడ్డుకు సేకరించిన స్థలం వెడల్పు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా ఉంది. పార్కింగ్ ప్రదేశం ఎక్కడో తోపుడు బళ్ళు ఎక్కడ పెట్టుకోవాలో వాహనాల పార్కింగ్, జీపుల స్టాండ్, పండ్లు పూల దుకాణాలు, చిరు వ్యాపారుల అంగళ్లు మొదలగు వాటి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. రోడ్డు నిర్మాణానికి ఇచ్చిన కొలతల పై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం ఉంది. కొలతలను అనుసరించి మిద్దెలు ఎన్ని పగలగొట్టారో, ఇంకా రోడ్డుపైనే ఉన్న రూముల పరిస్థితి ఏంటో ఈ విధంగా అడ్డకులు రోడ్డు నిర్మాణాలు జరుగుతూ ఉండడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు అంతు చిక్కడం లేదు. జిల్లా అధికారులు దీనిపైన చొరవ తీసుకుని అర్థవంతంగా సక్రమంగా రోడ్డు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని సిపిఐ మండల సమితి పోరుమామిళ్ల కోరుకుంటున్నది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సలమాల చెన్నయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, మండల నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్ రెండవ బ్యాచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల ప్రాంతంలో మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథాశ్రమం, వృద్ధాశ్రమం, మధ్యాహ్నం భోజన పథకం, వైద్య సేవలు వంటి ఎన్నో సమాజ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ క్రమంలోనే ఆరు నెలల క్రితం బ్రయాన్స్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి విజయవంతంగా 20 మంది మహిళలకు శిక్షణ పూర్తి చేయడం జరిగింది. వారికి ఉచిత కుట్టు మిషన్లు, ట్రైనింగ్ సర్టిఫికెట్లు రాజకీయ ప్రముఖుల ద్వారా ప్రధానం చేయడం జరిగింది. రెండవ బ్యాచ్ 20 మంది మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డీసీ గోవింద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరం మదర్ థెరెసా ఫౌండేషన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి స్థాపించగా దినదినాభివృద్ధి చెందుతూ మన ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం, కొనసాగించడం చేస్తున్నారని ప్రతి కార్యక్రమంలో నా ప్రోత్సాహాన్ని అందిస్తున్నానని తెలియజేస్తూ ఇంకా ఎక్కువ మంది మహిళలకు ఆర్థిక స్వాలంబన ఏర్పడేలా ఇంకా మంచి మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఎంటిఎఫ్ నిర్వాహకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, అమితారెడ్డి, ప్రజల రెడ్డిలను మనస్పూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ లు సి భాషా, చెన్ను రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, టేకుర్పేట సర్పంచ్ రమణారెడ్డి, రాజకీయ ప్రముఖులు రాజీవ్ భాషా, రాళ్లపల్లి నరసింహులు, రుద్రవరం ప్రసాద్, జల్లి చినరాయుడు, సిద్ధమూర్తి రాజారెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, సాయి నారాయణరెడ్డి, బైరెడ్డి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కృషివలుడు ప్రధాని నరేంద్ర మోడీ


### - మొక్కలు నాటి, వృద్ధులకు అన్నదానం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రపంచ దేశాల్లో భారత్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా, దేశాన్ని విశ్వగురువుగా ఖ్యాతి తెస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, నిత్య కృషి వలుడని బీజేపీ అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కొనియాడారు. పీఎం నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటుతో పాటు మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను శ్రీకారం



చుట్టారని, అంత్యోదయ స్ఫూర్తితో వీటిని అమలు చేస్తున్నారన్నారు. సామాన్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గించారన్నారు. అలాగే అపరిష్కృతమైన వివిధ సమస్యలను పరిష్కారించారని, అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ శక్తి సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, సునీల్, చంద్ర, రవి, శివకృష్ణ, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కర్త డా.హరీష్, శ్యామ్, దేవా, మల్లికార్జున, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 18, సెప్టెంబర్ 2025

# ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం...

- ఈవీఎం లతో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ఎన్ డి ఏ కూటమి
- బ్యాలెట్ బాక్స్ అవసరాన్ని ప్రజల్లో చైతన్యం చేయాలి
- డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : తిరుపతి నగరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో, నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓట్ల చోరీ పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఏ విధంగా ఓట్ల దొంగతనానికి పాల్పడుతుంది అనే అంశాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో బ్యాలెట్ బాక్స్ ఓటింగ్ అవసరాన్ని ప్రజలకు చైతన్యం చేసే విధంగా ఉద్యమం కొనసాగించాలని నిర్ణయించారు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రాజ్యాంగం వల్ల లభించింది. కానీ ఎన్ డి ఏ కూటమి ప్రజల ఓట్లను గౌరవించడం లేదు. ఈవీఎం లతో ఓట్ల చోరీ చేసి తమకు అనుకూలంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకుంటుంది. ఇది ప్రజాస్వామ్యాన్ని కూని చేసే కుట్ర. కాంగ్రెస్ పార్టీ దీని పై న్యాయం జరిగే వరకు పోరాడుతుంది అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ మురళి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, సర్వేపల్లి సమన్వయకర్త బల్ల హరి, శ్రీకాళహస్తి సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, గూడూరు సమన్వయకర్త భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, సీనియర్ నాయకులు శివశంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, ఓబీసీ సెల్ అధ్యక్షులు బాలరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, కేకేసి జిల్లా ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత ప్రధమ పౌరుడి 75వ డైమండ్ జూబ్లీ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ శరవణ స్వీట్స్ అండ్ బేకరి అధినేత బిజెపి నాయకులు ఆర్ మురళి, మరియు బిజెపి టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు. వరదయ్య పాలెం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టిన రోజు సందర్భంగా వెన్నతో తయారు చేసిన స్పెషల్ కేక్ కట్ చేసి పేదలకు పంచ పెట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ శరవణ స్వీట్స్ అండ్ బేకరి అధినేత వరదయ్యపాలెం బిజెపి నాయకులు ఆర్.మురళి మాట్లాడుతూ..ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడు, నవ భారత నిర్మాత, విజయవంతమైన ప్రధాన సేవకుడు, నరేంద్ర మోడీకి తన పుట్టిన రోజు సందర్భంగా నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మరియు సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో ప్రధాన మంత్రి మోదీజీ అన్ని వర్గాల అభ్యున్నతికి మరియు స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణ లక్ష్యాన్ని సాధించడానికి అనేక విప్లవాత్మక చర్యలు తీసుకున్నారు. మీ దార్శనిక నాయకత్వంలో మన దేశం యొక్క ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మీ సమర్థవంతమైన మార్గదర్శకత్వం మనందరికీ, లక్షలాది మంది బిజెపి కార్యకర్తలకు ప్రేరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దిలీప్ రాయల్, మాట్లాడుతూ..ప్రధాన మంత్రి స్థానంలో భారత ప్రజలకు ఓ మంచి నాయకుడు గాను సేవకుడు గాను సేవలందించే ఒకే ఒక్కడే మనం నరేంద్ర మోడీ అయన సేవలు భారతదేశంకు ఒక వరం అని కొనియాడారు. మాజీ మండల అధ్యక్షులు పురుషోత్తం ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు సిద్దలయ్య, జనసేన నాయకుడు తడ శ్రీనివాసులు, టిడిపి నాయకులు మునుభూషణఅమ్మ, భారతమ్మ, సురేష్ రెడ్డి, మిర్చి మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

## హిమతనయకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కూరపాటి గోవిందరాజు సతీమణి కూరపాటి హిమతనయ ఆకస్మిక మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం వారి పార్థివదేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మాజీ శాసనసభ్యులతో పాటు గఫూర్, బాబు, శ్రీవారి సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, సాధన మున్నారాయల్, బుల్లెట్ జయశ్యామ్, తీగల చిన్న తదితరులు సంతాపం తెలిపారు.

## పిఎసిఎస్ అధ్యక్షుల సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు : మండలంలోని ఏర్పేడు పిఎసిఎస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ రెడ్డి, కాపు గున్నేరు పిఎసిఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బత్తి రెడ్డిలను పట్టణ టిడిపి అధ్యక్షులు జి. విజయ్ కుమార్ బుధవారం సన్మానించారు.. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కోశాధి కారి కంతా రమేష్, మాజీ యువత అధ్యక్షుడు గుప్తా విజయ్ నాయుడు, హిమత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి తగిన స్థానం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టి, రైతులకు సహాయం అందిస్తూ మంచి పేరు తెచ్చుకోగలరని కోరారు...

## మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు ఆర్సి ఇంచార్జి
తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని అమ్మదయ వృద్ధాశ్రమం నందు కేక్ కట్ చేసి మరియు పండ్లు ఫలహారాలు వృద్ధులకు అందజేసిన బీజేవైఎం నాయకులు. భారతీయ జనతా యువమోర్చా గూడూరు మరియు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలను స్థానిక గూడూరు పట్టణంలోని జనార్దన్ రెడ్డి కాలనీలో అమ్మదయ వృద్ధాశ్రమం నందు కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు ఫలహారాలు కేకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ నాయకుడు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వృద్ధాశ్రమంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని గొప్ప దేశంగా నడిపించేందుకు నిరంతరం నరేంద్ర మోడీ తప్పిస్తున్నారని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం ప్రపంచంలో ముందుకు వెళ్తుందని ఆయన తెలియజేశారు. బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చిన్న వసంత్ చైతన్య యశ్వంత్ కిరణ్ ప్రదీప్ నవీన్ మరియు వృద్ధాశ్రమం ఇన్చార్జి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు...



# మోడీ జన్మదినం రక్తదాన శిబిరం

- సేవా పక్షోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తిలో 217 మంది రక్తదానం
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో నిర్వహణ





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో నిర్వహించగా, మొత్తం 217 మంది రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, డి.ఎం.హెచ్.ఓ బాలకృష్ణ నాయక్ సమక్షంలో, మొదటగా కోలా ఆనంద్ స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహణలో తిరుపతి రుయా హాస్పిటల్, గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ శ్రీకాళహస్తి, రక్షణ బ్లడ్ బ్యాంక్ సహకరించాయి. కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ మురళీకృష్ణ, మెడికల్ ఆఫీసర్ మధు, సిబ్బంది ఉమాదేవి, మణేమ్మ, జయ బాలాజీ, తాజిద, సుభాష్ కీలకంగా పనిచేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, జిల్లా పదాధికారులు బి.డి. బాలాజీ, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండేటి గోపాల్, శాగణం శైలజ, మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్, తిరుమల శెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి సీనియర్ నాయకులు పుల్లయ్య నాయుడు, కోలా గోవర్ధన్, గరికపాటి రమేష్ బాబు, కూనాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, అమర్నాథ్, ప్రజ్ఞ శ్రీ, ఉమాసింగ్, వాసు యాదవ్, మోదుగుల నాగరాజు, పుణ్యం ఢిల్లీ కుమార్, చందు రాయల్ పాల్గొని శిబిరానికి ప్రోత్సాహం అందించారు. యువ మోర్చా నుంచి తానికొండ్ల భరత్ నాయుడు, కుర్రకాలువ వేణు, యతీష్, ఆనంద్ బాబు, రవి రాయల్, చోటు, సుబ్బయ్య, ఆకుల విజయ్, ధనుష్, మునిరాజా, బాలాజీ, పవన్ తదితర యువకులు రక్తదానంలో పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా అన్నదాన సేవ

### డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో విశేషంగా జరిగిన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ, అమరజ్యోతి కళ్యాణ మండపం వద్ద బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, పాల్గొన్నారు. అన్నదానం కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలతో పాటు యువత, మహిళలు, వృద్ధులు విశేషంగా హాజరై మోడీ పై తమకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నుద్దేశించి డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. సాధారణ కుటుంబం నుండి ఎదిగి దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్న మోడీ నిరాడంబరతకు, ప్రజాసేవకు ప్రతీక. ఆయన జీవితం మొత్తం పేదల కోసం, రైతుల కోసం, యువత కోసం, మహిళల అభ్యున్నతి కోసం అంకితం అయింది. ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలు కోట్లాది ప్రజల జీవితాలను మార్చాయి అని కొనియాడారు. మోడీ శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించేందుకు నిరంతర కృషి చేస్తున్నారని ఆయన నాయకత్వం వల్ల ప్రపంచ వేదిక పై భారత్ గౌరవనీయ స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. ప్రజా సేవ పట్ల అచంచల విశ్వాసం కలిగిన మోడీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను అనుసరించి దేశాభివృద్ధి పథంలో నడవాలని డాక్టర్ చంద్రప్ప పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు డాక్టర్ చంద్రప్ప చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ మోడీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, హెల్పింగ్ హాండ్ స్ వ్యవస్థాపకులు మునీర్ భాష, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, అరుణ, లతా, పోలింగ్ బూత్ సభ్యులు జ్యోతి, రవళి, కళ్యాణి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, తదితరులు పాల్గొన్నారు...

## విశ్వకర్మ మొట్టమొదటి వాస్తు శిల్పి - డి ఆర్ ఓ నరసింహులు

### -విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డి ఆర్ఓ నరసింహులు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: విశ్వకర్మను మొట్టమొదటి వాస్తు శిల్పగా భావిస్తారనీ డిఆర్ ఓ నరసింహులు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరములో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి అధికారితో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డి ఆర్ఓ నరసింహులు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సృష్టికి ముందే విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను సృష్టించారని, మొట్టమొదటి వాస్తు శిల్పగా వారిని భావిస్తారని తెలిపారు. మన రాష్ట్రం కంటే ఉత్తరాంధ్ర రాష్ట్రంలో విశ్వకర్మ కు ప్రాముఖ్యత కలిగి ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు. విశ్వకర్మ జయంతిని ప్రతి ఒక్కరు పూజించడం వలన మంచి జరుగుతుందన్నారు. కుమ్మరి, వడ్రంగి కంచు, శిల్పి, స్వర్ణకారుడు తదితర వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేలా ఎనలేని కృషి చేశారని, ప్రతి ఒక్కరు విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొనీ సన్మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ ఓ, సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రికి టిటిడి చైర్మన్, ఈవో ఆహ్వానం




ప్రజాభూమిప్రతినిధి – తిరుమల
ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభం కానున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యురాలు జానకి దేవి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. బుధవారం ఉదయం వెలగపూడిలోని క్యాంప్ కార్యాలయంలో వారు ముఖ్యమంత్రిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్, ఈవో, అదనపు ఈవో ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలను అందించారు. తరువాత వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్, ఈవో ముఖ్యమంత్రికి వివరించారు.

## అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి
అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల అనంతరం స్నపన తిరుమంజనం చేపట్టారు. సాయంత్రం శ్రీవారిని తిరుచ్చి పైకి వేంచేపు చేసి సమర్పణ చేపట్టారు. అనంతరం తిరువీధి ఉత్సవం నిర్వహించారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాల అనంతరం పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. 18వ తేదీ గురువారం స్వామి వారికి పవిత్ర సమర్పణ చేపడుతారు. సాయంత్రం తిరువీధి ఉత్సవం చేపడుతారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. 19వ తేదీ గురువారం ఉదయం ఏకాంతంగా శ్రీవారికి, శ్రీ పద్మావతీ అమ్మవారికి, శ్రీ ఆండాళ్ అమ్మవారికి అభిషేకం చేస్తారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల తర్వాత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి తిరువీధి ఉత్సవం, రాత్రికి పలు వైదిక కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి, కుంభబింభం వేంచేపు, కళవాహన విశేష నివేదన, అర్చక బహుమానంతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు, అర్చకుల, భక్తులు పాల్గొన్నారు.

## జెండా పండగ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాస్ దసరా అధ్యక్షతన జెండా పండగ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెండా పండగ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు. సిఐ మాట్లాడుతూ..ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డీజేలు, బాణసంచా, అసభ్య నృత్యాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పండగను శాంతి యుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు తప్పని సరిగా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. జెండా పండగ విజయవంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సిఐ దసరా సూచించారు...

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

గురువారం 18, సెప్టెంబర్ 2025


## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భారీ ఎత్తున కేక్ కటింగ్





ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా గూడూరు అర్బన్ మండలం ఎన్ఆర్ పేట బిజెపి కార్యాలయం నందు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగముగా భారీ ఎత్తున కేక్ కట్ చేయటం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కే.దయాకర్ మాట్లాడుతూ..సేవ వక్షోత్సవాలు నరేంద్ర మోడీ జన్మించిన ఈ రోజు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు నగరంలో బూతు స్థాయి నుండి శక్తి కేంద్రం వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, సీనియర్ బిజెపి నాయకులు, నగర బిజెపి కమిటీ సభ్యులు పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ సర్వతో ముఖాభివృద్ధి బాటలో దేశాన్ని కొన్ని శిఖరాలకు చేర్చిన మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో మనము ఘనంగా జరుపుకోవడం మన అదృష్టం. సమాజంలోని పేద అనగారిని మరియు అట్టడుగు వర్గాల అభివృద్ధికి ప్రధానమంత్రి నాయకత్వంలో అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సేవా పరమో ధర్మః స్ఫూర్తిగా ప్రతిగా నిలిచే ఈ కార్యక్రమాలలో సాటిలేని ఆయన వ్యక్తిత్వము ప్రతిబింబస్తుందని మాట్లాడటం జరిగింది. ఈ మధ్య కాలంలో పాకిస్తాన్ తీవ్రవాదులు తుపాకి గుండులుతో మన భారతదేశ ప్రజలను కాశ్మీర్లో కాల్చడం జరిగినది. ఆ సంఘటన ప్రతీ కారముగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాన్ని మొదలు పెట్టి పాకిస్తానికి సింధు జలాలను ఆపించి ఆ ముష్కర తీవ్ర వాదులను హతముందించి ప్రపంచ దేశాలలో తిరుగులేని నాయకుడిగా ఎదగడం జరిగినది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుయుక్తులను ఎండగట్టి ప్రక్క దేశమైన చైనా, జపాన్, రష్యా, అన్ని దేశాలతో మిత్రత్వముతో ముందుకు పోవాలని, ట్రంప్ మన స్థిమితంలేని ఆగడాలను ఎండగట్టి ప్రపంచ దేశాలకు ఒక శాంతియుత సందేశాన్ని పంపిన మన ప్రియతమ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సంతోషకరముగా జరుపుకోవడం మన అదృష్టమని తెలియపరిచారు. బిజెపి నగర మాజీ అధ్యక్షులు, తిరుపతి జిల్లా ఎర్రిగుట్టు మెంబర్ ఆరికట్ల బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా దాదాపు 14 సంవత్సరములు నరేంద్ర మోడీ పని చేయడం జరిగినది. బిజెపి, ఆర్ఎస్ఎస్ అధినాయకత్వం మోడీని ప్రధానిగా నిర్ణయించారు. మూడు సార్లు ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నెహ్రూ తర్వాత ఆ ఘనత మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీకి దక్కినది అని అన్నారు. మోడీ తల్లిదండ్రులు..తల్లి హీరాబిన్ మోడీ, తండ్రి దామోదర్ దాస్ మోడీలకు మూడో సంతానము. 1950 సెప్టెంబర్ 17న గుజరాత్లో మోడీ జన్మించారు. రాజనీతి శాస్త్రంలో ఎంఏ పట్టా పొందారు. విద్యార్థి దశలో ఆర్ఎస్ఎస్ లో చేరి గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎస్ఎస్ శాఖలను విస్తరింప చేయుటము చిన్న వయసులోనే జరిగినది. మొదట తన గురువు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ లో ప్రవేశించినారు. 17వ వయసులో దేశ పర్యటనలో భాగంగా మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ బీహార్ మీదగా పశ్చిమ బెంగాల్, డార్జిలింగ్ వరకు ప్రవేశించి పశ్చిమ బెంగాల్ కలకత్తాలో శ్రీ రామకృష్ణ మఠంలో సన్యాసం తీసుకోవాలని అక్కడ నిబంధనలు అంగీకరించక పోవడంతో తిరిగి బీహార్ మీదగా ఉత్తరప్రదేశ్ లోని ఆల్మోర్లో రామకృష్ణ మఠంలో చేరి తన 17వ సంవత్సరం నుంచి 20 సంవత్సరాలు వరకు ఉత్తర భారత దేశంలో ముఖ్యమైన ప్రదేశంలో ప్రకటించారు. అహ్మదాబాద్ లో తన మేనమామ ఆర్టీసీ క్యాంటిన్లో పని చేస్తూ ఆర్ఎస్ఎస్ క్లాసులకి వెళ్లేవాడు. అనదే కాలంలోనే అహ్మదాబాద్ నగర సంగచాలిక్ బాధితులు గొప్పగా నిర్వహించారు. బిజెపిలో చేరి అహ్మదాబాద్ పురపాలక ఎన్నికలలో ఘన విజయం సాధించిన మహా గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ. అగ్ర నాయకులు దిష్టిలో పడి అప్పుడు జాతీయ అధ్యక్షులుగా ఉన్న ఎల్కే అద్వానీ ప్రోత్సాహం కూడా తోడై గుజరాత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగినది. 1990లో ఎల్కే.అద్వానీ తలపెట్టిన అయోధ్య రథయాత్రకు గుజరాత్ బాధ్యతగా 1992 మురళి మనోహర్ జోషి తలపెట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ ఏకతా రథయాత్రకు అన్ని తానై వివరించిన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ. ఉత్తర భారత దేశంలో హిమాచల్ పంజాబ్ హర్యానా స్టేట్ లకు ఇన్చార్జిగా నియమించారు. 1998 గుజరాత్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి కేసు బై పటేల్ ని ముఖ్యమంత్రిగా చేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కినది. 2000 సంవత్సరంలో గుజరాత్లో కుచ్చు ప్రాంతంలో భూకంపమ జరిగినది, సరైన సహకారాలు అందించడంలో విఫలమైన కేశవ్ భాయ్ పటేల్ ని తప్పించి 2001 అక్టోబర్ లో ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. 2002 గోత్రాలో శబరిమతి రైలు దహన కాండంలో యావత్ భారతదేశం ప్రతిపక్ష నాయకులు నరేంద్ర మోడీని గద్దె దిగమని చెప్పడం, వెంటనే అసెంబ్లీని రద్దు చేసి 2002 డిసెంబర్ లో జరిగిన ఎన్నికలలో 182 స్థానాలలో బిజెపి 126 స్థానాలు గెలుపొంది దేశంలోనే మొట్ట మొదటి అభివృద్ధి చెందిన రాష్ట్రముగా తీర్చిదిద్దిన మహాయుక్తి నరేంద్ర మోడీ. 2013 కర్ణాటక ఎన్నికల తర్వాత 2014 పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీని ప్రధానిగా నిర్ణయించడం జరిగినది. ఆ ఎన్నికలలో పార్లమెంటులో ఎన్డీఏ కూటమి తరఫున అఖండ విజయం సాధించి 2014 మే 26 తేదీన భారత 15వ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగినది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు, త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, జాతీయ పౌర జాబితా పలు నిర్ణయాలు విధి విధానాలను ఏర్పాటు చేసిన మన ప్రియతమ ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుటం నాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. కరోనా టైములో మన భారత దేశంలో తయారు చేసిన వ్యాక్షన్ ఇంజక్షన్లు ప్రపంచ దేశాలకు సప్లై చేసి కోట్లాది మంది ప్రజల ప్రాణాలను కాపాడిన మహోన్నత వ్యక్తి మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని చెప్పారు. జిల్లా మహిళా నాయకురాలు యంగ్ అండ్ డైనమిక్ లేడీ టైగర్ బిందు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీనీ ఉద్దేశించి వికసిత్ భారత్, పీఎం విశ్వకర్మ పథకము, 80 కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత, ప్రపంచంలోనే అతి పెద్ద ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కార్యక్రమము, రైతు సంక్షేమానికి భరోసా, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, అనేక పథకాల గురించి మాట్లాడారు. టౌన్ ఉపాధ్యక్షులు ఐ.సురేష్ బాబు, గుమ్మడి.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. నారీ శక్తికి కొత్త ఉద్దేశం, ఉజ్వల యోజన, మహిళ హెల్ప్ లైన్ ను, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన సోలార్ సిస్టం గురించి మాట్లాడారు. ఈ జన్మదినం సమావేశంలో నగర అధ్యక్షులు కే.దయాకర్, నగర మాజీ అధ్యక్షులు, తిరుపతి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా మహిళా నాయకురాలు బిందు మహేశ్వర్ రెడ్డి. నగర్ ఉపాధ్యక్షులు ఐ.సురేష్ బాబు, జీవీ.నాయుడు, గుమ్మడి.శ్రీనివాస్ యాదవ్, నీలి ధనుంజయ. నగర ప్రధాన కార్యదర్శులు పర్చూరి.బాలకృష్ణ గౌడ్, ఎం.రవీంద్రబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి వీరుపోయిన వెంకటేష్ యాదవ్, కోవి.భార్గవ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా మాజీ అధ్యక్షులు దాసరి.వెంకటేశ్వర్లు, కటికల సురేష్, బాలమణి, దువ్వూరు.సత్య రెడ్డి, తాటిపర్తి రమేష్, సిహెచ్.వెంకట నిరంజన్, సిహెచ్.శివ, తూపిలి.రమేష్, తూపిలి.లక్ష్మి, భవాని, నాగమణి, వాసు నాయుడు, అక్బర్, స్టూడియో శ్రీను, డి.ప్రసాద్, బక్షు. బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు

### జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం - ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం తెలిపారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఐటిఐ, తడలో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తడ మండలం ఎంపీడీవో శేఖర్ నాయక్, గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ దేవదానం మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ లోకనాథం మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సూళ్లూరుపేట నియోజకవర్గం లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతున్నామన్నారు. జాబ్ మేళాలో హాజరైన అన్ని కంపెనీలకి ఇంటర్వ్యూ హాజరై మీకు నచ్చిన కంపెనీలలో హాజరైన యువతీ యువకులను జాయిన్ అవ్వచ్చన్నారు. అదే విధంగా కంపెనీలలో జాబ్ చేస్తూ యువత నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాకి 10 బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళాకు హాజరు అవ్వగా 237మంది హాజరవ్వగా, 133 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగినదన్నారు. తడ మండలం ఎంపీడీవో శేఖర్ నాయక్ మాట్లాడుతూ జాబ్ మేళాలో హాజరైన హెచ్ఆర్ ప్రతినిధులతో సిఎస్ఆర్ ఫండ్స్ గురించి చర్చించడం జరిగినదన్నారు. గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ దేవదానం మాట్లాడుతూ జాబ్ మేళాలో హాజరైన యువతి యువకులకు మెరుగన్న ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో వర్చువల్ లాబ్స్ ప్రారంభోత్సవం






ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో వర్చువల్ లాబ్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మన పరిసర ప్రాంతంలోని అన్నీ కళాశాలలలో నారాయణ ఇంజనీరింగ్ కళాశాలని వర్చువల్ లాబ్ నోడల్ సెంటర్ గా ఐఐటీ డిల్లీ వర్చువల్ లాబ్స్ వారు ఎంపిక చేశారు. ఇది కళాశాల విద్యా ప్రమాణాలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ప్రధాన రిసోర్స్ పర్సన్స్‌గా శివం యాదవ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్చువల్ లాబ్స్, ఐఐటి ఢిల్లీ, న్యూ ఢిల్లీ మరియు షానీ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనర్, వర్చువల్ లాబ్స్, ఐఐటి ఢిల్లీ, న్యూ ఢిల్లీ వారు పాల్గొని విలువైన శిక్షణ అందించారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు వర్చువల్ లాబ్‌ల సాయంతో ఆన్‌లైన్‌లోనే ప్రాక్టీస్ చేయగలిగే అవకాశం పొందారు. విద్యార్థులు సబ్జెక్ట్ పట్ల అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా ప్రయోగశాల నైపుణ్యాలు అభివృద్ధి చేస్కోనవచ్చు. వర్చువల్ ల్యాబ్‌లు ఏడాది పొడవునా 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. ఐఐటీ ఢిల్లీ మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె.హెచ్. శక్తి మురుగన్ వర్చువల్ ల్యాబ్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.మంజులమ్మ వర్చువల్ ల్యాబ్ ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ మాట్లాడుతూ..మేము 6 సంవత్సరాలుగా వర్చువల్ ల్యాబ్‌లను అమలు చేస్తున్నాము, అనుభవపూర్వక అభ్యాసం పట్ల మా నిబద్ధత మాకు నోడల్ సెంటర్ గుర్తింపును తెచ్చిపెట్టింది.వర్చువల్ లాబ్స్ కోసం ఐఐటీ ఢిల్లీ మరియు నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, గూడూరు మధ్య ఒక అవగాహన ఒప్పందం ఎంఓయూ కుదిరింది. ఈ వర్చువల్ ల్యాబ్స్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించబడటానికి కళాశాల డైరెక్టర్ డా.బి.దత్తాత్రేయ శర్మ, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డా.కె. విశ్వక్సేన రెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి. రవి ప్రసాద్, విభాగాధిపతి డా.వై. నీరజ, మరియు ఇతర అధ్యాపకులు ప్రత్యేకంగా సమన్వయం చేసి, విద్యార్థులకు అనేక ఉపయోగకరమైన విషయాలను పరిచయం చేశారు. వీరందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసి, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు విభాగాధిపతి మాట్లాడుతూ..వర్చువల్ లాబ్స్ వలన విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ సులభంగా లభిస్తుందని, ఇది భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కొత్త అనుభవాన్ని పొందినందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన రిసోర్స్ పర్సన్స్, నిర్వాహకులు, ఏవో కొండారెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులందరికీ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల గూడూరు వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు...


## ఏఎంసి నూతన పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం ఉంటుందని ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయానికి సంబంధించిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా చూసుకుంటామని ఆయన తెలిపారు. రైతులకు కావలసిన ప్రతి అవసరతను మా కూటమీ ప్రభుత్వం దగ్గరుండి వారికి ప్రతిదీ సకాలంలో అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియపరిచారు. రైతులకు మంచి గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తామని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నా పైన నమ్మకముతో నాకు ఇచ్చిన ఏఎంసీ పదవిని సక్రముగా పనిచేసే విధంగా నడుచుకుంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ప్రత్యేక డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న కురుగొండ పిఎసిఎస్ చైర్మన్ దారా అంకయ్య, పెళ్లకూరు మండలం టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, గంజి సుధాకర్ వైస్ చైర్మన్ కిలారి గోపి డైరెక్టర్లు కాటూరు కోటేశ్వరరావు కుచేవాడ పవిత్ర రెడ్డి, తుపాకులు కన్నెమ్మ, సిహెచ్ సుజాత, కామిరెడ్డి కేశవరెడ్డి, సిహెచ్ వేనయ్యే, గోను బాబు, రాపూరు కస్తూరమ్మ, పాలూరు భాస్కర్, బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టమూరు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఉమామహేశ్వరరావు




ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు ఎంపీడీవోగా ఉమామహేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. వాకాడు డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉమామహేశ్వరరావు పదోన్నతి పై చిట్టమూరు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. చిట్టమూరు ఎంపీడీవోగా పని చేస్తున్న మనోహర్ గౌడ్ బదిలీ పై చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరుకు బదిలీ పై వెళ్లారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలను ఎంపీడీవోగా మనోహర్ గౌడ్ బాధ్యతగా, సమర్థవంతంగా పని చేసి మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో విశేష కృషి చేశారు. సమయపాలన, సమన్వయం, సహ ఉద్యోగుల పై అభిమానం, సమస్యల పరిష్కారంలో చొరవ, చురుకుతనం, ఉద్యోగ సేవలో నైపుణ్యం, విధి నిర్వహణలో నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంలా మనోహర్ గౌడ్ సేవలందించారు. మండలంతో విడదీయరాని ప్రజా అనుబంధాన్ని ఏర్పరచుకున్న మనోహర్ గౌడ్ ఎక్కడున్నా పేదల కోసం పని చేయాలని పలువురు కోరారు...

## బిజెపి నాయకులు కోప్పాల సుబ్రహ్మణ్యం అధ్వర్యంలో మోడి పుట్టిన రోజు వేడుకలు

### -ముఖ్య అతిథిగా నాయుడుపేట భార్ అసోసియేషన్ అధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకులు ఆశా చెంచుకృష్ణయ్య



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్

ప్రపంచ మెచ్చిన నేత భారతదేశాన్ని అని విధాలుగా విశ్వ గురువుగా నిలబడ్డానికి తన శక్తి వంచన సెలవు లేకుండా కృషి చేస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం నందు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నాయుడుపేట పట్టణ సమీపం జూలపాలెం గ్రామానికి చెందిన కొప్పాల సుబ్రహ్మణ్యం అధ్వర్యంలో నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నదానం నిర్వహించి కేక్ కట్ చేసి నరేంద్ర మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఓజిలి మండలంలో భారతీయ జనతా పార్టీకి ప్రత్యేక ఓటు బ్యాంకు కలిగించిన నేత నాయుడుపేట పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశ చెంచు కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంచుకృష్ణయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఏకతాటిపై తనపై తన కుటుంబం పై తన తల్లి పై దాడి చేస్తున్న భారతదేశ అభ్యున్నతి తన లక్ష్యంగా దేశ గౌరవాన్ని ఎవరు దగ్గర తలవంచనివ్వకుండా దేశ ప్రయోజనాలే ప్రథమ లక్ష్యంగా సెలవు అనేది లేకుండా తన శక్తి వంచన కృషి చేస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. అనంతరం స్వయంగా అయనా పేదలకు అన్నం వడ్డించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉమ్మడి నెల్లూరు జిల్లా మాజీ ఎస్సీ మోర్చా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బొళ్ళకాయల విజయభాస్కర్, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, పుట్టు వీరయ్య, కె రమణయ్య, పృధ్వి, నాయుడుపేట రూరల్ మండలం మాజీ అధ్యక్షుడు పట్టుకోట రవి బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## తంగేళ్ల పాలెంలో రైతులకు అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు :

మండలం లోని తంగేళ్ల పాలెం ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు కస్టమర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో రైతులకు క్రాప్ లోన్ కింద ఎకరాకు మూడు లక్షల రూపాయలు అందిస్తున్నట్లు వివరించి, సద్వినియోగం చేయాలని సూచించారు. ఖాతా కలిగిన రైతులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేయవలసిందని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు భాస్కర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శ్రీకాళహస్తి బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, సూపర్వైజర్లు మురళీకృష్ణ రెడ్డి, శరత్ కుమార్, సంఘ సీఈవో చిరంజీవి రెడ్డి మరియు సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


## ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

ఆర్ ఎస్ ఎస్ జిల్లా కళాశాల విద్యార్థి ప్రముఖ మన్నూరు మల్లికార్జున ఏబీవీపీ గూడూరు నగర నూతన కమిటి ఎన్నిక. స్థానిక ముత్యాల పేట నందు గల కేశవ నిలయం నందు ఏబివిపి నగర కార్యవర్గ సమావేశం జరిగింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గూడూరు నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ జిల్లా కళాశాల విద్యార్థి ప్రముఖ మన్నూరు మల్లికార్జున మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అతి కొద్ది మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ ఆవిర్భవించింది అన్నారు. కేవలం విద్యార్థుల సమస్యలు మాత్రమే కాకుండా విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందిస్తుంది అన్నారు. జ్ఞానం శీలం ఏకత లక్ష్యంగా విద్యార్థి పరిషత్ తన కార్యక్రమాలను నిర్వహిస్తుంది అని అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మానం సాధ్యమవుతుందని వివేకానందుని చెప్పిన మాటలను ఆదర్శంగా తీసుకొని ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ పాట అని తెలియచేశారు. గూడూరు నగరంలో ఏబీవీపీ అనేక ఉద్యమాలు చేసిందని విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏబీవీపీ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర కార్యదర్శి - శివ చరణ్, సంయుక్త కార్యదర్శులు - హాసిని, యక్సిత, విగ్నేష్, శశిధర్ వైస్ ప్రెసిడెంట్స్ - సామంత్, కీర్తన, అక్షర, కిరణ్, మహిళా కన్వీనర్- ముని లక్ష్మి, మహిళా కో కన్వీనర్ - మీనాక్షి, మీడియా - శివమని, షారుఖ్, సోషల్ మీడియా - ప్రీతి, అబూ భాకర్, ఉద్యమాల కన్వీనర్ - సుప్రీత్. ఈ కార్యక్రమంలో తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సత్యనారాయణ, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు...

## ప్రపంచమే గర్వించదగ్గ మహోన్నత నేత నరేంద్ర మోడీ - మండల అధ్యక్షుడు బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:

భారత దేశ భవితను మార్చిన ఘనత మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కె దక్కుతుందని మండల అధ్యక్షుడు బాలాజీ తెలిపారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను సత్యవేడు పట్టణంలో మండల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలి వద్ద భారీ కేకును ఏర్పాటు చేసి బిజెపి పార్టీ మండల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రపంచంలోనే జిడిపి మూడవ స్థానాన్ని చేరుకునే విధంగా నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారన్నారు. తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధిలో ముందుకు దూసుకెళుతున్నదన్నారు. జీఎస్టీ తగ్గించడం, భారతదేశ మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం, చిన్న మధ్యతరగతి పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు యువతను ప్రోత్సహించడం, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో సుమారు 21 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇది ఏ ఒక్క రాష్ట్రానికి కాదు మొత్తం 29 రాష్ట్రాలకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా చేస్తున్న ఈ ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కె ఘనత దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండారు మోహన్ బాబు, నెల్లూరు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర రెడ్డి శ్రీకాంత్ కుమార్, కార్యదర్శులు రవి, రాజా శెట్టి, యువ మోర్చా పార్థసారథి, గిరిధర్, భువనేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేలాది మంది అభిమానులు, కార్యకర్తల నడుమ డిసిఎంఎస్ చైర్మెన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు అంతిమ యాత్ర

- అంతిమ యాత్రలో పాడే మోసి రుణం తీర్చుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి గౌరవంగా వీడ్కోలు

ప్రజాభూమి ప్రతినిధి - చంద్రగిరి

ఉమ్మడి చిత్తూరు జిల్లా డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ చైర్మన్, చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మంగళవారం వేకువ జామున తమిళనాడులో వనపారంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం జిల్లా రాజకీయ వర్గాలను, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

**పాడే మోసి సోదరుడి రుణం తీర్చుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని**

బుధవారం జరిగిన సుబ్రహ్మణ్యం నాయుడు అంతిమ యాత్రలో వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన భౌతిక



కాయాన్ని మోసి తన సోదరుడి రుణం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ..ఏ పని చెప్పినా ఎందుకు, ఎలా అని అడగకుండా పార్టీకి కట్టుబడి పని చేసిన అసలైన నాయకుడు సుబ్రహ్మణ్యం నాయుడు అని, ఆయన సేవలను స్మరించుకున్నారు. పార్టీలకు అతీతంగా అంతిమ యాత్రలో అభిమానులు పాల్గొన్నారు. చివరి శ్వాస వరకు పార్టీ విధానాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి



ఉన్న సుబ్రహ్మణ్యం నాయుడు పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి వీడ్కోలు పలికారు. పార్టీలకు అతీతంగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. జోహార్ సుబ్రహ్మణ్యం నాయుడు జోహార్ సుబ్రహ్మణ్యం నాయుడు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ అంతిమ యాత్రలో పలువురు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుబ్రమణ్యం నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

# రాపూరులో ఎమ్మార్పీఎస్ ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి - రాపూరు



రాపూరు మండలం పరిధిలోని నవపేట లో ఇటీవల జరుపుకున్న వినాయక చవితి సంబరాలలో దళిత యువకుల పట్ల ఎస్.ఐ దురుసుగా ప్రవర్తించారనే నేపంతో ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం రోడ్డుపై బైఠాయించడంతో.ఆత్మకూరు డి.ఎస్.పి వేణు గోపాల్,సి.ఐ సత్యనారాయణ తో కలిసి దళిత సంఘాల నాయకులతో చర్చలు జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూరిపాక ఉదయ కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,పందిటి అంబేద్కర్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు,చింతకుంట అంకయ్య మాదిగ రాపూరు సైదాపురం కలవాయి మండలాల ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్,పచ్చిగళ్ళ ప్రేమ్ కుమార్ మాదిగ రాపూరు మండల అధ్యక్షులు,మంగళపురి వెంకటేష్ మాదిగ రాపూరు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు,తాడి రాజా మాదిగ ఎమ్మెస్ ఉపాధ్యక్షులు,చింతగుంట శ్రీనివాసులు మాదిగ ఎమ్మెస్పీ అధ్యక్షులు,పచ్చిగల వెంకట రమణయ్య మాదిగ టౌన్ కార్యదర్శి,ఏసిపోగు పెంచలయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి మరియు నవబుపేట గ్రామస్తులు మహిళలు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల కుంబాభిషేకం ... జాతరలో పాల్గొన్న బొజ్జల బృందమ్మ

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు :



మండలంలోని చియ్యవరం గ్రామంలో గ్రామ దేవత వేమలమ్మ అమ్మవారి ఆలయ కుంబాభిషేకం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జల బృందమ్మ అమ్మవారికి సారె సమర్పించి గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. అనంతరం చోడవరం గ్రామ దేవత పోలేరమ్మ తల్లి జాతరలో కూడా బొజ్జల బృందమ్మ పాల్గొని . గ్రామస్తుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు...

# బాధితులకు చంద్రన్న అండ - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- అమరావతిలో 10 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్వీకరించిన ఎమ్మెల్యే
- ప్రభుత్వానికి కొత్తగా 11 సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:



బాదిత కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. బుధవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాష్ట్ర రాజధాని అమరావతిలోని సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి చేరుకొని బాధితులకు సంబంధించిన 11 దరఖాస్తులను అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ బాధితుల కష్టాలను అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ కు వివరించి త్వరగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు విడుదలకు కృషి చేయాలన్నారు. అలాగే గతంలో దరఖాస్తు చేసుకున్న 10 మంది బాధితులకు సంబంధించిన రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వీకరించడం జరిగినదన్నారు. బాధితులను ఆదుకోవడంలో చంద్రన్న ప్రభుత్వం ఎల్లపుడు కృషి చేస్తూనే ఉంటుందన్నారు.

# దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ నేతృత్వంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి కార్యక్రమం ప్రారంభమైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. చిరంజీవి, డాక్టర్ రామకృష్ణరావు (కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి), మాజీ డీసీసీ పంట శ్రీనివాస్ రెడ్డి సూచనలతో, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గంలో సంతకాల సేకరణ చేశారు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ప్రతిరోజూ సంతకాల సేకరణ కార్యక్రమాలు జరుగుతాయని నాయకులు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం ఉత్సాహకరమని షేక్ కరీముల్లా పేర్కొన్నారు.

## క్రీడ పోటీలను ప్రారంభించిన మండల విద్యాధికారి సుబ్రమణ్యం - క్రీడా పోటీలలో ఉత్సాహంగా క్రీడాకారులు

ప్రజాభూమిప్రతినిధి - సైదాపురం



నెల్లూరు జిల్లా సైదాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు అటహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం హాజరై మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు మండల వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు సంబంధించి 6-10 తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు అండర్-14 మరియు అండర్-17 విభాగాలలో వాలీబాల్,ఖోఖో, కబడ్డీ, యోగ షటిల్ ఇతర క్రీడల టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని సైదాపురం మండలంలోని గిద్దలూరు హై స్కూల్ ఎం ఎం ఎల్ డబ్ల్యు ఎల్ స్కూల్ కలిచేడు తురిమెర్ల, ఊటుకూరు, మర్లపూడి, చగణం, సైదాపురం, అనంతమడుగు, ఇతర ప్రైవేటు స్కూల్, పాల్గొంటాయని . స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ షబ్బీర్ తెలియజేశారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోలయ్య,విద్యా కమిటీ చైర్మన్ నీరజ, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, సీనియర్ వ్యాయమా ఉపాధ్యాయుడు జి రమేష్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు డి వాసుదేవ్ కుమార్ పిడి బి సుశీల, పిడి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం

- మహిళ ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి : జిల్లా జాయింట్ కలెక్టర్
- స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు కార్యక్రమాలు : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి- తిరుపతి కలెక్టరేట్: ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. తిరుపతి అర్బన్ నరసింహ తీర్థం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) కార్యక్రమం తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, టి టి డి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లతో కలిసి జిల్లా జాయింట్ శుభం బన్సల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 536 క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మహిళలలో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన





వైద్య చికిత్స లను, రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, కిషోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్సలను అందించడం, గర్భవతులను పరిక్షించి వారికి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళల కు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజున స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన సదస్సులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. నగరంలోని 12 అర్బన్ హెల్త్ సెంటర్లలో మహిళలు, బాలికలకు బిపి, షుగర్, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడమే కాకుండా పోషణ అభియాన్, తల్లీబిడ్డల సేవలు, వృద్ధులకు పరీక్షలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలతో పాటు క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్లు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు, బాలికలు వినియోగించుకోవాల న్నారు. ముందస్తు నిర్ధారణతో క్యాన్సర్ వంటి రోగాలను అధిగమించవచ్చన్నారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్టలను, వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, టిటిడి బోర్డ్ మెంబెర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆరోగ్య కర మైన కంటుం బాలు సాధికారత కలిగిన సంఘాలను నిర్మించడం ఈ కార్యక్రమాల లక్ష్యం అని ఇండియా ఫస్ట్ మన ప్రేరణగా వికసిత్ భారత్ కోసం మన సమిష్టి ప్రయత్నాలను బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్ ( ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ మరియు సేవా కార్యక్రమము నిర్వహించ వలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా వైద్య శాఖ పనిచేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి వసంతబాయి, బి.జే.పి నాయకులు సుచరిత, అజయ్, కార్పొరేటర్లు సి.కే. రేవతి, కల్పన యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తుడా చైర్మన్ - వంద రోజుల్లో మరో సమస్యకు పరిష్కారం

- మామండూరు తుడా లేఔట్ సమస్య పరిష్కారం
- పది రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తూ తుడా చైర్మన్ ని సన్మానించిన కష్టమర్లు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం

రెండేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఇచ్చిన మాటను వంద రోజుల్లోనే నిలబెట్టుకొని వందలాది మంది కస్టమర్ల సమస్యను పరిష్కరించడంతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి అభినందనలు వెల్లవెత్తుతున్నాయి. చంద్రగిరి మండలం మామండూరు లోని తుడా లేఔట్ లో 139 ఫ్లాట్స్ ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ స్థలం 22 ఏలో ఉందని చెప్పకుండా లే అవుట్ వేసి కస్టమర్లకు విక్రయించారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయింది. లేఔట్ స్థలానికి మ్యాపింగ్ కి మధ్య వ్యత్యాసం ఉండడంతో ఫ్లాట్స్ కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే మామండూరు లేఔట్‌లో పర్యటించారు. అక్కడ ఫ్లాట్స్ కొనుగోలు దారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోను, యువ



నాయకులు మంత్రి లోకేష్ తో చర్చించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చొరవతో 22 ఏలో ఉన్న మామండూరు తుడా లేఅవుట్ భూములను 22 ఏ నుంచి తొలగించి కొనుగోలు దారులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా నూతన జీవో తీసుకుని వచ్చారు. బుధవారం తుడా కార్యాలయంలో ఫ్లాట్స్ కొనుగోలు దారులతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తుడా వీసి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సమావేశం నిర్వహించి పది రోజుల్లో రిజిస్ట్రే షన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తమ రెండేళ్ల నిరీక్షణకు తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లోనే డాలర్స్ దివాకర్ రెడ్డి పరిష్కరించడంతో ఘనంగా సత్కరించారు. తుడా వీసి మరియు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ..లాభాపేక్షకన్న ప్రజా శ్రేయస్సే తుడా కర్తవ్యమని స్పష్టం చేశారు. తుడాలో ఫ్లాట్స్ కొనుగోలు చేసిన వారు నష్టపోకుండా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి జీవో తీసుకుని వచ్చి వారి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు...

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు భరోసా : బొజ్జల బృందమ్మ

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు :



మండల పరిధిలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి బొజ్జల బృందమ్మ అందజేశారు . రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అడిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



సహాయనిధి మంజూరు చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తొట్టంబేడు మండల పరిధిలో పదిమంది బాధితులకు మొత్తం రూ. 13,65,289 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. చియ్యవరం గ్రామానికి చెందిన కె. సుబ్బయ్యకు రూ. 40,786, వి. ఏకంబరం భార్యకు రూ. 1,04,979, కాసారం పంచాయతీ గొట్టిపూడి గ్రామానికి చెందిన రాధికాకు రూ. 1,72,105, పెద్ద సింగమాలకు చెందిన వై. రవీంద్ర రెడ్డికి రూ. 1,29,231, పూడి గ్రామానికి చెందిన రామ నాయుడు కు రూ. 46,084, బోనుపల్లికి చెందిన బి. జనార్ధన్ కు రూ. 81,739, కొత్తకండ్రిగకు చెందిన వెంకటసుబ్బమ్మ కు రూ. 40,041 మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో రంగినేని చెంచయ్య నాయుడు, గాలి మురళి నాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, కొన్నలి రమేష్, మల్లీశ్వరి, బాలాజీ రెడ్డి తో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం చేసుకోండి

- పట్టణ ప్రాంతపేదలు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.
- అంగీకార్ 2025 బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి - నెల్లూరు

పట్టణ ప్రాంతాలలో నివసించే పేదలు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో హౌసింగ్ అధికారులతో కలిసి ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 అంగీకార్ 2025 బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ వాసులకు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకం వర్తిస్తుందన్నారు. సొంత ఇళ్ళ లేని పేదలు అక్టోబర్ 31 వరకు దఖాస్తులు చేసుకొని ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2. 0 పథకం లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి వేణుగోపాలరావు, కోవూరు హౌసింగు డి ఇ వెంకటేశ్వర్లు రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం హౌసింగ్ ఎఇ కెసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# అరెస్ట్ అవ్వడం కోసం భూమన తపన

- జగన్ మెప్పు కోసం కరుణాకర్‌రెడ్డి కుప్పిగంతులు
- తండ్రిని అరెస్టు చేయించడానికి అభినయ్‌రెడ్డి కుతూహలం
- సానుభూతి కోసం నాటకాలాడుతున్న భూమన కుటుంబం



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి ప్రెస్ క్లబ్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ నేతలైన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల మాదిరిగానే అరెస్ట్ అయ్యి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మెప్పు పొందేందుకు మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తపన పడుతున్నారు అని తన తండ్రిని అరెస్టు చేయించేందుకు కుమారుడు అభినయ్ రెడ్డి కూడా కుతూహలం పడుతూ సానుభూతి కోసం నాటకాలు ఆడినంతమాత్రాన భూమన కుటుంబాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు అని రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ జి.నర్సింహ యాదవ్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి. మునికృష్ణ, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఏపీయూఐడీసీ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వారు మీడియాతో భూమన అభినయ్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా చేస్తున్న రాద్ధాంతంపై మాట్లాడారు. తొలుత నర్సింహ యాదవ్ మాట్లాడుతూ భూమన కుటుంబం అరెస్టు అవ్వాలని ఉద్దేశపూర్వకంగానే సోషల్ మీడియాలో రాద్ధాంతం చేశారన్నారు. శనీశ్వరుని విగ్రహం వద్దకు వెళ్లి మహావిష్ణువు విగ్రహానికి అపచారం జరిగిందని, తిరుమల ప్రతిష్టతను దెబ్బతీస్తున్నారని విషప్రచారం చేశారన్నారు. దీనికి సంబంధించి మంగళవారం మధ్యాహ్నమే టీటీడీ పాలకమండలి క్షేత్రస్థాయి వివరణ ఇస్తుండగానే భూమన అక్రమ అరెస్టు అంటూ దొంగ నాటకాలకు తెరలేపారన్నారు. దానికి అనుగుణంగా మంగళవారం సాయంత్రం 7గంటలకు ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. ఇదంతా కూడా కేవలం జగన్‌రెడ్డి మన్ననలు పొందేందుకే అని విశదీకరించారు. అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ప్రజల్లో సానుభూతి కోసమే భూమన అభినయ్‌రెడ్డి సోషల్ మీడియాలో విషప్రచారాలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అక్రమాలు, అన్యాయాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందనేది వాస్తవమన్నారు. ఈ విషయంలో అన్ని పార్టీల నాయకులు కూడా భూమనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరా తీస్తున్నారన్నారు. కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం ఎవరినీ ఇబ్బంది పెట్టదని, ఈ విషయంలో చట్టపరంగా భూమన కరుణాకర్‌పై చర్యలుంటాయని అన్నారు. భక్తుల కానుకలు, టీటీడీ నిధులను కాజేసిన చేసిన మిమ్మల్ని ఎందుకు వదిలిపెట్టాలని, మీ అవినీతిని వీటన్నింటికీ సంబంధించి అరెస్టు తప్పదన్నారు. ఇదిలా ఉంటే నిన్న శనీశ్వరుని విగ్రహం వద్ద జరిగిన విషయంపై ఎక్కడా కూడా ఎఫ్ఐఆర్ నమోదవ్వకపోయినా తన తండ్రిని అక్రమంగా అరెస్టు చేసేస్తున్నారంటూ భూమన అభినయ్‌రెడ్డి చేసిన ప్రచారం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందేందుకు పోస్టర్‌లు కూడా సిద్ధం చేయడం విపరీత పోకడలకు నిదర్శమన్నారు. తండ్రిని అరెస్టు చేయించేందుకు కుమారుడికి ఎందుకు అంత కంగారో తెలియడం తెలియడం లేదన్నారు. తండ్రిని అరెస్టు చేసేస్తే సానుభూతి వస్తుందని భ్రమలో ఉన్నారన్నారు. తిరుపతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత భూమన కుటుంబానిదన్నారు. శనీశ్వరుని విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహం అని చూపడం, తిరుమలలో నెయ్యిని కల్తీకి పాల్పడటం, రూ.600 కోట్లతో పనులకు టెండర్లు పిలిచి మీకు నచ్చినవారికిచ్చి కమీషన్లు తీసుకోవడం, స్మార్ట్ సిటీ నిధులు, టీడీఆర్ బాండ్‌ల కుంభకోణానికి పాల్పడటం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. వీటన్నింటికీ మీరు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. అంతేకానీ అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తే ఊరుకోవడానికి గత టీడీపీ ప్రభుత్వం కాదని, అన్నింటికీ లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ ఎన్.మహేష్ యాదవ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగు దేశ భవిష్యత్తుగ నిలుస్తుంది

**- 3 ఎఫ్ కంపెనీ సీఈవో శ్రీ ఆశిష్ గోయంక భరోసా**



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సీ ఇంచార్జి: పామ్ ఆయిల్ సాగు దేశ భవిష్యత్తుగ నిలుస్తుంది అని 3 ఎఫ్ కంపెనీ సీఈవో శ్రీ ఆశిష్ గోయంక భరోసా ఇవ్వడం జరిగినది. మంగళవారం సత్యవేడు నియోజకవర్గంలోని పిట్చాటూరు మండలంలో ఆయిల్ పామ్ సాగుపై రైతుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు కు కంపెనీ సీఈవో శ్రీ ఆశిష్ గోయంక, ఆ సంస్థ హెడ్ కిలారీ శ్రీనివాస్, జి.మ్ శ్రీ విజయప్రసాద్, జోనల్ హెడ్ వెంకట మురళీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో ఆశిష్ గోయంక మాట్లాడుతూ ఇది మొదటి సారి అయినప్పటికీ ఈ ప్రాంతంలో రైతులు ఈ పంటను బాగా సాగు చేస్తున్నారన్నారు. ఇలాగే సాగు విస్తరణ పెరిగినట్లు ఐతే వారి రాబోయేలా కాలం నాటి ప్రణాళికలు వివరించడం జరిగినదన్నారు. పంట కాపుకి వచ్చాక కొనుగోలు చేయడానికి ఆత్మ నిర్భర్ భారత్ ప్రాతిపదికన పామ్ అనే పథకం కింద పామ్ ఆయిల్ సాగు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రైతులలో ప్రోత్సాహనికి ఈ పంట విస్తరణలో భాగంగా చిత్తూరు తిరుపతి జిల్లాలో కొత్త మండలాలను ప్రవేశపెట్టారన్నారు. విస్తరణ పెరగడం ద్వారా పంట కాపు పెరిగి దిగుమతి బిల్లు లు తగ్గి నికర ఆదాయం కలుగుతుందన్నారు. ఈ సంవత్సరం నెల్లూరులోనీ మిల్లు కి 10,000 టన్నులకు సరిపడ గెలల సేకరణ జరిగిందన్నారు. ఆది 15,000 టన్నులకి చేరినట్లు ఐతే మరో ఒకటి రెండు సంవత్సరాలలో ఇక్కడే క్రషింగ్ ప్రారంభానికి ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో ఆయిల్ పామే దేశ భావ్యతు అవుతుంది అని రైతులు ఎప్పుడూ దూరదృష్టితో ఆలోచించాలి అని ఈ పంట విస్తరణ కోసం నేను ఎలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడానికి అయినా సిద్ధమన్నారు. అలాగే ఇక పై రైతులకు రాయితీ పై ఎరువులు ఇచ్చే సదుపాయం కూడా కలిపిస్తాను అని ఇది ప్రభుత్వం జోలికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా జనరల్ మానేజర్ మాట్లాడుతూ ఈ కంపెనీలో 7 రాష్ట్రాల లో వారి కార్యకలాపాలు కొనసాగిస్తుందన్నారు. ఇతర వాటిలా ఇది రైతులు వెన్ను చూపించే పరిస్థితి ఉండబోదు అని భరోసా ఇస్తున్నామన్నారు. పామ్ ఆయిల్ యొక్క సాగు రైతుకే కాకుండా దేశానికి కూడా హితం చేస్తుందన్నారు. అంతేకాకుండా అంతర పంటల సాగుకు హెక్టారుకు రూ.5,250 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ.21,000 రాయితీ ఇవ్వబడుతోందన్నారు. అదనంగా, చాప్ కట్టర్, వర్మీ కంపోస్టు యూనిట్‌లు, వైర్ మెష్‌పై 50 శాతం రాయితీ, అలాగే డ్రిప్ ఇరిగేషన్‌పై 90 శాతం సబ్సిడీ (10 ఎకరాల లోపు రైతులకు) అందుబాటులో ఉందన్నారు. చిన్న ట్రాక్టర్లపై కూడా రైతులు రాయితీ పొందవచ్చు అంతర పంటల సాగు ద్వారా తక్కువ సమయంలో ఆదాయం లభిస్తుందన్నారు. అలాగే పామ్ ఆయిల్ పంట ద్వారా నికర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది అలాగే ఇప్పటికే చానా వరకు రాయితీలని రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్ట్ కార్యదర్శి సతీష్ బాబు ప్రసంగిస్తూ ఇది పంట ఈ మధ్య చాలా ప్రాచుర్యాన్ని సంతరించుకుంటూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనడం జరిగినది.

# పరిశుభ్రత మన జీవనవిధానంలో భాగం కావాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**- పరిసరాల పరిశుభ్రత అందరి ధ్యేయం కావాలి. కమిషనర్ ఎన్.మౌర్య**



ప్రజాభూమి– తిరుపతి నగరం:– పరిశుభ్రత మన జీవనవిధానంలో భాగం కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కారకంబాడి రోడ్డులోని సబ్ రిజిస్ట్రార్ కాలనీలోని పార్క్ నందు పరిశుభ్రత చేపట్టి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య లు ప్రారంభించారు. పార్కులో మొక్కలను ఎమ్మెల్యే, కమిషనర్ నాటారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 లో భాగంగా స్వచ్ఛత హి సేవ ను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు. స్వచ్ఛత అంటే కేవలం చెత్తను తొలగించడం కాదు మన ఆలోచనల్లో, మన జీవన విధానంలో పరిశుభ్రతను అలవాటు చేసుకోవడం అని ఆయన చెప్పారు. పుణ్యక్షేత్రమైన తిరుపతికి నిత్యం వేలాది మంది భక్తులు వచ్చిపోతున్నందున నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. స్వచ్ఛమైన పరిసరాలు ఉంటే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఆయన చెబుతూ ప్రతి ఒక్కరు చెట్లు నాటి సంరక్షించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ త హి సేవ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం మూడు థీమ్ లతో కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. మొదటగా నిరంతరం శుభ్రం చేయని స్థలాలను సుందరంగా తీర్చిదిద్దడం, రెండవది సఫాయి మిత్ర సురక్ష లో భాగంగా పదిరోజుల పాటు పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించడం, మూడవది గ్రీన్ ఉత్సవ్ లో భాగంగా ఈ నెల 20 వ తేదీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పలు ప్రాంతాలను శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. రెండు వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీనర్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మించండి




ప్రజా భూమి ప్రతినిధి – రాపూరు

రాపూరు మండలం పరిధిలో నే మిట్టపల్లి వాగు పై బ్రిడ్జి లేకపోవడం తో పొదలకూరు ప్రధాన రహదారి నుంచి మిట్టపల్లి,కృష్ణారెడ్డిపల్లి,చుట్టుపాలెం, తోసం,నాయనపల్లి సంగం,మునగాల వెంకటాపురం,గునుంచెర్ల గ్రామాలతో పాటు గా సైదాపురం,గూడూరు కి రాకపోకలు వెళ్లాలంటే మధ్యలో ఈ మిట్టపల్లి వాగు దాటాల్సి ఉంది. చిన్నపాటి వర్షం వచ్చినా.కండలేరు కాలువ నుండి తమిళనాడు పోవుటకు వచ్చే నీరు మిట్టపల్లి సమీపంలోనే ఉప్పుట్టేరు చెక్ డ్యామ్ వద్ద నీరు నిల్వ ఉంచినప్పుడు.నీటి సామర్థ్యం పెరగడం తో సప్పటి పైకి నీరు చేరిపోతుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు గా విద్యార్థులకు రాకపోకలు సాగించేందుకు ఈ వాగు దాటాల్సిన పరిస్థితి.మోకాటి లోతు నీళ్ళు నిల్వ చేరడంతో ఈ వాగు దాటాలంటే మహిళలు, చిన్నారులు, వృద్ధులు,ద్విచక్ర వాహనదారుల అవస్థలు వర్ణణాతీతం.రాత్రి వేళల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రాపూరు,పొదలకూరు వైద్యాశాలలకు వెళ్లాలంటే ఆటోలు కూడా రావడం లేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో రోజూ వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.ఉన్నతాధికారులు,పాలకులు స్పందించి మిట్టపల్లి వాగుపై బ్రిడ్జి ని త్వరితగతిన నిర్మించాలని పలువురు కోరుకుంటున్నారు.

# మేరిగ లీలావతమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్

ప్రజా భూమి – ప్రతినిధి – రామచంద్రాపురం

అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్స్ మేరిగ వేణుగోపాల్ రాజు, మేరిగ వాసుదేవ రాజు, మాతృమూర్తి మేరిగ లీలావతమ్మ ఇటీవల మృతి చెందారు బుధవారం తిమ్మరాజు పల్లిలోని స్వగృహంలో లీలావతమ్మ తమ్ముడు న్యాయవాది లీలాకృష్ణ ఆధ్వర్యంలో ఆమె కర్మక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తో పాటు పలువురు ప్రముఖులు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేణుగోపాల్ రాజు, వాసుదేవ రాజు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కోలాటాలు, చెక్క భజనలు, అన్నమాచార్య ప్రాజెక్టు బృందం ఆమూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మేరిగ మధుసూదన రావు, మేరిగ బాలాజీ, మేరిగ డాక్టర్ రాజేష్ కుమార్, డిటి చిన్నబ్బ, మన్మధరావు, కుమారులు వాసుదేవ రాజు, వేణుగోపాల్ రాజు, మేరిగ తారకరాము, ముని భాస్కర్ రెడ్డి, ఓ.మునిరత్నం నాయుడు, తానికొండ నరసింహులు నాయుడు, శాంతి ఆశ్రమం పీఠాధిపతి వెంకట రెడ్డి, కె.శ్యాం ప్రసాద్, యం పరమానందం, రమణమ్మ, బాలాజీ, నాగేశ్వరరావు బంధుమిత్రులు అధిక సంఖ్యలో ప్రజలు ఉత్తర క్రియలల్లో పాల్గొన్నారు...



# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే...



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : పట్టణంలోని కొండచుట్టు రోడ్ గణపతి కాలనీలో నివసిస్తున్న రాధా ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ శాసనసభ్యులతో పాటు నివాళులర్పించిన వారిలో ఉత్తరాజి శరవణ కుమార్, మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ను బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, కార్యదర్శి బాలచంద్ర నేతృత్వంలో కార్యవర్గ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సహకారం అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. తనకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అంటే ఎంతో గౌరవం, అభిమానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ విజయ్ యాదవ్, కో – ఆప్షన్ మెంబర్లు తులసి కుమార్, కృష్ణ యాదవ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...

# చింతవరంలో స్వస్త్ నారీ శశక్త్ పరివార్ అభియాన్



ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు

తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని చింతవరం గ్రామంలో బుధవారం భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ ఎన్ ఏడుకొండలు తన సిబ్బందితో కలిసి స్వస్త్ నారీ శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఎన్ ఏడుకొండలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి, టిబి, మద్యపానం, ధూమపానం, బాల్య వివాహలు పట్ల అవగాహన కల్పించారు అనంతరం ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పోషహకార పదార్థాలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారి బి. సుమ నాయకులు కొమ్మరి సాయిబాబా, మేకల కిషోర్, ఉదయ్ శేఖర్ రెడ్డి, ఉలస వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు

# శ్రీవారిని దర్శించుకున్న రంగం శ్రీమఠం ఆండవన్ ఆశ్రమం ప్రధాన పీఠాధిపతి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల శ్రీరంగం శ్రీమఠం ఆండవన్ ఆశ్రమ ప్రధాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వరాహ మహాదేశికన్ (ఆండవన్) బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు అర్చకులు ఆయనకు ఆలయ మర్యాద సంప్రదాయాల ప్రకారం పాత అన్నప్రసాదం కాంప్లెక్స్ సమీపంలో ఉన్న పవిత్ర అంజూర చెట్టు వద్ద ఆయనకు స్వాగతం పలికారు. తరువాత డిప్యూటీ ఈఓ లోకనాథం స్వాగతం పలికి, అర్చకులు పతిని ఇస్తికాపలా గౌరవాలతో బేడి ఆంజనేయ స్వామి ఆలయానికి తీసుకెళ్లారు. టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ పేష్కార్ శ్రీరామకృష్ణ, పర్పతేయాదార్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు



ప్రజాభూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురం మండలంలో ఈనెల 17 నుండి అక్టోబర్ నెల 1 వరకు స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ తరపున వైద్య శిబిరాలు జరుగుతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని నందనం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన స్త్రీ కుటుంబాన్ని బలోపేతం చేస్తుందన్నారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ శిబిరంలో, చక్కెర, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఐసిడిఎస్ బృందం పోషకాహారం పై సలహా ఇస్తుందని, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు అవసరమైన టీకాలు వేస్తారని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పోలేరమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు : మండలంలోని చోడవరం గ్రామంలో పోలేరమ్మ తల్లి జాతర వైభవంగా జరుగుతుంది ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు స్థానికులు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ప్రత్యేక దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ ఎం వెంకటరమణారెడ్డి, ఎన్ రవీంద్రరెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఢిల్లీ బాబు, మణి నాయుడు, ఎస్ రవీంద్రరెడ్డి, శివారెడ్డి, వంశి, భాను, జగదీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



## రావులపాలెం ఎంపీడీవోగా సుబ్రహ్మణ్యం



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – రావులపాలెం మండల నూతన ఎంపీడీవోగా సిహెచ్. సుబ్రహ్మణ్యం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రామచంద్రపురం మండల పరిషత్తు ఏ.వోగా పనిచేస్తూ పదోన్నతి పొంది ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయనకు అనపర్తిలో ఏవో గా పని చేస్తూ ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన అనుభవం ఉంది. మండలంపై అవగాహన పెంచుకొని పారదర్శకంగా మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయనకు ఎంపీడీవో కార్యాలయ ఏవో కె.మంగతాయారు, సీనియర్ అసిస్టెంట్ కె.శారద, జూనియర్ అసిస్టెంట్ విజయ్ తదితర ఆఫీసు ఉద్యోగులు స్వాగతం పలికి అభినందించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు అలాగే ఎంఈఓ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో విద్యాశాఖ ఉద్యోగులు ఆయనను కలిసి పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు.

## కొత్తపేట నియోజకవర్గ ఎస్సీసెల్ కార్యవర్గ సభ్యుల మొదటి సమావేశం



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – రావులపాలెం తెలుగు దేశం పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు కోనాల అంబేద్కర్ అధ్యక్షతన నియోజకవర్గ ఎస్సీసెల్ నూతన సభ్యులతో మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఈ కార్యవర్గ సభ్యులకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, నియోజకవర్గ ఎమ్మెల్యే తమ ప్రియతమ నాయకులు బండారు సత్యానందరావు కి ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం సభ్యులు పరిచయ కార్యక్రమం చేశారు. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు కోనాల అంబేద్కర్ మాట్లాడుతూ, సభ్యులందరు తమ పరిధిలో గల ఎస్సీ ఏరియాల్లో ఉండే సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చెయ్యాలన్నారు. త్వరలోనే మండల ఎస్సీసెల్ అధ్యక్షులతో కలిసి నియోజకవర్గం స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ విజిలెన్స్ %d% మోనిటరింగ్ కమిటీ మెంబెర్ పాలింగి రవిచంద్ర, పార్టీ సీనియర్ నాయకులు మానుబత్తుల ఆనందరావు పాల్గొనగా, సభ్యులు బుంగ శ్రీనివాస్, నక్కా ఏడుకొండలు, రొట్ట గంగాధర్, దాకే రాముడు, పాలంగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**కూటమి అధికారంలోకి వచ్చాక 19 దఫాలుగా రూ.3.70 కోట్ల చెక్కుల పంపిణీ.**



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు అండగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించడంలో దేశంలోనే ముందున్నారన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కలిపి మొత్తం 40 మందికి రూ.19,64,157లు బుధవారం సహాయంగా అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే 19 దఫాలుగా 474 మందికి రూ. 3.70కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ నెలలో గత పదిహేను రోజుల్లో సహాయనిధి చెక్కుల పంపిణీ జరగడం ఇది రెండవసారని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 8 మందికి రూ.3,24,513లు,రావులపాలెం మండలానికి చెందిన 13 మందికి రూ.6,20,484లు, కొత్తపేట మండలానికి చెందిన 12మందికి రూ.5,83,396లు, ఆలమూరు మండలానికి చెందిన 7గురికి రూ.4,35,764లు మొత్తం 40 మందికి రూ. 19,64,157ల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

ప్రజా భూమి గండేపల్లి.

మండల కేంద్రమైన గండేపల్లి లో బుధవారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు వీరమల్ల సూరిబాబు తెలిపారు. గ్రామానికి చెందిన గుళ్ళ ప్రసాద్ శ్రీమతి స్వర్ణలత దంపతులు పీటల మీద కూర్చుని పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి విశిష్ట పూజలు జరిగినట్లు వేద పండితులు, గ్రామ పురోహితులు దుర్వాదుల సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాజులూరు గ్రామానికి చెందిన గోరి పట్టపు సూర్యనారాయణ వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల సూరిబాబు, పసలపూడి వెంకట్రావు ,ఆదిన బాబూరావు, కర్రి శ్రీనివాస్ ,వీరమల్ల ఏడుకొండలు, దార్ల నరసింహామూర్తి ,తనకు వీర వెంకట సత్యనారాయణ, గడ్డం సోమేశ్వర్ ,గడ్డం సురేంద్ర మరియు మురారి విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు సింగర్ పాలెం విశ్వ బ్రాహ్మణ సభ్యులు గండేపల్లి మహిళా భజన సభ్యులు పాల్గొన్నారు.



## చేదువాడలో ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు

**కొబ్బరి మొక్కలు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు.**

ప్రజాభూమి,కాజులూరు.



భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు, సేవా పక్షోత్సవాలు కార్యక్రమం చేయవాడ గ్రామంలో బిజెపి శ్రేణులు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే జరుగనున్న కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో చేదువాడ గ్రామంలో కొబ్బరి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవ పక్వాడా జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు మండల కన్వీనర్ పోలిశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాల గురించి వివరించారు. మోడీ జన్మదిన పురస్కరించుకుని 15 రోజులపాటు ప్రజలకు సేవ చేయడం ద్వారా శుభాకాంక్షలు తెలియజేయాలని పార్టీ చూచనలుమేరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు, జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు మాట్లాడుతూ స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్, కార్యక్రమాలు వైద్య అధికారుల ద్వారా అన్ని గ్రామాల్లోనూ ఈ 15 రోజులు పాటు జరుగుతాయని ముఖ్యంగా మహిళలకు సంబంధించి పరీక్షలు, ఉచిత మందులు ఇవ్వనున్నారని, ఆరోగ్య పరీక్షలు కూడా చేయనున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైడికొండల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టిరామకృష్ణ, నిమ్మన రాజేష్,, సేవా పక్వాడ్ కో కన్వీనర్ జక్కా శ్రీనివాస్, గుండారావు శ్రీను, సాయి తలాటం అమ్మాజీ, రెడ్డి సత్యనారాయణ, రెడ్డి సత్తిబాబు, కూటమి నాయకులు గుబ్బల నాగేంద్ర పెంకె విష్ణుమూర్తి, పెంకే నరేంద్ర కుమార్, వాసంశెట్టి చినబాబు రెడ్డి శేషగిరిరావు, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

## హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్ క్రింద పరిహారం చెల్లింపులో ప్రతి ఒక్క సభ్యుడు సహకరించాలి.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసులలో బాధితులకు పరిహారం అందించే విషయంలో గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలను కచ్చితంగా అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు."మోటారు వాహనాల చట్టం, 1988" మరియు "హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022" ప్రకారం పరిహారం చెల్లింపులో ప్రతి ఒక్క సభ్యుడు తమ వంతు సహకారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి పేర్కొన్నారు.ఈ సమావేశంలో కొత్తపేట ఆర్.డి.ఒ పి. శ్రీకర్, తూర్పు గోదావరి జిల్లా ఆర్.డి.ఒ ఆర్ .కృష్ణ నాయక్ , రామచంద్రపురం ఆర్.డి.ఒ డి. అఖిల , రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి. రఘువీర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, రాజమహేంద్రవరం ట్రాఫిక్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## కుయ్యేరు- గొల్లపాలెం రోడ్డు కోసం వంటావార్పు.

**జెఏసి ఆధ్వర్యంలో ఆందోళన.**

**దశలవారీగా ఉద్యమం గ్రంథం ఉధృతం చేస్తాం: జేఏసీ నేతలు.**

ప్రజాభూమి, కాజులూరు





కాజులూరు మండలం కుయ్యేరు–గొల్లపాలెం రోడ్డు నిర్మాణం కోసం కాజులూరు మండల ప్రజలు, జేఏసీ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. రోడ్డుపైనే వంటావార్పు నిర్వహించి ఆందోళన చేపట్టారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం కుయ్యేరు–గొల్లపాలెం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. 13 కిలోమీటర్ల దూరం గల ఈరహదారి నిర్మాణం పూర్తి చేయాలని ఎన్నిసార్లు మొరపెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన కారులు గగ్గోలు పెట్టారు.ప్రజాప్రతినిధులు సైతం రోడ్డు నిర్మాణంకోసం హామిఇచ్చిన నెరవేర్చకుండా కాలయాపన చేయడంతో ఆందో ద్వారా తమ నిరసనను తెలియజేశారు . దీంతో మండలంలో పలువురు జేఏసీగా ఏర్పడి ఉద్యమం చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఉదయం నుంచి కాజులూరు కూడలి వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు వంగా శ్రీనివాస్ (రంగా) మాట్లాడుతూ మండలానికి ప్రధాన కూడలి అయిన కాజులూరుకు ఈ రహదారి నిర్మాణం పట్ల ఇటు రాజకీయనాయకులు అధికారులు నిర్లక్ష్యంతో వదిలేసారని అన్నారు. మేము ఎక్కడో అడుగులో బ్రతికినట్లు ఉండని అడవిలో సైతం సరైన రహదారిలో ఉన్నాయని తమ గ్రామానికి రహదారి లేకపోవడం చుట్టుపట్ల చుట్టుపట్ల 26 గ్రామాల ప్రజల చేసుకున్న పాపం ఏంటని ప్రశ్నించారు. వంట వార్పుతో కార్యక్రమం ఆగదని ఇప్పటికైనా రహదారి నిర్మాణ పనులు ప్రారంభించక పోతే నాడు కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం రహదారి కోసం అడ్డగోడ ఎలా కట్టించారో అదే రీతిలో ఇక్కడ కూడా కట్టించేందుకు వెనుకాడబోమని రంగ ఆవేశపూరితంగా మాట్లాడారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు కాజులూరు అంటే భయపడుతున్నారని ఈ రహదారి కోసమే ప్రధానంగా రావడం లేదని అని పేర్కొన్నారు. మరో సభ్యులు శీల గ్రామానికి చెందిన నానాజీ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికే పూర్తిగా అవడం పోవడంతో నిత్యం ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అనేక సందర్భాల్లో యాక్సిడెంట్లు కారణంగా కాళ్ళు చేతులు విరగ్గొట్టుకుని అవిటివారిలా జీవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో సభ్యుడు తమ్మయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కాజులూరుకు మంచి చరిత్ర ఉందని ఇక్కడి నుంచి ఏ ఉద్యమం చేపట్టినా గతంలో మంచి ఫలితాలు వచ్చాయని రాజకీయంగా పలువురు తలరాతలుసైతం మార్చిన ఘన కాజులూరుకు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణమే రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని ఈసందర్భంగా ఆందోళన కారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులతో పాటు గ్రామాల చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.ఈఆందోళన విషయం ముందే తెలుసుకున్న గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ తన సిబ్బందితో నిత్యపహారా కాస్తూ ఇక్కడ రహదారి చోదకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడగలిగారు.

## శిశువు,గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారాలపై అవగాహనా సదస్సు

ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట.



కాకినాడ జిల్లా స్త్రీ మరియు శిశు అభి వృద్ధి సంస్థ పీడీ సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రాజెక్ట్ సి డి పి ఒ ఎమ్. పూర్ణిమ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ ల వారి సంయుక్త సహకారంతో పలు చట్టాలపై, పోషక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్త్రీ మరియు శిశు అభి వృద్ధి సంస్థ, ఐ సి డి ఎస్ జగ్గంపేట ప్రాజెక్టు, ఎం. పూర్ణిమ సహకారంతో సంకల్ప కార్యక్రమం మరియు పోషణ మహోత్సవాలలో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ లో పర్యవ ఫంక్షను హాలు నందు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు, ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు.. నెహ్రూ, రమేష్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమును ప్రారంభించిరి. ఈ సందర్భంగా కార్యక్రమును ఉద్దేశించి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుని గర్భిణీ స్త్రీలు చిన్న పిల్లలు ఆరోగ్యకరంగా ఉండాలనిమరియు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనందకరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఎం ఆర్ ఒ, ఎం పి డి ఒ,ఎం ఇ ఒ మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వాడపల్లి వెంకన్న కు 27 రోజులకు 1.49 కోట్ల ఆదాయం



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి మొత్తం రూ.1,15,09,966లు ఆదాయంగా లభించింది. అన్న ప్రసాదం హుండీల నుంచి రూ.34,11,312 ల ఆదాయం లభించింది. మొత్తం 27 రోజులకు గాను రూ.1,49,21,278 లు ఆదాయంగా లభించినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. నగదు తో పాటు 28 గ్రాముల బంగారం, 2 కేజీల 180 గ్రాముల వెండి కానుకలుగా లభించినట్లు ఆయన తెలిపారు. మొత్తం నాలుగు దేశాలకు చెందిన 45 విదేశీ కరెన్సీ నోట్లు సైతం లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపుకు పర్యవేక్షణాధికారిగా అమలాపురం దేవాదాయ శాఖ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, తనిఖీదారుగా టీటీడీ ఆర్ ప్రసాద్, ఎం సత్యనారాయణ, వెలిచేరు గ్రూప్ శ్రీ దేవాలయాల తదితరులు వ్యవహరించారు. అర్చక స్వాములు, గ్రామస్తులు, పత్రికా ప్రతినిధులు, శ్రీవారి సేవకులు, దేవస్థానం సిబ్బంది, హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమోదీ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, రామచంద్రపురం.

ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవ పక్వాడ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ద్రాక్షారామ బోస్ సెంటర్లో బిజెపి కూటమి నాయకులు కేక్ కట్ చేసి మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు బిజెపి నేతలు పళ్ళు పంచారు.వైద్య కేంద్రంలోను, బోస్ బొమ్మ సెంటర్లో స్వచ్ఛత అభియాన్, మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కర్రి చిట్టిబాబు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్దేవు వెంకటరావు,గంగవరం బిజెపి అధ్యక్షులు చందు,గుర్రాల సత్యనారాయణ, పెయ్యల రాంబాబు, సలాది రామకృష్ణ, సతీష్ నాయుడు, బుల్లిబాబు, తదితర బిజెపి నాయకులు, టీడీపీ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, టీడీపీ మండల అధ్యక్షులు కె. శ్రీను, జనసేన నాయకులు ద్రాక్షారామ పి ఎ సి ఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, అళ్ళ బుజ్జి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హసన్ బాదలో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో మోడీ పుట్టినరోజు వేడుకలు..



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో మండల బిజెపి సేవ పక్వాడ కన్వీనర్, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా సంక్షేమ బాలుర వసతి గృహం, గ్రామ ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛత అభియాన్ నిర్వహించి మొక్కలను నాటడం జరిగింది. సర్పంచ్ పంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మోడీకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ కడుపు రాజేంద్ర, టీడీపీ పంచాయతీ అధ్యక్షులు బొర్రా సూరిబాబు ఆధ్వర్యంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వడ్డిగూడెం కాలనీ గ్రామంలో కేక్ కటింగ్ చేసి అందరికి పంచి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో ఎన్ డి ఏ కూటమి నాయకులు, బిజెపి నాయకులు నోముల రామారావు, తుర్రం వెంకటనారాయణ, సోడి భానుచందర్, లొల్ల సుధాకర్, ముత్యాల నాగేశ్వరావు, టీడీపీ నాయకులు బొర్రా నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రమేష్, బొర్రా ఆది నారాయణ, కోట్ల అప్పాజీ, బురక కన్నారావు, పాయం రామారావు, జనసేన, నాయకులు ములకల సాయికృష్ణ, బాగుల అంజనరావు, ముంజపు సాయి పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677

ప్రజాభూమి



### ఏలేశ్వరం లోని సాయి నగర్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి

## కోవెల వద్ద ఘనంగా పందిరి రాట మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం లోని సాయి నగర్ లో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కోవెల వద్ద దేవీ నవరాత్రుల సందర్భంగా పందిరి రాట మహోత్సవ కార్యక్రమం బుధవారం భక్తులు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ఆచరించడం ద్వారా అమ్మ వారి కృపకి ప్రతి ఒక్కరూ పాత్రులు అవుతారని అందువలన ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోనూ దేవీ నవరాత్రులు నిష్టగా ఆచరించడం వలన గ్రామాలు తద్వారా రాష్ట్రం బాగుంటుందని అన్నారు. కమిటీ సభ్యులతో పాటు, అత్యధికంగా మహిళ భక్తులు పాల్గొన్నారు.

## సిఆర్ వరప్రసాద్ కుటుంభ సభ్యులను పరామర్శించిన చిర్ల

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – కొద్దిరోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన రావులపాలెం గ్రామానికి చెందిన కప్పల వర ప్రసాద్( సిఆర్ ) కుటుంభ సభ్యులను బుధవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పరామర్శించారు. ఈ సందర్బంగా సి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాన బాబ్జీని పరామర్శించిన వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



డా. బి. ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా దేవాంగ ప్రముఖులు, మాజీ చేనేత సహకార సంఘ అధ్యక్షుడు జాన శంకరరావు(బాబ్జీ) ఇటీవల హైదరాబాద్ యశోదా హాస్పిటల్ లో తుంటి బాల్ ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యం గా స్వగ్రామం చేరుకున్న సందర్భంగా ఆయన్ని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వ్యక్తిగతం గా ఇతర పెద్దలతో కలసి, యోగక్షేమాలు తెలుసుకుని,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యం తో సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కాంక్షించారు. అధ్యక్షుడు వూటుకూరి తో పాటు కోనసీమ దేవాంగ ప్రముఖులు చింతా వీరభద్రేశ్వర రావు, కుందెం వంశీ, చింతా నరసింహారావు, కామిశెట్టి సూరన్న, చింతా నందయ్య, గుంటూ పాండురంగడు, చింతా దుర్గాప్రసాద్, బట్టు దుర్గారావు, బళ్ల కోటేశ్వరరావు, చింతపట్ల గంగా సత్యనారాయణ, బీరక వీరభద్రరావు, చింతా సుధాకర్, జాన పార్వతీశం,ఇనుమర్తి నాగరాజు, కందనాల ముత్యాలు, కొండా బాబీ పాల్గొన్నారు.

## కోడి పల్లి లో గర్భవతులకు చీరలు పంపిణీ చేసిన బిజెపి నేతలు

ప్రజాభూమి,లేపాక్షి




మండల పరిధిలోని కోడి పల్లి లో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా గర్భవతులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. హిందూపురం అసెంబ్లీ విశ్వకర్మ కోఆర్డినేటర్ బద్రి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. అనంతరం బద్రీ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అన్ని రంగాల్లో భారతదేశ అభివృద్ధి జరిగిందన్నారు. భారత్లో టెర్రరిజాన్ని రూపుమాపిన ఏకైక ప్రధానిగా మోడీని కొనియాడారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, జాకెట్లు, పసుపు కుంకుమలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నాగభూషణం. మండల ఉపాధ్యక్షులు అరవింద్, నాగార్జున రెడ్డి, కోటిపల్లి పంచాయతీ ఇంచార్జ్ నాగరాజు, ఎంపీటీసీ గంగాధర్, టిడిపినాయకులు నాగరాజు, రాజు, జనసేన బాబు పాల్గొన్నారు.

## సత్తెమ్మ ఆలయ నిర్మాణానికి వేణుగోపాల్ రెడ్డి రూ.లక్ష విరాళం.

ప్రజా భూమి, లేపాక్షి

: మండల పరిధిలోని మామిడి మాకులపల్లి లో గ్రామ దేవత సత్తెమ్మ ఆలయ అభివృద్ధికి కొండూరు వేణుగోపాల రెడ్డి లక్ష రూపాయల ను కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధికి పలుసార్లు తన వంతు ఆర్థిక సహకారం అందజేశానన్నారు. అందులో భాగంగానే సత్తెమ్మ దేవి ఆలయ పునర్నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందజేసినట్లు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వైకాపా మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, శ్రీరామ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## స్త్రీ యొక్క ఆరోగ్యమే కుటుంబానికి బలం

### ముఖ్య అతిధి గా టిడిపి మహిళా నాయకురాలు జ్యోతుల లక్ష్మి దేవి

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట



స్త్రీ యొక్క శక్తి కుటుంబానికి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని టిడిపి మహిళా నాయకురాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోడలు, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి ఐన జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. బుధవారం జగ్గంపేటనియోజకవర్గం, గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జరిగిన స్వస్తనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన ఆమె ప్రారంభించారు. మహిళలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అందిస్తున్నటువంటి వైద్య సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు, టీబీ పేషెంట్లకు లక్ష్మీదేవి చేతుల మీదగా పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. స్త్రీలకు ప్రత్యేకించి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్య సదుపాయం అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు.జిల్లా వైద్యాధికారి పద్మ మాట్లాడుతూ మహిళలను ఆరోగ్యవంతులుగా చేయడానికి ముందస్తుగా కొన్ని ముఖ్యమైన పరీక్షలు నిర్వహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని , వివిధ రకాల వైద్య నిపుణులు గోకవరం ఆస్పత్రికి రావడం జరిగిందన్నారు. ఎన్ సి డీ స్క్రీనింగ్,క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు, గర్భిణీ సంరక్షణ (ఏఎన్ సి), టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్ మరియు మాసిక పరిశు భ్రత, ఏబి డీఎం కార్డులు జారీ, టీబి స్క్రీనింగ్ టెస్టులు, మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు అందించడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యాలు రామలక్ష్మి మాట్లాడుతూ ఏబీడీఎం కార్డుల పేషెంట్లకు అందించడం జరుగుతుందని , ఆధార్ కార్డు లింక్ తో ఈ కార్డు నమోదు చేయబడుతుందని, వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను కార్డు ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా కొత్తగా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన కీర్తి చేకూరి బుధవారం ఉదయం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి ఎంపీ అభినందనలు తెలుపుతూ జిల్లా అభివృద్ధి లో తమదైన ముద్ర వేయాలని సూచించారు. 2027 లో రానున్న మహా గోదావరి పుష్కరాలు నేపథ్యంలో రాజమహేంద్రవరం నగర పరిధిలో, జిల్లాలో సమగ్ర అభివృద్ధి చేయాలని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## స్కూల్ గేమ్స్ లో ప్రతిభ కనపరిచిన జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు: హెడ్మాస్టర్ సుమన

ప్రజా భూమి ధర్మ వరం ప్రతినిధి



ఈనెల 16వ తేదీనజరిగినటువంటి అనంతపురం ఆర్డిటి స్టేడియంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ లో జడ్పీ.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచడం జరిగిందని హెడ్మాస్టర్ సుమన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,అండర్ (14) మైనస్ 24 కేజీ విభాగంలో 6 వ చదువుతున్న సి. సాహిత్య.అలానే 26 కేజీ విభాగంలో 6 వ చదువుతున్న కె.హరిక 8 వ తరగతి చదువుతున్న 48 కేజీ విభాగంలో ఎస్.ధమరేశ్వరి అలానే అండర్ (17)9 వ చదువుతున్న 36 కేజీ విభాగంలో టీఎస్.సీమ కౌసర్, అలానే 9 వ తరగతి చదువుతున్న 46. కేజీ విభాగంలో కె.వైష్ణవి,అలానే 9 వ చదువుతున్న ఎస్.అఖిల బాను. అండర్ (19) 45. కేజీ విభాగంలో అఖిలభాను,ఏడవ తరగతి చదువుతున్న ఎస్.రుక్సానా,9వ తరగతి చదువుతున్న జి. సుస్మిత,ప్రణీత, ఎం.విష్ణు శ్రీ విద్యార్థులు హెచ్డిఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.అలాగని చదువుతోపాటు ఆత్మరక్షణ ఆత్మస్థైర్యం పెంపొందించుకోవడానికి కరాటే ఎంతగానో ద్రోహపడుతుందని తెలిపారు. ప్రస్తుతం సొసైటీలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు.ప్రతి ఒక్కరూ కరాటే శిక్షణ పొంది, స్పోర్ట్స్ కోటాలో కూడా 3 శాతం క్రీడారంగం ఉండడం వలన చాలా అదృష్టకరమైన విషయమని భావిస్తూ స్పోర్ట్స్ ఉండడం వల్ల చదువుకోడానికి ఫ్రీ సీట్ సదుపాయం కూడా కలదని తెలిపారు.కాబట్టి ప్రతి ఒక్కరూ కరాటే అండ్ జూడో లాంటి విద్యలను నేర్చుకొని మీ యొక్క బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు పరిసే సుధాకర్ నారాయణస్వామి, పి.డి సరళ,స్వరూప, విద్యార్థులు , తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారని కరాటే అండ్ జూడో కోచ్ ఇనాయత్ భాష, నవ్య శ్రీ తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం రాయలసీమకు ద్రోహం చేస్తోంది

గుంతకల్లు, ప్రజాభూమి ప్రతినిధి:



కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేస్తోందని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకువైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని దళిత గిరిజనులు, అట్టడుగు వర్గాల ప్రజలకు ఆర్డిటి సంస్థ గత 50 ఏళ్లకు పైగా విద్య, వైద్య రంగాలలోనే కాకుండా ఆర్థిక, సామాజిక, సాంఘిక రంగాలను ఎంతో ఉన్నతీకరించడంతో పాటు వాటిపై ఆధారపడ్డ వారి జీవితాలను పెనవేసుకొని ఉంది. అలాంటి ఆర్డిటి సంస్థకు కూటమి ప్రభుత్వం నిధులు రాకుండా కుట్రలు పన్నుతూ ఆ సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తోంది. అందులో భాగంగానే ఆ సంస్థకు అందుతున్న విదేశీ నిధులను రానీయకుండా అడ్డుకుంది. గత ఆరు నెలలుగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వ నాయకులకు, అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చి నప్పటికి ఇంతవరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి కనీస స్పందన కానీ, ప్రకటన కానీ ఇంతవరకు చేయలేదు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు, రాస్తారోకోలు చేస్తున్నప్పటికి కనీస స్పందన లేకపోవడం దళితుల పట్ల, ఆదివాసుల పట్ల, అట్టడుగు ప్రజల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కానీ, కూటమిలో అంట కాగుతున్న టిడిపి, జనసేన పార్టీలకు దళితులపై ఉన్న వైఖరిని తెలియజేస్తోంది అన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గానీ ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరిస్తామని గాని, ఆ దిశగా కేంద్రంతో చర్చలు జరుపుతామని కనీస ప్రకటన చేయకపోవడం కూటమి ప్రభుత్వానికి దళిత గిరిజనుల ఉన్న వైఖరిని తెలియజేస్తోంది అని విచారం వ్యక్తం చేశారు.కేంద్రంలోని ఎన్డీఏ, ఎందరో విద్యార్థుల జీవితాలను మలుపు తిప్పింది.. మరెంతోమందిని చదివిస్తూ రాయలసీమకు సేవ చేస్తున్న సంస్థను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య కనుక వెంటనే ఆర్డిటీ సంస్థ నిధుల వినియోగాన్ని పునరుద్ధరణ చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నారప్ప, నాయకులు ఉమేష్, ఏకాంత్ రెడ్డి, వెంకట్నాయక్, సునీల్, హరీష్ పాల్గొన్నారు.

## మహిళలకు మెరుగైన ఆరోగ్య సేవే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మారెడ్డి లతా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మహిళలకు మెరుగైన ఆరోగ్య సేవే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారీ అభియాన్ కార్యక్ర మం ద్వారా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జెడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామంలో స్వస్థ నారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని లతారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా వైద్యులు కంటి , క్యాన్సర్ పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ పథకం మహిళలకు గొప్ప వరమని,ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని ఆమె వివరించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అంతరం ప్రజలకు ఎయిడ్స్, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు, టీబీ, ఇతర వ్యాధుల పట్ల తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమములో చిన్నపిల్లల డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి,దంత వైద్యురాలు భవ్యశ్రీ , వైద్యా ధికారి బాలాజీ,సబ్–యూనిట్ అధికారి సిద్దయ్య, ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సీడీ యస్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి, ఆశా వర్కర్ లు , ఏఎన్ఎం లు అంగన్వాడీ కార్యకర్తలు, భాగ్య, లక్ష్మి, వైద్య సిబ్బంది, సీడీస్ సిబ్బంధి పాల్గొన్నారు.

## పండుగలు వస్తే ప్రైవేట్ ట్రావెల్స్ కు పండగే పండగ

–ప్రైవేటు ట్రావెల్స్ టిక్కెట్ల ధరలు రెండింతలు పెంపు

–ఆర్టీఏ అధికారుల ఎక్కడ?

–కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పండగ వేళ ప్రైవేటు ట్రావెల్స్ ప్రయాణ చార్జీలను అమాంతం పెంచేస్తున్నారు.ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ డిమాండ్ దృష్ట్యా ఈ అవకా శాన్ని ప్రైవేటు ట్రావెల్స్ సొమ్ముచేసుకుంటున్నా యి.వివిధ ప్రాంతాలకు వెళ్లే వారి జేబులు చిల్లు చేస్తూ ప్రైవేటు బస్సులు టిక్కెట్ల ధరలు అమాంతం పెంచేశాయి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి డెలి గేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భం గా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఆర్టీసీ ప్రత్యేక బస్సులు తిప్పుతున్నా ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తూ ప్రయాణికుల ను దోచేస్తున్నారు. పండగ సమీపించే కొద్దీ టికెట్ ధరలను మరింతగా పెంచుతూ పోతున్నారు అన్నారు. సాధారణ రోజుల్లో వసూలు చేసే దాని కన్నా రెండింతలు అధికంగా వసూలు చేస్తున్నారు అన్నారు. మరి కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ మూడింత లు ధరలు పెంచడంపై ప్రయాణికులు మండిపడు తున్నారు అన్నారు. పెద్ద పండగ కావడంతో సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం స్వస్థలాలకు వస్తుంటారు. ఈ క్రమంలో వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ టిక్కెట్ల దందా, ఇతర ఉల్లంఘనలపై ఆర్టీఏ అధికారులు దృష్టి సారించాలనిఆయన అన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నా, అదనపు సీట్లు, కాంట్రాక్ట్ క్యారేజీ పర్మిట్లు తీసుకుని స్టేజ్ క్యారేజీలుగా తిరుగుతున్నా పట్టించుకునే వారే లేరని ఆయన ఆరోపించారు. ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనల అతిక్రమణలపై ప్రభుత్వం కఠినంగా ఉంటేనే ప్రయోజనం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మంత్రి కందుల దుర్గేష్ కు శుభాకాంక్షలు తెలిపిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేముల



జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు బుధవారం ఒక ప్రకటనలో హృదయ పూర్వక పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. కందుల దుర్గేష్ పార్టీకి చేసిన సేవలే ఆయనను ఆ స్థాయి కి తెచ్చాయన్నారు. మంత్రి కందుల దుర్గేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టిన రోజులు మంత్రి కందుల దుర్గేష్ మరెన్నో జరుపుకోవాలని దాసరి రవిశంకర్ కోరారు

## ఓట్ చోర్ గద్దే చోడ్ కార్యక్రమం ఈనెల 19న ప్రారంభం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంపర్తి పరమేష్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి , పార్లమెంట్ ప్రతిపక్ష నేత,రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్,షర్మిలరెడ్డి నాయకత్వంలో డీసీసీ ఇనాయతుల్లా అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన (ఓట్ చోర్ గద్దె చోడ్)కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో ఈనెల19న శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ సానుభూతి పరులు,మిత్ర పక్షం, వామ పక్ష నాయకులు అన్ని ప్రజాసంఘాలు, రాజశేఖరరెడ్డి అభిమానులు పాల్గొని కార్యక్రమం విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా అక్రమ ఓటర్ జాబితా,అక్రమ మార్పు చేర్పులు ఏవిదంగా జరుగుతున్నాయి, అధికారాన్ని, వ్యవస్థలను అడ్డం పెట్టుకొని కేంద్రం లో బీజేపీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం 15-10-2025 వరకు ధర్మవరం లో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచి ప్రజాస్వామ్యన్ని కాపాడాలని తెలిపారు.

## ఆటో చోదకులకు ఆర్థిక సాయం - దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

గుంతకల్లు, ప్రజాభూమి ప్రతినిధి :

స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించిన కూటమి ప్రభుత్వం .. మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో ఆటో డ్రైవర్లు ఆదాయం కోల్పోతున్నారని గుర్తించి వాహన మిత్ర పథకంలో ఆర్థిక సాయం అందించేందుకు సమాయత్తం అవుతోంది. ఈ పథకంలో ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ఈనెల 10వ తేదీన అనంతపురంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గుంతకల్లు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 1700 మంది కార్మికులు ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉచిత ప్రయాణం కారణంగా ప్రధాన మార్గాల్లో బస్సులు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. ఆటోలు ఎక్కే వారి సంఖ్య తగ్గింది. గతంలో ఒక్కో ఆటో డ్రైవరు రోజుకు రూ.500 నుంచి రూ.1000 వరకు సంపాదించేవారు. ఇప్పుడు ఆదాయం తగ్గడంతో రుణ వాయిదాలు, ఇంధనం ఖర్చులతో కుటుంబాన్ని పోషించుకోవడం భారంగా మారిందని గగ్గోలు పెడుతున్నారు. **అర్హతలు** ఇవీ:గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయంలో ఆటో చోదకులకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు అర్హుల ఖాతాల్లో జమ చేయనుంది. అర్హులైన ఆటో డ్రైవర్లు గ్రామ, వార్డు సచివాలయ అధికారులకు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఈనెల 17వ తేదీ బుధవారం నుంచి 19వ తేదీ శుక్రవారం వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరిశీలన అనంతరం 24వ తేదీన అర్హుల జాబితా విడుదల చేస్తారు. ఆదాయ పనులు చెల్లించేవారు, 300 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగించేవారు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకానికి అనర్హులని అధికారులు తెలిపారు. ఆటో డ్రైవర్లు, మోటారు క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు వాహనం ఆర్సీ, బ్యాంకు పాసుబుక్కు, తెలుపు రేషన్ కార్డు నకళ్లు అందజేయాలి.

## మిట్టపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మించండి

**ప్రజా భూమి ప్రతినిధి – రాపూరు**



రాపూరు మండలం పరిధిలో నే మిట్టపల్లి వాగు పై బ్రిడ్జి లేకపోవడం తో పొదలకూరు ప్రధాన రహదారి నుంచి మిట్టపల్లి,కృష్ణారెడ్డి పల్లి,చుట్టుపాలెం, తోసం,నాయనపల్లి సంగం,మునగాల వెంకటాపురం,గునుపాచెర్ల గ్రామాలతో పాటు గా సైదాపురం,గూడూరు కి రాకపోకలు వెళ్లాలంటే మధ్యలో ఈ మిట్టపల్లి వాగు దాటాల్సి ఉంది. చిన్నపాటి వర్షం వచ్చినా.కండలేరు కాలువ నుండి తమిళనాడు పోవుటకు వచ్చే నీరు మిట్టపల్లి సమీపంలోనే ఉప్పుటేరు చెక్ డ్యామ్ వద్ద నీరు నిల్వ ఉంచినప్పుడు.నీటి సామర్థ్యం పెరగడం తో నప్పటి పైకి నీరు చేరిపోతుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు గా విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఈ వాగు దాటాల్సిన పరిస్థితి.మోకాలి లోతు నీళ్లు నిల్వ చేరడంతో ఈ వాగు దాటాలంటే మహిళలు,చిన్నారులు,వృద్ధులు,ద్విచక్ర వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం.రాత్రి వేళల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రాపూరు,పొదలకూరు వైద్యశాలలకు వెళ్లాలంటే ఆటోలు కూడా రావడం లేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో రోజూ వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.ఉన్నతాధికారులు,పాలకులు స్పందించి మిట్టపల్లి వాగుపై బ్రిడ్జి ని త్వరితగతిన నిర్మించాలని పలువురు కోరుకుంటున్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు



**ప్రజాభూమి,ప్రతినిధి – వాకాడు**

తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా వేడుకలు నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు అని తెలియజేశారు. కావున ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం, విశ్వకర్మను ప్రపంచంలోని డివైన్ ఇంజనీర్ అని పిలుస్తారు అని తెలిపారు. విశ్వకర్మకు పుట్టినరోజును విశ్వకర్మ జయంతిగా పిలువబడుతోంది అని, ప్రపంచంలోని అసలైన సృష్టికర్తగా పిలువబడుతున్న విశ్వకర్మ, ప్రపంచం కంటే ముందుండే ఉన్నాడు అని తెలియజేశారు. దివ్య హస్తకళాకారుడైన విశ్వకర్మ హస్తకళాకారులు,వాస్తుశిల్పులందరికి అధిపతి అని. బ్రహ్మ కుమారుడైన విశ్వకర్మ, విశ్వం దైవిక హస్తకళాకారుడు, దేవతల రాజభవనాలను అధికారికంగా నిర్మించాడు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇది హిందూ క్యాలెండర్ ప్రకారం 'కన్య సంక్రాంతి' సందర్భంగా వస్తుంది అని. సాధారణంగా ప్రతి సంవత్సరం గ్రెగోరియన్ క్యాలెండర్ తేదీలో సెప్టెంబరు 16 నుండి 18 మధ్యన ఈ జయంతిని జరుపుకుంటారు అని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అస్సాం, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, తమిళనాడు, కేరళ, ఒడిశా, త్రిపుర వంటి రాష్ట్రాలతోపాటు నేపాల్‌లో కూడా పండుగ జరుపుకుంటారు అని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని హల్దియా పారిశ్రామిక ప్రాంతం విశ్వకర్మ పూజకు ప్రసిద్ధి చెందింది.కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో, తరచుగా దుకాణాలలో విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారు. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా చేతివృత్తులవారు,హస్తకళాకారులుమెకానిక్స్,స్మిత్‌లు,వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు కూడా జరుపుకుంటారు. కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారు. రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని అని విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన గురించి ఎంపీడీవో కూలంకశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాల వల్లిప్రసాద్ ఆధ్వర్యంలో వాకాడులో నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమిప్రతినిధి – వాకాడు**



తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని జాంధ్రపేట గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు, వాకాడు మండల అధ్యక్షులు తూపిలి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కాల వల్లిప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, నోట్‌బుక్స్, పెన్నులు, పలకలు, బలపాలు వంటి విద్యా సామగ్రిని పంచారు. కాల వల్లిప్రసాద్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రధానిగా భారతదేశం అద్భుతప్రగతి సాధించిందని, ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని కొనియాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం గొప్ప అభివృద్ధి సాధించి, రాష్ట్రాన్ని దేశంలో ఉన్నత స్థాయికి చేర్చినట్లు పేర్కొన్నారు. మోదీ ఆయురారోగ్యాలతో ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, భారతదేశాన్ని మరింత అభివృద్ధి చేయాలని హృదయపూర్వకంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి, సమాజ సేవా దిశగా బీజేపీ నిబద్ధతను చాటింది.ఈ కార్యక్రమంలో సంగీతం భాస్కర్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, అంగనవాడి టీచర్, హెల్పేర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వెన్నా శివ అత్తయ్య నాగచంద్రం సంతాప సభలో పాల్గొన్న

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రజాభూమి శంఖవరం**

రాష్ట్ర టీడీపీయుసి ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ వెన్నా ఈశ్వరుడు (శివ) అత్తయ్య,శంఖవరం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు సతీమణి నాగ చంద్రం ఇటీవల స్వర్గస్తులైనారు. బుధవారం కత్తిపూడిలో నాగచంద్రం కుటుంబ సభ్యులు నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆమె చిత్రపటానికి పూల వేసి అంజలి ఘటించి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్,జిల్లా జనసేన ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం జనసేన అధ్యక్షుడు గాబు సుభాష్ తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

## గోదావరి పుష్కరాలపై మంత్రి నారాయణ సమీక్ష.. మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

**మంత్రి పి. నారాయణ**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి .నారాయణ మాట్లాడుతూ 2027 లో మహా గోదావరి పుష్కర పనులు, నగరాభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఆర్ ఎమ్ సి పరిధిలో చేపడునున్న , ప్రతిపాదించిన పుష్కర పనుల పై ట్రాఫిక్ మళ్లింపు, రవాణా, ఘాట్ల అభివృద్ధి, తదితర అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. అక్టోబర్ మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో ఆమేరకు గోదావరి పుష్కరాలు కోసం రూపొందించిన అంశాలు, నిధుల కేటాయింపు లపై సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఆలోగా ప్రతి శాఖ ఆధ్వర్యంలో డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారుల్ని.ఆదేశించడం జరిగిందన్నారు. రహదారులు, డ్రైనేజీ పనులను వేగంగా పూర్తి చేసి, పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని అదే పంచాయతీ అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని సూచించారు. నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొంటూ, 50.6 %మీణ% సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు ఇప్పటికే 60 శాతం పూర్తయ్యాయని, ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మరో 5 %మీణ% ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు డిసెంబరులో పూర్తవుతాయని వెల్లడించారు. అమృత్ 1.0లో రూ. 82.16 కోట్ల పనులు చేపట్టి, రూ. 37 కోట్ల పనులు పూర్తి చేసినట్లు, అమృత్ 2.0లో రూ. 290 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, నెలాఖరులోపు టెండర్లు పిలిచి రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే పుష్కరాల దృష్ట్యా రూ. 456 కోట్లతో రహదారులు, డ్రైన్ల పనులు చేపట్టనున్నామని వివరించారు.ఇవే అంశాలపై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను విధించి, 85 లక్షల టన్నుల చెత్త వదిలి వెళ్లిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు 83 లక్షల టన్నులను తొలగించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అక్టోబర్ 2 నాటికి మిగిలిన 2 లక్షల టన్నులను కూడా పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. 2014%-%19 మధ్య పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు 7 లక్షల టిడ్కో ఇళ్లు మంజూరు చేసినప్పటికీ, గత ప్రభుత్వం వాటిని 2.61 లక్షలకు తగ్గించడంతో పాటు పాడుచేసిందని విమర్శించారు. అంతేకాకుండా బ్యాంకులకు రూ. 140 కోట్ల ఎన్పీఏ భారాన్ని మిగిల్చిందని, లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఆ మొత్తాన్ని కూటమి ప్రభుత్వం భరించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 163 ప్రాంతాలకు గాను నిన్న 80 చోట్ల టిడ్కో పనులు తిరిగి ప్రారంభమయ్యాయని, మిగిలిన 83 చోట్ల త్వరలో ప్రారంభమవుతాయని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన



వాగ్దానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేర్చాలని స్పష్టంగా ఆదేశించారని, ఆ దిశగా చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, వివిధ శాఖల ద్వారా చేపట్టవలసిన పనుల సమగ్ర %ణూ=% సిద్ధం చేస్తోన్నామని, ఆ దిశగా సంబంధిత అధికారులతో సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. 2027 పుష్కరాల దృష్ట్యా క్రౌడ్ మేనేజ్మెంట్, ఘాట్ల అభివృద్ధి, ట్రాఫిక్ మళ్లింపు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై సమావేశంలో చర్చించామని వెల్లడించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, 2027 మహా పుష్కరాలు దృష్ట్యా చేపట్టవలసిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ మాట్లాడుతూ, రాజానగరం నియోజకవర్గ పరిధిలో ఘాట్ల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది ఘాట్ల స్థానంలో తొమ్మిది ఘాట్ల అభివృద్ధి చేయాలని సూచించారని, కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాజమండ్రి తరువాత అత్యధిక సంఖ్యలో భక్తులు కొవ్వూరు పరిధిలోకి వచ్చే అవకాశముందని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు రాయలసీమ ప్రాంతం నుంచి కూడా భక్తులు పుణ్యస్నానాలకు వస్తారని చెప్పారు. గత ఐదేళ్లలో ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, అందువల్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి మంత్రికి అందించినట్లు పేర్కొన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ, రాజమహేంద్రవరం మరియు పరిసర నియోజకవర్గాల్లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను 2027 పుష్కరాల దృష్ట్యా మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ఎంసి అధికారులు రుడా అధికారులు పాల్గొన్నారు

## ప్రజల అసౌకర్యాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలి.

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



ఆరు వరసల రహదారి భారత నిర్మాణం పై జాతీయ ప్రాధికార సంస్థ సహకారంతో, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారం హాజరు అయ్యారు.జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన కీలక అంశాలను ఈ సదస్సులో చర్చించారు. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులు, భూమి స్వాధీనం, స్థానిక ప్రజలకు కలిగే అసౌకర్యాలు, పర్యావరణ సంబంధిత అంశాలు మొదలైన వాటిపై సవివరంగా చర్చించారు.రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం, స్థానికంగా అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడం, ప్రజలతో సానుకూలంగా సంభాషించడం, నిర్మాణ సమయంలో తాత్కాలికంగా కలిగే రవాణా సమస్యలను పరిష్కరించడం వంటివంటి అంశాలపై అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సమాలోచనలు జరిపారు.ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ ఈ సందర్భంగా మాట్లాడుతూ, " దీర్ఘకాలిక అభివృద్ధిని అందించగలిగే కీలకమైన మౌలిక వసతుల్లో జాతీయ రహదారి నిర్మాణం ఒకటి అన్నారు ..అయితే నిర్మాణ సమయంలో ప్రజల హక్కులు, భద్రత, జీవనోపాధి అంశాలను కాపాడుతూ పనులు సాగేలా చూడటం మన అందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి..!

**–రూ. 15 లక్షలు విలువ చేసే చెరువు సంపదను రూ. 2 లక్షలకే కైవసం**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలో చెరువుకు సంబంధించి నిర్వహించిన వేలంపాటలో పాతశాలలు ఒక్కటై ప్రభుత్వాదాయానికి భారీగా గడ్డి కొట్టినట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుమారు రూ. 15 లక్షలు విలువ చేసే చెరువు సంపదను కేవలం రూ.2 లక్షలకే కైవసం చేసుకున్నారు. పట్టణంలోని శ్రీకంఠపురం చెరువులో ఉన్న నల్ల తుమ్మ చెట్లను నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ శైలేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకంఠపురం చెరువు కట్ట వద్ద ఉన్న ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించారు. దాదాపు రూ. 10 లక్షల వరకు విలువచేసే చెరువు సంపదను అతి తక్కువ ధరకు కైవసం చేసుకున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చెరువులో ఉన్న నల్ల తుమ్మ చెట్లలలో 530 చెట్లు ఎండిపోయినట్లు గుర్తించి వాటిని నీటి పారుదల శాఖ అధికారులు అటవీ శాఖ అధికారుల అనుమతులతో బహిరంగ వేలం వేయడానికి అనుమతులను పొందారు. గత నెల రోజుల నుంచి బహిరంగ వేలం వాయిదాల మీద వాయిదాలు వేశారు. చివరికి బుధవారం రూ 2. లక్షల సర్కార్ వారి పాటతో బహిరంగ వేలాన్ని డిఈ శైలేశ్వర్ ప్రారంభించారు. ఈ బహిరంగ వేలంలో స్థానికులు మాత్రమే 8 మంది పాల్గొన్నారు. గతంలో బహిరంగ వేలం నిర్వహించిన సమయంలో పట్టణంలో ఉన్న సామిల్ నిర్వాహకులు చాలామంది పాల్గొనడానికి వచ్చారు. అయితే ఆ సమయంలో నీటిపారుదల సంఘం సభ్యులకు కొంతమంది లేరన్న కారణంతో వాయిదా వేశారు. అయితే ప్రస్తుతం జరిగిన బహిరంగ వేలానికి సామిల్ నిర్వాహకులు ఎవరు పాల్గొనకుండా కట్టడి చేసినట్లు తెలుస్తోంది. వారందరూ బహిరంగ వేలానికి వస్తే అత్యధికంగా పాడుతారని గ్రహించి వారిని కట్టడి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. చెరువులో ఉన్న 530 నల్ల తుమ్మ చెట్లకు 44 టన్నులు కలప లభిస్తుందని అంచనా వేసి అధికారులు దాని విలువ రూ. 2 లక్షలు గా నిర్ణయించారు. ఒక్క చెట్టు విలువ రూ3000 అంచనా వేసినప్పటికీ సుమారు రూ. 15 లక్షలు విలువ చేస్తుంది, ఇంత విలువ చేసే చెరువు సంపదను కేవలం రూ. 23 వేలు అదనంగా పాడి బహిరంగ వేలాన్ని శివయ్య అనే వ్యక్తికి కట్టబెట్టారు. సుమారు రూ. 15 లక్షలు విలువ చేసే చెరువు సంపదను కేవలం రూ. 2.23 లక్షలు బహిరంగ వేలంలో కైవసం చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండి కొట్టారని, దీనిపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపడితే ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో ఆదాయం వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## భారతదేశ అభివృద్ధి ప్రధానమంత్రి మోడీతేనే సాధ్యం

**రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ సంకారపు నరసింహులు**

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**



భారతదేశ అభివృద్ధి ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమవుతుందని రిటైర్డ్ కంటి వైద్యాధికారి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు సంకారపు నరసింహులు , రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. అనంతరం వారు ప్రధానమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 150 మంది రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిహెచ్ఓ మధుసూదన్ కూడా పాల్గొని ఈ కార్యక్రమం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో స్త్రీలకు,పిల్లలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందిస్తారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా శుభదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ, సత్యకుమార్ ల జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు..

**వృద్ధులకు యాచకులకు అన్నదానం**

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణం కొత్తపేట పట్టణ%శీ% లో భారతీయ జనతా పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులతో కలిసి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించడం గొప్ప విషయం అని అన్నారు.దేశంలో మహిళల కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన నరేంద్ర మోడీ మరో అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు సంబంధించిన అనేక రకాల ఆరోగ్య పరీక్షలు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందుతాయి అన్నారు. ఆరోగ్యకరమైన కుటుంబాలను,బలమైన సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు, కార్యకర్తలకు అందచేశారు.అనంతరం సాయిబాబా దేవాలయం లో ప్రధాని నరేంద్ర మోడీ,మంత్రివర్యులు సత్యకుమార్ పేరున పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జింకా ప్రవీణ్ మల్లికార్జున, చంద్రమౌళి, బండ్లపల్లి రాజు, రవికుమార్, మిర్యాల అంజి, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్,సుద్దాల అంజి, నబిరసూల్ ,నాగ ప్రదీప్,గంజి రాజు, నాగలక్ష్మి, శారదమ్మ,మంజులా బాయి, గంగులమ్మ, విజయలక్ష్మి,ఈశ్వర్ నాయక్,చెన్నా ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను ఆక్రమిస్తే శాఖాపరమైన చర్యలు

**–బ్యాంకుల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం**

**–సమీక్షా సమావేశంలో బాలయ్య పిఏ వీరయ్య, ఛైర్మన్ లు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డు, గురునాథ్ టాకీస్ రోడ్డు, తదితర ప్రాంతాలలో బ్యాంకులు ముందు అత్యధికంగా ద్విచక్ర వాహనాలు నిలబెట్టడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ఇలాగే కొనసాగితే ఆయా బ్యాంకు నిర్వాహకులతో పాటు ఆ భవన యజమానులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో వివిధ బ్యాంక్ అధికారులతో పాటు ఆయా భవన యజమానులతో కమిషనర్ మల్లికార్జునతో కలిసి మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్, బాలయ్య పిఏ వీరయ్యలు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అత్యధికంగా బెంగళూరు రోడ్డులోని బ్యాంకులు ఉండడంతో జనసంచారం తీవ్రంగా పెరగడం, బ్యాంకుల ముందు పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. గతంలో బ్యాంక్ అధికారులకు సమస్యను వివరించినప్పటికీ ఎటువంటి మార్పులు రాలేదన్నారు. దీంతో బ్యాంక్ అధికారులతో పాటు భవన యజమానులతో మరోసారి సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఆయా భవనాల యజమానులు రహదారులపై ద్విచక్ర వాహనాలు నిలబడకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆయా భవనాల యజమానులతో పాటు బ్యాంకు నిర్వాహకులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పురపాలక శాఖ ఆధీనంలో నూతనంగా రూ. 23 కోట్లు వెచ్చించి పట్టణ నడిబొడ్డున నూతనంగా వాణిజ్య సముదాయ భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ భవనం మొదటి అంతస్తులో గదులు ఇంకా ఖాళీగా ఉన్నాయని, బ్యాంకు నిర్వాహకులు ముందుకు వస్తే బ్యాంక్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించి అద్దెకు ఇస్తామన్నారు. ఇక్కడ సెల్లార్ లో పూర్తిస్థాయిలో పార్కింగ్ సౌకర్యం ఉందన్నారు. దీంతోపాటు పురపాలక శాఖ తరపున బ్యాంకు నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని బ్యాంక్ అధికారులకు భరోసా ఇచ్చారు. ఈ విషయంపై బ్యాంక్ అధికారులు తమ ఉన్నతాధికారులకు వివరిస్తామని వారికి తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రమ్మ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్, ఇతర అధికారులతో పాటు వివిధ బ్యాంక్ అధికారులు, ఆయా భవనాల యజమానులు పాల్గొన్నారు.



## పంట పెట్టిన ప్రతి రైతు కు యూరియా అందాలి.

**యూరియా కొరతలేదు**

**: బాపట్ల జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారధి**

**ప్రజాభూమి,సచివాలయం,**

బాపట్ల జిల్లాలో పంటలు పెట్టిన రైతుల అందరికి యూరియా కొరత లేకుండా పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.

బుధవారం రాత్రి సచివాలయంలో లోని రెండోవ బ్లాక్ కాన్ఫరెన్స్ హల్ నందు బాపట్ల జిల్లా లో రైతులకు యూరియా పంపిణీ కి సంబంధించి బాపట్ల జిల్లా ఇంచార్జి మంత్రి, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి,కొలుసు పార్థసారధి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్, లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు జిల్లా మండలాల వారిగా యూరియా పంపిణీ కి సంబంధించి మంత్రులకు వివరించారు.వార వారమున కు ఎంత అవసరం అవుతుందో దాని ప్రకారంగా మండల వారిగా రైతుల ఆధార్ అను సంధానంతో జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా పంపిణీకి చేస్తున్నామని మంత్రులకు వివరించారు.మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సమానంగా యూరియా ను పంపిణీ చేయాలని, పంట పెట్టి ప్రతి రైతు కు యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.